వాసిలి గత వారం పాటకులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 218 పేజీలు: 8+16 వెల: 6.50



జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి హైకోర్టు నోటీసులు 2

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల పించన్ కట్ 7




## ఏ బ్యాంక్ నుంచైనా పింఛన్ 'డ్రా'

### వచ్చే జనవరి 1 నుంచి అమలు: కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఈపీఎస్ పింఛన్ దారులకుకేంద్రం గుడ్‌న్యూస్‌చెప్పింది. దేశంలో ఎక్కడి నుంచి అయినా ఏ బ్యాంక్ నుంచి అయి నా పింఛన్ తీసుకునేందుకు వీలు కల్పించింది. ఈ మేరకు సెంట్రలైజ్డ్ పెన్షన్‌పేమెంట్ వ్యవస్థను తీసుకొచ్చేందుకు ఈపీఎఫ్ ఆమోదం తెలిపినట్లుకేంద్ర కార్మిక మంత్రి ఇపిఎఫ్‌ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌మన్సుక్ మాండవీయా వెల్లడించారు. 2025 జనవరి ఒకటినుంచి ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దీనివల్ల 78 లక్షలమంది పింఛన్ దారులకు ప్రయోజనం కలగనుందని తెలిపారు. ఈపీఎఫ్ఓ ఆధునీకరణలో సెంట్రలైజ్డ్ పేమెంట్ సిస్టమ్ కీలక మైలురాయి అని మాండవీయ పేర్కొన్నారు. పింఛన్‌దారులు ఏళ్లుగాచేస్తున్న డిమాండ్‌కు దీనితో పరిష్కారం లభిస్తుందని చెప్పారు. >>2



బుధవారం నేలకొండపల్లి మండలంలో వరద బాధిత ప్రాంతాలను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి



బుధవారం భద్రాచలం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద గోదావరి

# ఇంకా వరద నీటిలోనే..

### వాన బీభత్సం నుంచి తేరుకోని జనం

### మళ్లీ వర్ష సూచనతో ఏజెన్సీలో భయం భయం

### స్తంభించిన బొగ్గు ఉత్పత్తి, 19కి చేరిన మృతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్4:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు తెలంగాణ రాష్ట్రం వరద బీభత్సం నుంచి ఇంకా తేరుకోలేదు. మళ్లీ వర్షాలు పరుడుతుండటంతో రాష్ట్రమంతా నీట మునిగిపోయి ఉంది. వరద బాధితులకు సహాయక చర్యలు కూడా అందించడం కష్టంగా మారింది. జోరు వానలకు ప్రజలు ఇబ్బందులతో అల్లాడిపోతున్నారు. కుండపోత వర్షాలకు ఏజెన్సీ ప్రాంతాలోన రాకపోకలు స్తంభించగా జనజీవనం అస్తవ్యస్థమైంది. వరద తాకిడికి ఎక్కడి కక్కడ రోడ్లు ధ్వంసమయ్యాయి. కుంటలు,చెరువుల్లోకి పరిమితికి మించి నీరు చేరడం వల్ల మత్తడి దూకుతున్నాయి. మరో రెండు రోజులు వర్షాలు పడుతాయన్న వాతావరణ >>2

## ఉగ్ర గోదావరి

### మొదటి ప్రమాద హెచ్చరిక

### ఆదివారం దాకా భారీ వర్ష సూచన

### మరో అల్పపీడనంపై ప్రజల్లో ఆందోళన

**హైదరాబాద్, సెప్టెంబర్4,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఉరకలై గోదావరి ఉగ్రరూపంలో పరుగులెత్తుతోన్నది. తెలుగు రాష్ట్రాలకు ఆదివారం వరకు అతిభారీ వర్షాలు పొంచి ఉన్నాయని వాతావర్ణశాఖ ప్రకటనతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కోస్తాంధ్ర,యానం ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. రాగల 24 గంటల్లో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడబోతుండటంతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావార శాఖ హెచ్చరికతో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అప్రమత్తమయ్యాయి. బుధవారం కృష్ణానదిలో వరద తగ్గినా గోదావరి నదిలో పెద్ద ఎత్తున వరద >>2

### విజయవాడ -హైదరాబాద్ మధ్య

## రైళ్ల పునరుద్ధరణ

### 36 గంటల్లోనే మరమ్మతులు పూర్తి

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబర్ 4ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకారణంగా రైల్వే ట్రాక్ దెబ్బతినడంతో విజయవాడ... హైదరాబాద్ మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. వర్షాల కారణంగా పలు జిల్లాల్లో రైల్వే ట్రాక్‌లు దెబ్బతిన్నాయి. మహబుబాబాద్ జిల్లా ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. దీంతో రైలు రాకపోకలు నిలిచిపోయాయి. రైల్వే ట్రాక్ దెబ్బతిన్న ప్రాంతాల్లో >>2



బుధవారం పునరుద్ధరించిన ట్రాక్‌పై వెళ్తున్న రైలు



బుధవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి సీతక్క

## లక్ష చెట్లు ఒకేసారి ఎలా కూలాయి?

### ములుగు అటవీ ప్రాంతంలోని 500 ఎకరాల్లో చెట్లు కూలడంపై విచారణకు ఆదేశించిన మంత్రి సీతక్క

### వరద సాయంలో అలసత్వం వద్దని అధికారులకు హెచ్చరిక

**హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ములుగు అటవీ ప్రాంతంలో 500 ఎకరాల్లో చెట్లు నేలకూలడంపై మంత్రి సీతక్క విస్మయం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితమే చెట్లు నేలకొరిగిన ప్రాంతాన్ని సందర్శించినప్పటికీ ఈ స్థాయిలో లక్ష చెట్ల వరకు కూలిపోయాయని ఊహించలేదన్నారు. జరిగిన నష్టాన్ని డ్రోన్ కెమెరాల సహాయంతో అంచనా వేసే క్రమంలో జరిగిన, విధ్వంసం బయటపడిందన్నారు. ఘటనపై బుధవారం సచివాలయంలో నుంచి పిసిసిఎఫ్, డిఎఫ్ఓ స్థానిక అధికారులతో మంత్రి టెలిఫోన్‌లో మాట్లాడారు. లక్ష చెట్ల వరకు నేల కూలడం విస్మయం చెందారు. ఈ స్థాయిలో అటవీ విధ్వంసం జరగడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 500 ఎకరాల్లో అటవీ సంపద నేల కూలిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేల సంఖ్యలో భారీ వృక్షాలు నేలకూలడంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల మూలంగా కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉండాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. బుధవారం పంచాయతీరాజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టెలికాన్ఫరెన్సులో వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాఖల వారీగాచేపట్టాల్సిన >>2

# రైతులకు సోలార్ పంపుసెట్లు

### కొండారెడ్డిపల్లెను పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని అధికారులకు ఆదేశం

### యేటా 40వేల మె.వా విద్యుదుత్పత్తి లక్ష్యం

### ఓవర్‌లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

### విద్యుత్‌పై సమీక్షలో సిఎం రేవంత్, పాల్గొన్న డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్4:** తెలంగాణ రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభవార్త తెలిపారు. రైతులకు సోలార్ పంప్ సెట్‌లను ఉచితంగా అందించి వారిని సోలార్ విద్యుత్ వైపు ప్రోత్సహించాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. కొండారెడ్డి పల్లెను ప్రాజెక్టుగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం విద్యుత్ శాఖపై సిఎం తన నివాసంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,అధికారులతో కలిసి సమీక్షించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ఒక బిజినెస్ హబ్‌గా మారబోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ఐటీ,ఇండస్ట్రియల్ శాఖలతో సమన్వయం చేసుకుని యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల్లో వినియోగంలో లేని భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సోలార్ పంప్ సెట్‌ల ద్వారా వచ్చే మిగులు విద్యుత్‌పై రైతుకు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. వంటగ్యాస్ బదులుగా సోలార్ సిలిండర్ విధానాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీటిపై మహిళా సంఘాలకు శిక్షణ అందించి వారిని సోలార్ సిలిండర్ బిజినెస్ వైపు ప్రోత్సహించాలన్నారు. అటవీ భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఏటా 40వేల మెగావాట్స్ విద్యుత్ అందుబాటులో ఉండేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి దుబారాను తగ్గించాలన్నారు. ఓవర్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండొద్దన్నారు. వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్న నమ్మకం కలిగించాలన్నారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది కలగనీయొద్దని సూచించారు.



బుధవారం సోలార్ విద్యుత్‌పై అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో డిప్యూటీ సిఎం భట్టి

**నేటి నుంచి గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్**

రాష్ట్రంలో రెండు రోజుల పాటు గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ జరగనుంది. ఈనెల 5,6వ తేదీలలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ సదస్సు జరగునుంది. మేకింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎవరీ వన్ అనే ఇవృత్తంతో ఈ సదస్సు నిర్వహిస్తారు. గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ నిర్వహించడం దేశంలో ఇదే మొదటిసారి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ సదస్సును ప్రారంభిస్తారు. ప్రపంచం నలుమూలల నుంచి ఏఐ రంగంలో పేరొందిన ప్రముఖులు... >>2

# జైనూరు ఉద్రిక్తం.. కర్ఫ్యూ

### ఆదివాసి మహిళపై ఆటో డ్రైవర్ లైంగిక దాడితో ఇరువర్గాల ఘర్షణలు

### గాంధీ ఆసుపత్రిలో మహిళను పరామర్శించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో ఆదివాసి మహిళపై అదే ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ లైంగిక దాడికి పాల్పడడం స్థానికం గా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బుధవారం ఉదయం జరిగిన ఈ ఘటన స్వల్ప వ్యవధిలోనే ఇరువర్గాల మధ్య గొడవకు దారితీసి ర్యాలీలు, ఆందోళనల వరకు వెళ్ల డంతో పరిస్థితిని అదుపుచేసేందుకు పోలీసులు బల ప్రయోగం చేసి నా ప్రయోజనం లేక పోయింది. దీంతో రాత్రి వేళ కర్ఫ్యూ విధిస్తూ డిజిపి జితేందర్ ఆదేశాలు జారీ చేశారు. కాగా బాధిత మహిళను పోలీసులు వెంటనే గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా ఆమెను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి సీతక్క పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. కాగా ఈ ఘటన తరువాత ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేశారు. ఈ



జైనూరులో ఓ ఇంటిని దగ్ధం చేసిన ఆందోళనకారులు

ఘటన స్థాని కంగా తీవ్ర సంచలనం రేపింది. ప్రస్తుతం జైనూర్‌లో పరిస్థితి అదుపులోనే వున్నా ఉద్రిక్తంగానే వుందని పోలీసులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సున్నితమైన ప్రాంతంగా పేరొం దిన జైనూర్ మరోసారి అల్లర్లతో అట్టుడికింది. గతంలో ఇదే ప్రాంతంలో ఆదివాసీలు, లంబాడీల మ ధ్య రిజర్వేషన్ల విషయమై గొడవలు జరిగి తీవ్ర అల్లర్లకు దారితీయడం తెలిసిందే. >>2

### ఏపీ వరద నష్టం

## వివరాలు!

### రూ.1345 కోట్లు తెలంగాణ వద్దే ఉన్నాయి..

### సిఎస్‌కు కేంద్ర హోం శాఖ లేఖ


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్4:** కొద్ది రోజులుగా తెలంగాణలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా రాష్ట్రంలో తీవ్ర నష్టం ఏర్పడింది. పలుచోట్ల ఇళ్లు కూలిపోయి,ఇంట్లోకి నీరు చేరడంతో బాధితులకు తీవ్ర నష్టం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పంటలు నీట మునిగాయి. ఈనేపథ్యంలో తెలంగాణలో వరద నష్టం వివరాలు రాష్ట్రం పంపించకపోవడంపై కేంద్రం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి కేంద్ర హోం శాఖ లేఖరాసింది. ఈ సందర్భంగా >>2

### మావోయిస్టు అగ్రనేత

## జగన్ ఎన్‌కౌంటర్లో మృతి

### అతడి తలపై రూ. 25 లక్షల రివార్డు

### ధ్రువీకరించిన చత్తీస్‌గఢ్ ఐజి సుందరరాజన్



మావోయిస్టు అగ్రనేత జగన్ (ఫైల్)

**చర్ల, ప్రభాతవార్త:** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ మంగళవారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దంతెవాడ, బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలోని కోహగావ్ పురంగోల్ అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందగా అందులో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ అలియాస్ రణధీర్ మృతిచెందినట్లు బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజన్, దంతెవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్ మీడియాకు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టులపై రూ.60లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడించారు. మృతుల వివరాలు, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు రణధీర్ అలియాస్ మాచర్ల ఏసోబు, శాంతి, పీఎల్ సభ్యురాలు మడకం సుశీల, ముచికి గంగీ, మాద్వీ, కోస లలిత, కవిత, మక్రం హిద్మే, కమలేష్ ఉన్నట్లు వెల్లడించారు. మావోయిస్టు నిర్మూలన క్రమంలో భాగంగా ఛత్తీస్‌ఘడ్‌లో నిరంతరం కూంబింగ్ జరుగుతుందని మావోయిస్టులపై పోలీసు బలగాలు పట్టు సాధించాయని తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం >>2



మంచిర్యాలలోని వరద బాధిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి శ్రీధర్‌బాబు

# ఇంకా వరద నీటిలోనే..

>> శాఖ సమచారంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మొన్నటి వరకు వర్షాల కోసం ఎదురుచూసిన జనం వాటి పేరు వింటేనే జంకుతున్నారు. ఏకధాటి వానలకు ములుగు,యాదాద్రి జిల్లాల్లో వరదల ధాటికి ఇద్దరు వృద్ధులు మృతి చెందారు.దీంతో రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతుల సంఖ్య 19కు చేరింది. నిర్మల్ జిల్లా ముధోల్‌లో ఎడెతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రహదారి చెరువును తలపించింది. మంచిర్యాల,కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. బెల్లంపల్లి రీజియన్‌లో ఇందారం,శ్రీరాంపూర్, మందమర్రి,కైరిగూడ,రామకృష్ణాపూర్‌లోని ఉపరితల గనుల్లో బొగ్గు వెలికి తీసే యంత్రాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నీటిని మోటార్ల సాయంతో సింగరేణి అధికారులు వెలికి తీస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుల పాటు చెరువు మత్తడి వల్ల సత్యనారాయణపురం-ఇల్లందు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఇల్లందులో బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తూ బస్తీలోని ఇళ్లను చుట్టిముట్టింది. ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న పోలీసులు తాళ్ల సాయంతో బాధితులకు పునరావాస కేంద్రాలు,సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అధిక వర్షాలతో అతలాకుతలమైన సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రాన్ని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ మనుచౌదరి,సీపీ అనురాధ పరిశీలించార. మహబూబాబాద్ జిల్లా అమ్మాపురంలో రోడ్లు ధ్వంసమై తొర్రూరు-నర్సంపేట మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రహదారులకు మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఎడతెరపి లేని వర్షాలకు ములుగు జిల్లా భూపాల్‌నగర్‌లో గోడ కూలి ఆగమ్మ అనే వృద్ధురాలు మృతి చెందింది. యాదాద్రి భువనగిరి జిల్లా మానాయికుంటలో వరద కాలువలో ప్రమాదవశాత్తు పడి 80 ఏళ్ల వృద్ధురాలు ఐలమ్మ ప్రాణాలు కోల్పోయింది. నిజామాబాద్ జిల్లా రెంజల్,బోధన్ మండలాల్లో వరదలకు దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ఎస్సారెస్పీ నుంచి ఎక్కువ ఔట్‌ఫ్లో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.వెయ్యి ఎకరాల్లో దెబ్బతిన్న వివిధ పంటలకు త్వరలోనే పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. వాగు ప్రవాహంతో జోగులాంబ గద్వాల జిల్లా మానవవాడు అమరవాయి గ్రామాల మధ్య రవాణాకు ఆటంకం ఏర్పడింది, అయిజ నుంచి మేడికొండ మధ్యలో వంతెన నిర్మాణం వద్ద తాత్కాలిక రోడ్డు వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. మరోవైపు సంగారెడ్డిలో లోతట్టు ప్రాంతాల్లోకి మోకాళ్లలోలు నీళ్ల చేరగా ముంపు బాధితులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. పట్టణంలోని భగత్‌సింగ్ నగర్.బాబానగర్, రిక్షాకాలనీల్లోకి భారీగా వరద చేరింది. డ్రైనేజీ వ్యవస్థ లేక దిగువకు నీళ్లు వెళ్లడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిసారి వర్షాలు కురిసిన సమయంలో ఇదే సమస్య వస్తోందని,తమకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులు కోరుతున్నారు.

## విజయవాడ -హైదరాబాద్ మధ్య రైళ్ల పునరుద్ధరణ

>> రైల్వే అధికారులు యుద్ధప్రతిపాధికన పనులు చేపట్టారు. కేవలం36 గంటల్లోనే మరమ్మతు పనులు పూర్తి చేశారు.బుధవారం సాయంత్రం ట్రాక్‌పై ట్రయల్ రన్ నిర్వహించారు. రైల్వే ఉన్నతాధికాలు నుంచి క్లియరెన్స్ వస్తే యధావిధిగా కొనసాగుతాయని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు. మహబుబాబాద్ కేసముద్రం సమీపంలో మరమ్మతు పనులు పూర్తి కావడంతో రైలు సర్వీసులు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ వెళ్లే రైళ్లను వరంగల్ మీదుగా పంపిస్తున్నారు. విజయవాడ నుంచి గోల్కొండ వెళ్లే రైళ్లను వరంగల్ మీదుగా పంపిస్తున్నారు. రైల్వే ట్రాక్ గాలిలో వేలాడుతుండగా రైల్వే అధికారులు, సిబ్బంది శ్రమించి ఈ పనులు చేపట్టారు.ఆఫ్‌లైన్‌లో సర్వీసులను పునరుద్ధరించామని, డౌన్‌లైల్లో బుధవారం అర్ధరాత్రికి పనులు పూర్తి చేస్తామని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత జగన్ ఎన్‌కౌంటర్లో మృతి

>> చేసుకున్నామని నిరంతరం కూంబింగ్ జరుగుతుందని తెలిపారు.

**ముగిసిన ఉద్యమ కెరటం**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మావోయిస్టు అగ్రనేత మాచర్ల ఏసోబు దంతెవాడ జీజాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందడంతో మావోయిస్టుల్లో నిస్తేజం అలుముకుంది. మావోయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగిన జగన్ ప్రస్తుతం కేంద్ర మిలటరీ ఇంచార్జ్‌గా కొనసాగుతున్నారు. వరంగల్ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన జగన్ 1980లో ఉద్యమంలోకి వెళ్లాడు.

44 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానం నేటితో ముగిసింది. జగన్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

భార్య లక్ష్మక్క గత ఏడాది అనారోగ్యంతో మృతిచెందింది. జగన్ మృతిచెందిన వార్త మీడియా కథనాల ద్వారా తెలియడంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. ఛత్తీస్‌ఘడ్ నుంచి మృతదేహాన్ని కుటుంబసభ్యులు స్వగ్రామం తీసుకురానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## లక్ష చెట్లు ఒకేసారి ఎలా కూలాయి?

>> చర్యలపై అధికారులకు దిశానిర్దేశనం చేశారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారుల పునరుద్ధరణపై కీలక సూచనలు చేశారు. రహదారుల పునరుద్ధరణ కోసం తక్షణ అవసరంగా రూ.24కోట్లు మంజూరు చేశారు. విపత్తుల సమయంలో ముందస్తుగా అప్రమత్తంగా అయ్యేందుకు ప్రతి మండలంలో ఐదుగురు అధికారులతో ఫ్లడ్ మేనేజ్‌మెంట్ కమిటీలను నియమించాలని సూచించారు.

వదర ప్రభావం అంతగా లేని గ్రామాల నుంచి వరద ప్రాంతాల్లోకి పారిశుధ్య సిబ్బందిని తరలించాలన్నారు. గ్రామల్లో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకులను ఖచ్చితంగా శుద్ధి చేయాలన్నారు. తాగునీటికి సంబంధించి నాణ్యతా పరీక్షలు పెంచాలన్నారు. క్లోరినేషన్ చేయాలన్నారు. చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు.

# ఉగ్ర గోదావరి

>> కొనసాగుతోన్నది. గోదావరి ఆగస్టు చివరి వారం వరకు బాబ్లి ప్రాజెక్టు దాటి వందల క్యూసెక్కుల వరదనీరు వచ్చేది దీనితో ఎగువన గోదావరి ఎండి ఎడారిగా ఉండేది. బాబ్లీనిదాటి 3,05,692కూసెక్కుల వదర ఎస్సారెస్పీకి దూసుకొస్తున్నది. మరోవైపు శ్రీరామసాగర్ ప్రాజెక్టు నుంచి 3,58,524క్యూసెక్కుల వరదనీరు బయటకి వదలుతున్నారు.ఎస్సారెస్పీలో ప్రస్తుతం 76.132టిఎంసిల నీరు వచ్చి చేరింది. అదే విధంగా శ్రీపాద ఎల్లంపల్లికి 3,39,782 క్యూసెక్కుల వరదనీరు వస్తున్నది. ప్రస్తుతం ఎస్‌వైపి జలాశయంలో 14టిఎంసిల నీరు వచ్చి చేరింది.ఎస్‌వైపి గరిష్ఠ నీటి సామర్థ్యం 20.175టిఎంసిలు ఉంటుంది. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి 2,40,560 క్యూసెక్కుల బయటకు వదిలి పెడుతున్నారు. మంథని వద్ద బొక్కలవాగు,నల్లవాగు ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తూ గోదావరిలో కలుస్తుండటంతో పార్వతి బ్యారేజి వద్ద రికార్డుస్థాయిలో 4,24,915కూసెక్కుల వరద నీరు నమోదైంది. గోదావరి మంథనిలో ఉగ్రరూపంలో ప్రవహిస్తున్నది. పార్వతి బ్యారేజిగేట్లు 74 ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. మంథని మండలం పోతారం ఖానాపూర్ అమ్మగారి పల్లి కాన్సాయిపేటలో వందల ఎకరాల పంట ముంపుకుగురైనాయి. ప్రాణహిత నుంచి 5,52,810 క్యూసెక్కు ల వరద వచ్చి గోదావరిలోకి కలుస్తుండటంతో మేడిగడ్డవద్ద 8,03,370 క్యూసెక్కులనీరు గేట్లు తీసి కిందికి వదులుతున్నారు.తుపాకులగూడెం వద్ద 711370 క్యూసెక్కుల వరద నీటితో గోదావరి పరుగులు పెడుతోన్నది. సీతమ్మసాగర్ వద్ద 954431క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతున్నది. బుధవారం మధ్యాహ్నం 44.1 అడుగుల వద్దకు చేరింది. భద్రాచలంలో నీటి మట్టం 43 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేశారు. నీరు 48 అడుగులకు చేరితో రెండో ప్రమాద హెచ్చరిక జారీచేస్తారు. 53 అడుగులకు చేరితో మూడో ప్రమాదహెచ్చరిక జారీచేస్తారు. వాయుగుండం ప్రభావంతో ఇరు రాష్ట్రాలు ఇప్పటికే తేరుకోలేని రీతిలో నష్టపోయాయి. మళ్ళీ అంతలోనే కోస్తాంధ్ర,యానంలో ఉపరితల ఆవర్తన ఏర్పడం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావర్ణశాఖ జోస్యం నిజమైతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అతిభారీ, కుంభవృష్టి పడే అవకాశాలు ఉన్నాయి. ఇది జరిగితే ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యలకు ఆటంకం కలిగి బాధితులు మరింత ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంది. ఖమ్మం ఇంకా యథాస్థితికిరాలేదు. పొరుగురాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో బుడమేరుకు మరోమారు వరద వస్తుందా అని భయాందోళనలో ప్రజలు ఉన్నారు. వరదల కారణంగా తెలుగురాష్ట్రాలలో జనజీవనం పూర్తిగా గాడితప్పింది. ప్రజలు వరదనీటిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కృష్ణానదిలో జూరాల ప్రియదర్శిన ప్రాజెక్టులోకి లక్షా 28వేల క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. జూరాలలో ప్రస్తుతం 8.81 టిఎంసిలనీరు నిల్వఉంది అయితే ఇక్కడనుంచి బయటకు లక్షా37వేల క్యూసెక్కుల నీరు బయటకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 209.95టిఎంసిలనీరు నిల్వఉండగా అందులోకి ఎగువ నుంచి లక్షా54వేల క్యూసెక్కుల నీరు వరదగా వస్తున్నది. బయటకు 90,244 క్యూసెక్కులు వదులుతున్నారు. నాగార్జునసాగర్‌లో 304.47టిఎంసిలనీరు నిల్వఉండగా 39వేల క్యూసెక్కులనీరు వరదగా ఎగువ నుంచివస్తుండటంతో దిగువకు అంతే వదులుతున్నారు. పులిచింతలలో 45.77టిఎంసిలు గరిష్ఠనీటి నిల్వ కాగా అందులో 42.23 టిఎంసిలు నీరు ఉంది.

# జైనూరు ఉద్రిక్తం.. కర్ఫ్యూ

>> అప్పట్లో జరిగిన గొడవలు దాదాపు మూడు నె లల తరువాత కానీ సద్దుమణగలేదు. ఇక తాజాగా ఆదివాసీ మహిళపై ఇదే ప్రాంతానికి చెందిన మరో వర్గానికి చెందిన ఆటో డ్రైవర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. బుధవారం ఉదయం ఈ ఘటన జరిగినట్లుగా పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే ఆదివాసీలు జైనూర్ చౌరస్తాకు చేరుకుని ఆందోళనకు దిగి విధ్వంసానికి పాల్పడ్డారు. తోపుడు బళ్లను కిందపడవేసి ధ్వంసం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు హుటాహుటిన రంగంలో దిగి ఆందోళన చేస్తున్న వారిని సముదాయించారు. ఇదే సమయంలో బాధిత మహిళకు మొదట స్థానిక ఆసుపత్రిలో వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. దీని తరువాత పరిస్థితులు వేగంగా మారిపోయాయి. ఆదివాసీలు గుంపుగా చేరి లైంగిక దాడికి పాల్పడ్డ ఆటో డ్రైవర్ ఇంటిపై దాడికి పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదే సమయంలో అక్కడ గొడవ జరగడంతో మరో వర్గం వారు గుమికూడారు. దీంతో పోలీసులు అదనపు బలగాలను రంగంలో దిం చి వెంటనే 144 సెక్షన్ విధించారు. గుంపుగా వున్న వారిని చెదరగొట్టారు. అయినా పరిస్థితి పూర్తిగా అదుపులోకి రాకపోవడంతో రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో జైనూర్‌లో కర్ఫ్యూను విధి స్తూ డిజిపి జితేందర్ ఆదేశాలు జారీ చేశారు. అంతకు ముందు శాంతి భద్రతల అదనపు డిజి మహేష్‌భగవత్, మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డితో డిజిపి కార్యాలయంలో అత్యవసరంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పితో పాటు ఆదిలాబాద్ జిల్లా ఎస్‌పి తదితరులు పాల్గొన్నారు. అక్కడి పరిస్థితులను ఆ సిఫాబాద్ జిల్లా ఎస్‌పి వివరించారు. జిల్లా ఎస్‌పి జైనూర్‌లోనే వుండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కాగా గొడవలకు కారకులైన పలువురిని పోలీసులు అదుపులోకి తీ సుకుని విచారిస్తున్నారు. మరోవైపు లైంగిక దాడికి గురై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదివాసి మహిళ ఆరోగ్యం బాగానే వుందని వైద్యులు తెలిపారు. దీని పై మంత్రి సీతక్క ఎప్పటికప్పుడు వైద్యులను వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.



బుధవారం సింగపూర్‌లో తనకు స్వాగతం పలకడానికి వచ్చిన కళాకారులతో కలిసి డోలు వాయిస్తున్న ప్రధాని మోడీ

# రైతులకు సోలార్ పంపుసెట్లు

>> సంస్థల ప్రతినిధులు 2000 మంది ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఏఐ రంగంలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఖాన్ అకాడమీ అధినేత సల్‌ఖాన్,ఐబిఎం నుంచి డానియెలా కాంబ్,ఎక్స్‌పిఆర్‌ఐజెఈ ఫౌండేషన్ పీటర్ డయామండిస్ తదితర ప్రముఖులు ఈ సదస్సుకు హాజరవుతారు. ఏఐ రంగం అభివృద్ధికి తమ ఆలోచనలను పంచుకుంటారు. భవిష్యత్తు అవకాశాలు,కొత్త ఆవిష్కరణపై చర్చలు జరుపుతారు. సామాజిక బాధ్యతగా సమాజంపై ఏఐ ప్రభావం,నియంత్రణ,సవాళ్లను చర్చిస్తారు. కొత్త సాంకేతికత పరిజ్ఞానంతో చేపట్టి పరిశోధనలు,స్టార్టప్ డెమోలు,అభివృద్ధి దశలో ఉన్న వినూత్న ప్రాజెక్టులను ఈ సదస్సులో ప్రదర్శిస్తారు.

రెండు రోజుల ఈ వెంట్‌లో ప్రధాన వేదికతో పాటు నాలుగు అదనపు వేదికలు ఏర్పాటు చేశారు. అన్ని వేదికలపై ఎఐకి సంబంధించి వేర్వేరు అంశాలపై చర్చలు,ఇష్టాగోష్టి సెషన్స్ నిర్వహించే ఏర్పాట్లు చేశారు. హై-ప్రొఫైల్ ప్యానెల్ డిస్కషన్స్, ఇంటరాక్టివ్ సెషన్‌లు ఏర్పాటు చేశారు. ఐటీ రంగంలో ప్రపంచంలో అందరి దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సదస్సు నిర్వహిస్తోంది. హైదరాబాద్‌లో నిర్మించనున్న ఫోర్త్ సిటీలో 200 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్ఠాత్మకంగా ఎఐ సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం ఐటీ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను,అందుకు రాష్ట్రంలో ఉన్న అనుకూల వాతావరణాన్ని ఈ ఎఐ గ్లోబల్ సదస్సు ప్రపంచానికి చాటి చెపుతుందని ప్రభుత్వం భావిసోంది. రాష్ట్రానికి ఎఐ హబ్‌గా తీర్చిదిద్దేందుకు... ప్రపంచ దిగ్గజ సంస్థల పెట్టుబడులను ఆహ్వానించేందుకు ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యమిచ్చారు. ఇందులో భాగంగా వివిధ రంగాల్లో ఎఐ సేవలను అభివృద్ధి అవకాశాలతో... భవిష్యత్తు కార్యాచరణతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రోడ్ మ్యాప్‌ను రూపొందించింది. దాదాపు 25 కార్యక్రమాలను ఇందులో పొందుపరిచారు. ఎఐ గ్లోబల్ సదస్సులో ముఖ్యమంత్రి ఈ రోడ్ మ్యాప్‌ను విడుదల చేస్తారు.

## జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్4:** జిహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు ఇచ్చింది. ఆమెతో పాటు పర్యావరణ,భూగర్భ గనుల శాఖల ముఖ్యకార్యదర్శులకు కూడా నోటీసులు జారీ చేసింది.జూబ్లీహిల్స్ నివాస ప్రాంతాల్లో కొండరాళ్లను తొలగించేందుకు రేయింబవళ్లు పేలుళ్లు జరుపుతుండటంతో ఈ విషయమై మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ కథనాలపై స్పందించిన హైకోర్టు జడ్జి జస్టిస్ నగేశ్ భీమపాక చీఫ్ జస్టిస్‌కు లేఖ రాశారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా దాదాపు పది పేలుళ్లు జరిపి బండరాళ్లకు తరలిస్తున్నట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నారు. రాత్రిపూట పెద్ద శబ్దాలు వస్తుండటంతో సమీప ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖను న్యాయస్థానం ప్రజాప్రయోజన వ్యాజ్యంగా స్వీకరించి బుధవారం విచారణ జరిపింది. అనంతరం పర్యావరణ,భూగర్భ గనులు,పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీలతో పాటు జిహెచ్‌ఎంసీ కమిషనర్‌ను ప్రతివాదులుగా చేర్చింది. ఈ పేలుళ్లపై వెంటనే వివరణ ఇవ్వాల్సిందిగా వారికి నోటీసులు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 05-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
విదియ మ.12.21,
ఉత్తర ఉ.6.13,
వర్జ్యం మ.3.44-5.33
దు.ఉ.10.10-11.00, 2) మ.3.08-3.58,
శుభసమయం : ఉ.7.30-8.10,
2) సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. రుణ ఒత్తిడులనుండి బయటపడతారు.

**వృషభం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** వృత్తి - వ్యాపారాలలో లాభాలు పొందుతారు. తండ్రిద్వారా ఆస్తి లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**సింహం :**సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఇంటాబయటా ప్రోత్సాహం.

**కన్య :** పెండింగ్‌లో పడిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**ధనుస్సు:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ఊహించని సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**మకరం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహన సౌఖ్యం.

**కుంభం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మీనం :** అందరిలోను ప్రత్యేక గుర్తింపు పొందుతారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఏ బ్యాంక్ నుంచైనా పింఛన్ 'డ్రా'

>> దీనివల్లపెన్షనర్లు ఇకపై దేశంలోని ఏప్రాంతం నుంచి అయినా ఏ బ్యాంకుకు చెందిన ఏశాఖనుంచి అయినా పింఛన్‌పొందే వీలుంటుందన్నారు. పింఛన్ దారులు ఒక ప్రాంతంనుంచి ఇంకోప్రాంతానికి వెళ్లినపుడు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ బదిలీచేసుకోవాల్సిన అవసరం ఉండదు. దీనితోపాటు ఏదైనా బ్యాంక్ లేదా శాఖను మార్చుకునే సందర్భంలో కూడా ఈ సదుపాయం ఎంతో మేలు చేస్తుంది.

ప్రస్తుత పెన్షన్ పంపిణీ వ్యవస్థలో సిపిపిఎస్ సమూల మార్పులకు శ్రీకారం చుట్టనుంది. ప్రస్తుత ఈపీఎఫ్ఒ జోనల్, ప్రాంతీయ కార్యాలయాలు కేవలం 3-4 బ్యాంకులతోమాత్రమే ఒప్పందాలు కలిగి ఉన్నాయి. పింఛన్‌ప్రారంభ సమయంలో పింఛన్‌దారులు ధృవీకరణకోసం సంబంధిత బ్యాంకుకువెళ్లాల్సిన అవసరం ఉంటుంది. సెంట్రలైజ్ విధానంవల్లబ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం తప్పఉంది. అంతేకాదు పింఛన్ విడుదలయిన వెంటనే ఆమొత్తం ఖాతాలో జమ అవుతుంది. ఈకొత్త వ్యవస్థతో పింఛన్ పంపిణీలో ఖర్చుసైతం తగ్గుతుందని ఈపిఎఫ్ఒ భావిస్తోంది.తదుపరిదశలో ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థను కూడా అందుబాటులోకి తెస్తామని కేంద్ర మంత్రి మాండవీయ చెప్పారు.

## ఏపీ వరద నష్టం వివరాలు!

>> తెలంగాణ వరద నష్టం వివరాలు కేంద్రానికి పంపకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్రంలో వరద నష్టం వివరాలు నిర్ణీత ఫార్మాట్‌లో తక్షణమే పంపాలని హోం శాఖ సూచించింది. రూ.1345 కోట్లు ఎన్‌డిఆర్‌ఎఫ్ నిధులు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే వరదల సందర్భంగా సాయం కోసం ఇప్పటికే 12 ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు,రెండు హెలికాప్టర్లు పంపించినట్లు లేఖలో పేర్కొంది. ఇక,ఎన్‌డిఆర్‌ఎఫ్ నిధికి కేంద్రం వాటా నిధుల విడుదల కోసం తక్షణమే వివరాలు పంపాలని ఆదేశించింది. ఇదే సమయంలో జూన్‌లో రూ.208 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి రాలేదని కేంద్రం స్పష్టం చేసింది. ఇది వరకు ఖర్చు చేసిన వాటి యుటిలైజేషన్ సర్టిఫికెట్స్,వరద నష్టం వివరాలు పంపాలని కోరింది. వరద నష్టం వివరాలను ఎప్పటికప్పుడు రోజువారీగా పంపించాలని లేఖలో పేర్కొంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 359250
2nd Prize Rs.7000/- 96410
3rd Prize Rs.3500/-
03638 12547 19107 31449 37649
46313 83048 89680 90674 94791
4th Prize Rs.200/-
0474 1095 3020 3515 6964
7680 8192 8281 8680 9940
5th Prize Rs.100/-
0878 1168 2747 3724 5462
5853 6160 7129 9734 9851
6th Prize Rs.50/-
0093 1289 2672 4764 7156 8173
0189 1329 2717 5039 7163 8194
0292 1485 3073 5251 7230 8235
0351 1542 3111 5407 7249 8317
0396 1736 3122 5556 7291 8407
0399 1870 3263 5702 7312 8429
0466 1884 3295 5744 7349 8884
0588 2090 3397 6057 7430 8984
0691 2123 3443 6171 7577 9053
0713 2127 3592 6224 7702 9331
0758 2176 3655 6298 7704 9456
0970 2242 3794 6303 7906 9513
0990 2302 4197 6312 7969 9514
1130 2353 4234 6552 8007 9535
1183 2385 4367 6610 8053 9682
1192 2492 4424 7024 8093
1282 2520 4430 7127 8152

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 458520
2nd Prize Rs.7000/- 10405
3rd Prize Rs.3500/-
04111 11040 27463 27644 32718
38270 46372 51587 89491 96718
4th Prize Rs.200/-
0367 2321 3290 3835 6078
7099 8480 8596 9537 9731
5th Prize Rs.100/-
1512 2706 2746 4105 5214
7672 8523 9523 9887 9958
6th Prize Rs.50/-
0071 1506 3243 5024 7293 9192
0236 1546 3415 5128 7310 9201
0313 1707 3447 5299 7314 9331
0373 1716 3612 5403 7371 9402
0554 1861 3627 5899 7433 9428
0610 2093 3692 5960 7629 9429
0659 2236 3932 6177 7843 9481
0699 2316 3995 6263 8016 9561
0792 2328 4031 6322 8019 9565
0806 2494 4057 6421 8179 9594
0841 2578 4134 6531 8282 9603
0846 2592 4187 6548 8340 9615
0852 2605 4262 6748 8445 9624
1026 2937 4781 6988 8661 9694
1053 2938 4911 7052 8696 9943
1261 2978 4922 7064 8827
1393 3101 5002 7273 8847

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 558562
2nd Prize Rs.7000/- 51767
3rd Prize Rs.3500/-
07668 15401 20918 31225 40120
46307 66417 71041 87307 98739
4th Prize Rs.200/-
0620 1565 3054 3243 4857
5671 7799 8425 8887 9554
5th Prize Rs.100/-
0599 0906 2586 2806 3308
7967 8177 9101 9881 9899
6th Prize Rs.50/-
0075 1777 3841 5388 6415 8253
0086 1906 3953 5419 6628 8406
0294 1980 3967 5437 6719 8418
0354 2070 3970 5555 6732 8476
0559 2198 4048 5764 6850 8718
0564 2302 4297 5787 6996 8839
0644 2458 4378 5788 7094 8861
0843 2808 4444 5804 7116 9209
0900 2983 4512 6073 7271 9216
0946 3055 4626 6103 7332 9417
1026 3155 4671 6152 7350 9489
1230 3296 4891 6172 7391 9690
1412 3300 4930 6174 7533 9777
1537 3377 4935 6179 7712 9798
1638 3407 5218 6336 7913 9950
1721 3526 5247 6354 8084
1732 3817 5383 6376 8137

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 632339
2nd Prize Rs.7000/- 58671
3rd Prize Rs.3500/-
13473 14578 22937 30963 51200
53847 56609 57415 86846 97178
4th Prize Rs.200/-
1155 3723 3869 4592 4784
5873 7286 8003 8011 9887
5th Prize Rs.100/-
0926 1251 1898 2657 3593
4781 5809 6122 6491 9305
6th Prize Rs.50/-
0076 1507 3126 4515 6131 8131
0131 1746 3179 4650 6145 8285
0382 1833 3199 4676 6156 8409
0430 1920 3296 4731 6344 8530
0438 2001 3365 4773 6483 8730
0601 2021 3449 4861 6620 8770
0649 2067 3556 4883 6727 9259
0760 2205 3614 4893 7065 9306
1078 2307 3671 4908 7105 9319
1119 2416 3811 5340 7320 9424
1165 2477 4003 5388 7444 9564
1242 2552 4025 5553 7504 9672
1304 2609 4260 5699 7524 9700
1334 2675 4269 5700 7548 9811
1357 2722 4314 5804 7666 9958
1386 2785 4419 5916 7894
1387 2830 4423 6005 7907

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 649699
2nd Prize Rs.7000/- 82600
3rd Prize Rs.3500/-
08926 25323 26001 38463 50715
51867 56754 59949 65668 75135
4th Prize Rs.200/-
0781 2555 2863 5523 5564
5713 7326 7439 8827 9965
5th Prize Rs.100/-
0957 2303 3695 4511 4603
4871 6828 7087 7558 9784
6th Prize Rs.50/-
0035 1633 2832 4981 6680 8318
0135 1703 2988 5079 6759 8405
0253 1873 3006 5122 6799 8487
0571 1938 3170 5167 6850 8704
0828 1977 3320 5264 6903 8910
0865 2042 3587 5333 6972 8946
0904 2075 3605 5686 7020 8975
1013 2154 4009 5752 7243 9048
1175 2162 4015 5801 7273 9183
1215 2253 4456 5900 7297 9239
1302 2375 4548 5944 7343 9359
1305 2471 4664 6154 7648 9535
1322 2482 4825 6196 8012 9546
1422 2616 4827 6432 8061 9925
1424 2636 4954 6451 8071 9937
1471 2654 4978 6539 8190
1560 2731 4979 6575 8262

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 971925
2nd Prize Rs.7000/- 89767
3rd Prize Rs.3500/-
08582 12485 30292 37984 39311
59459 60023 64455 67453 70901
4th Prize Rs.200/-
1049 5279 5450 6136 6578
7509 8167 8257 9622 9858
5th Prize Rs.100/-
1802 2904 4062 4109 4418
5626 6072 6153 9437 9536
6th Prize Rs.50/-
0066 1575 3345 5155 6687 8579
0199 1583 3373 5175 6753 8864
0485 1994 3497 5210 6756 8917
0523 1995 3656 5314 6907 8953
0607 2298 3730 5349 6970 8956
0782 2359 3731 5511 7027 9074
0913 2361 3840 5558 7253 9127
0953 2584 3849 5588 7269 9242
0983 2669 4065 5618 7368 9281
1086 2895 4134 5700 7756 9305
1254 2903 4212 5818 7786 9412
1296 3162 4459 5832 7904 9576
1319 3187 4586 5889 8002 9681
1352 3191 4641 5992 8022 9703
1380 3197 4826 6049 8286 9714
1429 3306 5125 6061 8349
1566 3327 5140 6190 8575

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 823109
2nd Prize Rs.7000/- 79686
3rd Prize Rs.3500/-
30197 50230 55110 55520 62336
62450 70623 75802 81977 88374
4th Prize Rs.200/-
0541 0737 1081 2134 2458
3088 4072 7558 7922 9681
5th Prize Rs.100/-
0570 2428 2994 3680 5825
5826 6592 8854 9630 9818
6th Prize Rs.50/-
0143 2031 3466 5166 6633 9158
0410 2124 3477 5538 6778 9213
0588 2169 3612 5685 6782 9330
0631 2264 3708 5836 6890 9438
0827 2418 3740 5973 6905 9663
1137 2593 3951 5992 6957 9674
1177 2642 3996 6036 6976 9796
1215 2735 3998 6074 7057 9813
1224 2792 4063 6076 7075 9847
1312 2884 4326 6096 7877 9867
1315 2963 4436 6166 7921 9934
1335 3066 4582 6237 8100 9943
1611 3123 4586 6262 8116 9945
1619 3204 4771 6356 8215 9966
1826 3251 4839 6389 8529 9981
1839 3351 4862 6527 8583
1981 3457 4958 6564 8921

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 719701
2nd Prize Rs.7000/- 91760
3rd Prize Rs.3500/-
00849 09024 16086 21372 47078
48077 63326 82142 86687 87863
4th Prize Rs.200/-
0600 1759 3828 4654 4727
5199 5273 6852 7206 9181
5th Prize Rs.100/-
1712 1745 3372 3745 3876
4087 4622 7119 7381 7653
6th Prize Rs.50/-
0317 1705 3257 5608 7011 8442
0471 1774 3561 5753 7157 8773
0549 1917 3897 5774 7176 8930
0579 2019 3941 5886 7418 9090
0769 2108 4037 5888 7430 9118
0943 2116 4179 5907 7507 9149
0997 2200 4383 6039 7620 9175
1015 2202 4403 6042 7622 9211
1023 2532 4484 6117 7647 9214
1136 2576 4569 6214 7665 9273
1272 2642 4705 6402 7852 9314
1299 2659 4813 6414 7950 9500
1478 2733 4867 6581 8014 9516
1558 2898 5074 6762 8045 9536
1597 2994 5157 6780 8097 9793
1624 3044 5400 6923 8099
1667 3064 5410 7003 8195

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 275343
2nd Prize Rs.7000/- 76430
3rd Prize Rs.3500/-
01234 03493 11051 27333 44892
56475 64932 78500 84883 96338
4th Prize Rs.200/-
1235 1804 2168 3382 3702
5310 5483 8057 9709 9929
5th Prize Rs.100/-
1470 2578 2717 3467 3989
5027 5048 5195 6946 8792
6th Prize Rs.50/-
0167 1891 3107 4915 6379 8758
0305 1920 3119 4920 6615 8981
0361 1997 3200 4971 6965 9238
0452 2247 3404 5000 7048 9265
0648 2287 3504 5200 7159 9391
0871 2400 3583 5372 7165 9410
0919 2417 3617 5390 7282 9443
1002 2470 3648 5521 7467 9446
1084 2554 4031 5555 7501 9514
1205 2564 4043 5570 7509 9543
1225 2583 4058 5857 7573 9661
1295 2599 4303 5861 7626 9702
1474 2689 4363 5952 7695 9704
1482 2696 4632 6074 7859 9796
1552 2740 4792 6134 7976 9865
1606 2807 4834 6320 8570
1810 2970 4870 6371 8733

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 746802
2nd Prize Rs.7000/- 51696
3rd Prize Rs.3500/-
18059 21095 28354 40703 41774
51926 74890 90364 95759 97606
4th Prize Rs.200/-
0301 0899 0991 1617 1793
1979 3500 3652 5960 9560
5th Prize Rs.100/-
0181 2821 2836 3898 4179
4314 6071 8186 8242 8941
6th Prize Rs.50/-
0329 2132 2928 4641 5850 8037
0587 2194 2962 4666 5973 8104
0603 2196 2968 4729 6040 8120
0657 2264 3173 4781 6053 8150
0696 2303 3312 4807 6105 8166
0825 2321 3463 4841 6201 8332
0928 2429 3515 4921 6546 8522
1085 2431 3524 5031 6731 8573
1187 2462 3577 5076 6771 8595
1399 2585 3680 5167 6819 8760
1517 2608 3780 5242 7025 8775
1694 2743 3909 5254 7085 8955
1772 2754 3917 5308 7272 9069
1930 2762 4175 5321 7294 9181
1993 2788 4347 5503 7389 9353
2038 2825 4511 5508 7662
2126 2861 4543 5828 7737

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 139695
2nd Prize Rs.7000/- 85158
3rd Prize Rs.3500/-
17509 28543 39276 41195 41821
52113 52774 74443 85809 96265
4th Prize Rs.200/-
0459 1126 2650 3664 3762
6904 8933 9136 9673 9865
5th Prize Rs.100/-
1190 1616 4416 4512 4574
5493 6045 6583 8961 9769
6th Prize Rs.50/-
0021 1337 3509 5359 6788 8780
0147 1354 3571 5695 6852 8841
0201 1830 3640 5752 7055 9032
0285 2004 3652 5774 7162 9191
0382 2075 3659 5796 7301 9207
0625 2223 3876 5890 7569 9342
0847 2482 3883 5960 7692 9374
0946 2501 4239 5969 7792 9376
0977 2779 4301 6023 7798 9418
0985 2852 4661 6149 7895 9425
0997 2856 4670 6251 7903 9460
1021 2921 4712 6372 8073 9581
1070 2996 4910 6395 8100 9604
1128 3112 5006 6437 8106 9680
1157 3255 5306 6540 8109 9707
1270 3294 5324 6735 8331
1312 3308 5337 6761 8636

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 351329
2nd Prize Rs.7000/- 62822
3rd Prize Rs.3500/-
16844 27755 38492 49224 51932
62387 73216 84571 95613 95752
4th Prize Rs.200/-
0381 0973 4104 5950 6512
6869 8039 8790 9008 9279
5th Prize Rs.100/-
0815 1540 2069 2136 3818
5640 5859 7048 7754 7995
6th Prize Rs.50/-
0107 1916 2896 5018 7479 9074
0115 1959 3018 5035 7661 9088
0225 2071 3120 5073 7863 9099
0333 2109 3251 5101 8150 9157
0348 2143 3408 5117 8194 9238
0425 2146 3958 5237 8266 9255
0626 2176 4032 5519 8316 9282
0734 2181 4038 5648 8357 9433
1065 2192 4080 5913 8417 9551
1135 2221 4213 6115 8545 9596
1414 2348 4272 6387 8568 9637
1468 2501 4551 6501 8637 9716
1552 2507 4692 6636 8778 9726
1714 2548 4827 6803 8801 9798
1788 2733 4863 6808 8822 9989
1800 2860 4917 6887 8874
1817 2888 4928 6985 8900

# హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే ఫిర్యాదు చేయండి: ఏసిబి


విప్లవ సిన్హా

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** గ్రేటర్ పరిధిలో చెరువుల్లో ఆక్రమణలు చేసి ఇళ్లను నిర్మిం చుకున్న వారిపై చర్యలు తీసుకునేందుకు కొత్తగా ఏర్పాటైన హైడ్రా చర్యలు ఓవైపు అన్నివర్గాల వారి నుంచి ప్రశంసలు వస్తుండగా ఇదే సమయంలో కొందరు హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడసాగారు. హైడ్రా పేరిట వసూళ్లకు దిగిన విప్లవ సిన్హా అనే వ్యక్తిని పటాన్ చెరులో పోలీసులు అరెస్టు చేయగా అతగాడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇదే సమయంలో హైడ్రా పేరిట కొందరు ఆయా ప్రాంతాలలో ఆక్రమణదారులతో పాటు చెరువుల్లో వుంటున్న ఇంకొందరిని బెదిస్తున్న విషయం మీడియాలో రావడం తెలి సిందే. ఈ విష యాన్ని ఎసిబి ఉన్న తాధికా రులు తీవ్రం గా పరిగణిం చారు. ఇక ముందు హై డ్రా పేరిట ఎవరు వసూ ళ్లకు పాల్పడినా, బెది రించినా వెంటనే 1064కు ఫోన్ చేయాలని ఎసిబి అధికారులు కోరారు. ఫిర్యాది దారుల వివరాలను గోప్యంగా వుం చుతామని వారు తెలిపారు.


నకిలీ సర్టిఫికెట్లు తీసుకున్న మరో నలుగురిని అరెస్టు చేసినట్లు విలేకరుల సమావేశంలో వెల్లడించిన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్

# వరంగల్ లో నకిలీ సర్టిఫికెట్ల బాగోతం

**తాసిల్దార్ సంతకం ఫోర్జరీ చేసి ఇంటి నుండే నకిలీ సర్టిఫికెట్లు జారీ**

**వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్ మట్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు.**

**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** ఫోర్జరీ సర్టిఫికెట్ రెనివల్ చేయాలని తహసీల్దార్‌ని సంప్రదించగా మొత్తం బండారం బయటపడింది. పస్తం సతీష్ వరంగల్ జిల్లా, ఎనమాముల గ్రామంలో వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు అట్టి వ్యాపారానికి సర్టిఫికెట్ అవసరం అయి వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌ని సంప్రదించగా సర్టిఫికెట్ పరిశీలించిన తహసీల్దార్ నకిలీ అనీ తేల్చాడు. ఇట్టి విషయాన్ని మాట్వాడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మొత్తం కూపి లాగి మొత్తం 8 మంది మీద కేసులు నమోదు చేశారు. పోలీసుల విచారణలో పస్తం సతీష్, చక్రపాణి జూలూరిని సంప్రదించగా గోవిందుల సతీష్‌ను పరిచయం చేస్తాడు. గోవిందుల సతీష్ తహసీల్దార్ ముద్రలు, స్టాంపులు తదతర వాటితో నకిలీ సర్టిఫికెట్‌లు చేయడంలో సిద్ద హస్తుడు. ఇదేవిదంగా ఖాజామహమ్మద్ అజారుద్దీన్, సయ్యద్ సాహిబ్, దామోదర్, కమలాకర్‌లు సైతం నకిలీ సర్టిఫికెట్ తీసు కున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో మొత్తం 8 మంది మీద బుధవారం కేసులు నమోదు చేసినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు.

# కిన్నెరసాని వాగులో చిక్కుకున్న ఏడుగురు వ్యక్తులు

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మండలంలోని దంతెలబోర పంచాయతీ పరిధిలోని పశువుల కాపరులు మొర్రేడు వాగు - కిన్నెరసాని వాగుల మధ్యలో చిక్కుకున్నారు. దంతెలబోర గ్రామానికి చెందిన తటుకుల కేదారి (55), దేశబోయిన ఈశ్వరయ్య (45), మంచినీళ్ల ముసలయ్య (48), గంగదేవిగుప్ప గ్రామానికి చెందిన కుంజా భద్రయ్య (45), ఇర్పా నాగేష్ (40), జారే సాయి(30), మోసం కల్యాణ్ (28) వీరితో పాటు 90 పశువులు ఉన్నాయి. తక్షణమే అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రక్షించేందుకు చర్యలు చేపట్టాలని, బయటకు తీసుకొచ్చే అవకాశం లేకపోతే తెల్లవార్లు వాళ్ల అక్కడే ఉండేందుకు భోజనం, వెలుతూరు కోసం టార్చ్‌లైట్లు చలికి ఇబ్బంది పడకుండా దుప్పట్లు డ్రోన్ ద్వారా ఏర్పాటు చేయాలని రాంబాబు కోరారు.

# కాంగ్రెస్‌లో ప్రోటోకాల్ కలకలం

**రాజధానికి చేరిన వీరేశ్ వివాదం**

**మంత్రి పర్యటనలో ఎమ్మెల్యేకు అవమానం**

**స్పీకర్‌కు శాసనసభ్యుల ఫిర్యాదు**

**పోలీసులు అడ్డుకోవడం పై దళిత సంఘాలు గరంగరం**

**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి :** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు జరిగిన అవమానం కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతుంది. ఈ వివాదం కాస్తా రాజధానికి చేరడంతో ముదిరి పాకాన పడింది. ఎమ్మెల్యే వీరేశంకు తోడుగా తోటి శాసనసభ్యులు గొంతు కలపడం అధిష్టానానికి తలనొప్పిగా మారింది. దళిత ఎమ్మెల్యే కావడం వల్లే మంత్రి పర్యటనలో పోలీసులు వీరేశంను అడ్డుకున్నారని దళిత సంఘాలు మండుతున్నాయి. ఆగస్టు 30న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన ఇరిగేషన్ సమీక్ష సమావేశానికి పలువురు మంత్రులు హాజరయ్యారు. కాగా మంత్రుల కోసం ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు ఎమ్మెల్యే వీరేశం వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. తాను ఎమ్మెల్యేనని చెప్పినా పోలీసులు వినలేదు పోలీసులు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు స్వాగతం పలికేందుకు లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో పోలీసుల తీరుకు విసిగిపోయిన నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం కామన్‌సెన్స్ లేదంటూ పోలీసు అధికారులను తిడుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే వీరేశం వెళుతుండగా ప్రభుత్వ విప్, ఆలేరు బీర్ల ఐలయ్య వాదించే ప్రయత్నం చేశారు. అయినా వీరేశం వినలేదు. భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి లోపలికి వెళదాం పద అంటూ చేయి పట్టి లాగినా వీరేశం మాత్రం వెనక్కి వెళ్లిపోయారు. ఈ ఘటన తీవ్ర దుమారం రేపుతుంది. వేముల వీరేశానికి జరిగిన అవమానం తెలిసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అక్కడే ఉన్న పోలీసు అధికారులపై సీరియస్ అయ్యారు. ఎమ్మెల్యేను గుర్తు పట్టకపోతే ఎలా అన్నారు. దళిత ఎమ్మెల్యేను పోలీసులు అవమానించారనే విమర్శలు వస్తున్నాయి. వీరేశం రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయినా అతన్ని గుర్తు పట్టకపోవడం ఏంటనే చర్చ వస్తుంది. తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన అనిల్ యాదవ్‌కుమార్‌రెడ్డి, బీర్ల ఐలయ్యలను సాదరంగా లోపలికి తీసుకెళ్లిన పోలీసులు వీరేశాన్ని ఎందుకు ఆపేశారన్నది ప్రశ్నగా మారింది. రెడ్డి మంత్రుల సమావేశంలో దళిత ఎమ్మెల్యేలను కావాలనే అవమానించారని దళిత వర్గాలు మండిపడుతున్నాయి. ఈ ఘటన నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌లో సెగలు రేపుతుంది. **స్పీకర్‌కు ఫిర్యాదు :** తనకు జరిగిన అవమానంపై సీరియస్‌గా ఉన్న ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి వెళ్లిన ఆయన మినిస్టర్స్ క్వాటర్స్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి పోలీసులు తన పట్ల వ్యవహరించిన తీరును వివరించారు.

# దమ్మాయిగూడ చెరువును పరిశీలించిన రంగనాథ్

**ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు**

**కీసర, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించి పరిశీలించారు. బుధవారం కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని స్థానిక చెరువును చెరువుకు మూడు వైపుల ఆక్రమణ జరిగి ఉన్న ఇళ్ల నిర్మాణాలను ఆయన సందర్శించి పరిశీలించారు. చెరువులో ఇళ్ల నిర్మాణాలు అక్రమంగ జరిగినట్లు నిర్ధారించి ఇళ్ల యజమానులకు నోటీసులు ఇవ్వాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఆదేశించారు. చెరువులో ప్లాట్లు చేసి అమ్మకాలు జరిపారని కమిషనర్ దృష్టికి రావటంతోనే ప్లాట్లు చేసి అమ్మకాలు జరిపిన వ్యక్తులపైన క్రమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. చెరువు పక్కన కార్మికనగర్ వద్ద చెరువులో కొంత భాగాన్ని ఆక్రమించి మట్టితో నింపి చదును చేసిన స్థలాన్ని కూడ హైడ్రా కమిషనర్ పనిశీలించారు. ఆక్రమణదారులపైన చర్యలు తీసుకుంటామని అన్నారు. చెరువులో ఆక్రమణలతోనే వర్షాలతో చెరువు నిండి ఓవర్‌ఫ్లోతో పలు కాలనీలు జలమయం అవుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పసుపతి ప్రణీతశ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్ రమేశ్‌గౌడ్‌లు హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకరావటం జరిగిందన్నారు. హైడ్రా కమిషనర్ పర్యటనతో హైడ్రా అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ కమిషనర్ నాగమణి, టిపిఒ శ్రీదేవి, మేనేజర్ ఎ.వెంకటేశం, అధికారులు, కాలనీ అధ్యక్షులు గోగుల రామకృష్ణ, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


దమ్మాయిగూడ చెరువును సందర్శించి పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, పాల్గొన్న అధికారులు

# ఐఐటిభువనేశ్వర్‌లో బిటెక్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

**భువనేశ్వర్, సెప్టెంబరు 4:** భువనేశ్వర్ ఐఐటిలో చదువుతున్న విద్యార్థిని ఐదో అంతస్తునుంచి పడిపోయి చనిపోయినట్లు వర్సిటీ అధికారులుప్రకటించారు. పరిపాలనా భవనం ఐదో అంతస్తునుంచి ఆమె ఆత్మహత్యచేసుకోవాలని ప్రయత్నించిందా లేక ప్రమాదవశాత్తూ పడి చనిపోయిందా అనే అంశంపై పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. 23 ఏళ్ల మహిళ మృతదేహాన్ని పోలీసులు మంగళవారం రాత్రి వర్సిటీ క్యాంపస్‌నుంచి స్వాధీనంచేసుకున్నారు. అయితే ఆత్మహత్యగా అనుమానిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. విద్యార్థినిపేరు కృతికా రాజ్ అని ఢిల్లీనుంచి వచ్చిన ఆమె మూడో సంవత్సరం చదువుతున్నట్లు తేలింది. ముందురోజు రాత్రి 11 గంటలకు ఈ సంఘటన జరిగింది. ఈ భవనంలోనే లైబ్రరీ కూడా ఉంది. వెంటనే పోలీసులకు తెలిపారు. దర్యాప్తు ప్రారంభించారని వర్సిటీ ప్రకటన విడుదలచేసింది. ఖుర్దాజిల్లాకేంద్రం ఆసుపత్రిలో పోస్టుమార్టంకోసం తరలించినట్లు పోలీసులు తెలిపారు.



# అన్ని టిటిడి ఆలయాల్లో తిరుమల లడ్డూలు



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తుల కోరిక మేరకు దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి సమాచార కేంద్రాలు, పలు ఆలయాల్లో స్వామివారి లడ్డూప్రసాదం విక్రయాలు ప్రారంభమైందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. గత నాలుగురోజులుగా చేపట్టిన నూతన విధానంలో ఆయా ప్రాంతాల్లో భక్తుల నుండి అనూహ్యస్పందన వస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అనేక చోట్ల లడ్డూప్రసాదాలు ఈనెల 2వతేదీ 50వేలు, 3వతేదీ 13వేలు, 4వతేదీ 10వేల లడ్డూలు విక్రయాలు జరిగాయన్నారు. బుధవారం ఉదయం తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ గోడౌన్ వద్ద బెంగుళూరుకు చెందిన నందిని నెయ్యి లారీ తిరుమలకు బయలుదేరింది. ఈ సందర్భంగా ఇక్కడ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ ఎస్.శ్రీధర్‌తో కలసి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. శ్రీవారి భక్తుల విజ్ఞప్తి మేరకు తిరుమల లడ్డూప్రసాదాన్ని టిటిడి స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉంచి విక్రయిస్తున్నట్లు చెప్పారు. టిటిడి స్థానిక ఆలయాలు తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయం, తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయం, గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ హిమాయత్‌నగర్, జూబ్లీ హిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాలలో, బెంగుళూరు, వేలూరులోని సమాచార కేంద్రాల్లో లడ్డూల విక్రయాలు చేస్తున్నామన్నారు. భక్తులు లడ్డూలకోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. ఆయా ప్రాంతాల్లోని భక్తులు స్వామివారి లడ్డూప్రసాదాలు పొందవచ్చని ఇఒ శ్యామలరావు తెలిపారు.


# రేపు మధ్యాహ్నం డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు ఈనెల 6వతేదీ శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుండి 2.50గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ శ్యామలరావుతో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# నాణ్యమైన నెయ్యితోనే రుచికరమైన లడ్డూ

**త్వరలో అత్యాధునిక లేబొరేటరీ - నందినినెయ్యిట్యాంకర్ల ప్రారంభోత్సవంలో టిటిడి ఇఒ శ్యామలరావు**

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** నాణ్యమైన నెయ్యిద్వారా లడ్డూనాణ్యత పెరుగు తుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఇందుకోసమే నాణ్యత ఉన్న కర్నాటక నందిని డైరీ నుండి స్వచ్ఛమైన ఆవునెయ్యి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో నెయ్యిసరఫరాదారులు నాణ్యత, రుచి, వాసనలేని ఆవునెయ్యి సరఫరా చేశారని, దాని వినియోగంతోనే లడ్డూనాణ్యత లేకపోయిందని స్పష్టం చేశారు. నెయ్యినాణ్యత, రుచిని మెరుగు పరచడానికి టెండర్ షరతులను సవరించా మన్నారు. కొత్తటెండర్ షరతు ప్రకారం డెయిరీలు నెయ్యిలో ఉడకబెట్టడానికి ముందు కొన్నిగంటల పాటు ఎంపిక చేసిన స్టార్టర్ కల్చర్‌తో వెన్నని పక్వానికి తీసుకురావాలన్నారు. కర్నాటక కోఆపరేటివ్ మిల్క్ ప్రాడెక్ట్(నందిని నెయ్యి) ని ఆమోదించి, నేరుగా కంపెనీ నుండి నెయ్యిని కొనుగోలు చేస్తున్నట్లు ఇఒ శ్యామల రావు వివరించారు. తిరుమలకు ఇకనుండి నందిని నెయ్యిట్యాంకర్లుద్వారా నెయ్యి సరఫరా అవుతుందన్నారు. బుధవారం ఉదయం తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ గోడౌన్ వద్ద బెంగుళూరుకు చెందిన నందిని నెయ్యి లారీ తిరుమలకు బయలుదేరింది. ఈ సందర్భంగా ఇక్కడ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ ఎస్.శ్రీధర్, నందిని డైరీ లైజానింగ్ అధికారి మల్లికార్జున్‌రెడ్డితో కలసి వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ నాణ్యతతో ఉన్న నందిని నెయ్యికొనుగోలుతో భక్తులకు మరింత రుచికరమైన లడ్డూలు తయారీచేయడానికి వీలుకలిగిందన్నారు. రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్నారు. నాణ్యతతోకూడిన ఆవునెయ్యి కిలో 470రూపాయలు లెక్కన కొనుగోలు చేసి, లడ్డూప్రసాదాల తయారీకి రోజుకు 10వేల కిలోల నెయ్యి టిటిడి వినియోగిస్తారు. దేవుని లడ్డూప్రసాదాల తయారీలో వినియోగించే నెయ్యినాణ్యత ఉందనే అంశంపై పరిశీలనకు తిరుమలలో టిటిడి వద్ద ప్రత్యేక పరిశోధనశాల(ల్యాబరేటరీ)లేదని, త్వరలోనే అత్యాధునిక సౌకర్యాలతో దీన్నిఏర్పాటు చేయడానికి చూస్తున్నామని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తెలిపారు. నెయ్యిపరిశీలనకు సరైన పరిశోధన శాల లేదని, ప్రైవేట్ ల్యాబటరేటరీ సౌకర్యం ఉన్నా పరిశీలించలేదన్నారు. ఇందులోని సిబ్బందికి మైసూర్‌లో శిక్షణ ఇస్తున్నామన్నారు.




# డిజిపికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్

**జైనూర్ ఆదివాసి మహిళలపై షేక్ మగ్దూం లైంగికదాడి ఘటనపై ఆరా: నిందితుడిని కఠినంగా శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని సూచన**

**హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ డిజిపి జితేందర్‌కు ఫోన్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా జైనూర్‌లో తలెత్తిన ఉద్రిక్తత పరిస్థితులను గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 31న జైనూర్ మండలం దేవుగూడకు చెందిన ఆదివాసి మహిళపై ఆటో డ్రైవర్ షేక్ మగ్దూం లైంగిక దాడికి యత్నిం చడంతో పాటు తీవ్రంగా గాయపరచడంతో పాటు రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో డిజిపి ఫోన్ చేసిన బండి సంజయ్ ఆదివాసి మహిళ కేసు పూర్వాపరాలను, ఘటనను అడిగి తెలుసుకున్నారు. ఘటన జరిగిన వెంటనే చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

ఆదివాసి మహిళపై లైంగిక దాడికి యత్నించడమే కాకుండా విచక్షణారహితంగా దాడి చేసి రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు చిత్రీకరించేందుకు కుట్ర చేసిన నిందితుడు షేక్ మగ్ధూంకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలనాని కోరారు. మహిళపై హత్యా, అత్యాచారాలకు పాల్పడే వారు ఎంతటివారైనా కఠిన శిక్షలు తప్పవనే సంకేతాలు పంపాలని సూచించారు. అదే సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఆదివాసి హక్కులకు భంగం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# వాట్సాప్ కాల్‌తో వృద్ధుడికి షేర్ మార్కెటింగ్ పేరిట రూ.13.26 కోట్ల టోకరా

## ముగ్గురు సైబర్ నేరగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు చెందిన ఓ వృద్ధుడిని సైబర్ నేరాలకు పాల్పడే ముఠా వాట్సాప్ కాల్‌తో గారడి చేసి షేర్ మార్కె టింగ్ పేరిట 13.26 కోట్ల రూపాయలను కాజేయగా ఈ గోల్‌మాల్‌లో పాలుపంచుకున్న నగరానికి చెందిన ముగ్గురు సైబర్ నేరగాళ్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను ఈ విభాగం డిజి శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. హైదరా బాద్‌కు చెందిన ఓ వృద్ధుడు ఒక వ్యాపారి. ఇత న్ని సైబర్ నేరగాళ్ల ముఠా తెలివిగా బోల్తా కొట్టించి వాట్సాప్ కాల్ ద్వారా షేర్ మార్కెటింగ్ పేరిట 13.26 కోట్ల రూపాయలను పలు దఫాలుగా 40కి పైగా బ్యాంకు ఖా తాల ద్వారా కాజేసింది. అయితే 13.26 కోట్ల రూపాయల నగదును కాజే సిన ముఠా సదరు వృద్ధుడికి ఎలాంటి షేర్ మార్కెటింగ్ మేలు చేకూ ర్చలేదు దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన సదరు వృద్ధుడు దీనిపై సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విచారించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు సదరు వృద్ధుడు జమాచేసిన 40 బ్యాంకు ఖాతాలలోని 13.26 కోట్ల రూపాయలు మొదట 200 బ్యాంకు ఖాతాలు ఆ తరువాత మరో 200బ్యాంకు ఖాతాలు అనంతరం వెయ్యి బ్యాంకు ఖాతాలకు మారినట్లు తేల్చారు. ఇందులో కొంత కమిషన్‌ను నగరంలోని ఫతేదర్వాజాకు చెందిన సయ్యద్ ఖాజా హాషీముద్దీన్ (24), హిమాయత్‌నగర్‌కు చెందిన అరాఫ్ ఖలీద్ మొహియుద్దీన్ (25), మహమ్మద్ అథర్ పాషా (26) అనే సైబర్ నేరగాళ్ల ఖాతాలకు అందింది. వాస్తవానికి వీరిలో మహమ్మద్ అథర్‌పాషా ఒక్కటే ఈ నేరంలో నేరుగా పాలుపంచు కున్నాడు. మిగతా ఇద్దరు క్రిప్టో కరెన్సీ దందా చేస్తున్నారు.

మహమ్మద్ అథర్ పాషా బ్యాంకు ఖాతాలోకి వచ్చిన సదరు వృద్ధు డికి చెందిన నగదు సుమారు రెం డు కోట్ల రూపాయలను మిగతా ఇద్దరు క్రిప్టో కరెన్సీ ద్వారా ఇత రులకు పంపారు. ఈ కేసులో మహమ్మద్ అథర్ పాషాతో పాటు అతనికి సహకరించిన మిగతా ఇద్దరిని అరెస్టు చేశారు. వీరివద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు.

# అదనపు డిజి మహేష్ భగవత్‌ను కలిసిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలో వరదలు సంభవించిన ప్రాంతాలలో మంగళవారం నాడు పర్యటించిన తమ నాయకులపై కాంగ్రెస్ పార్టీనాయకులు దాడులకు పాల్పడడాన్ని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు వివేకానంద, మాదవరం కృష్ణారావులు ఖండించారు. ఈ విషయమై పోలీసులు వెంటనే రంగంలో దిగి పూర్తిస్థాయిలో విచారించి, దోషులుగా వున్న కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు వివేకానంద, మాదవరం కృష్ణారావులు కోరారు. ఈ మేరకు వారిద్దరు బుధవారం శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్‌ను కలిపి ఒక వినతి పత్రాన్ని అందిం చారు. రాష్ట్రంలో అటవిక పాలన నడుస్తోందని వారు ఈ సందర్భంగా తెలి పారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని వారు కోరారు.

# సిరిసిల్లలో పవర్‌లూం క్లస్టర్ ఏర్పాటు చేయండి

**వేలాది మంది నేత కార్మికులకు ప్రయోజనం**

**కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కలిసిన బండి సంజయ్**

**సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్**


కేంద్ర మంత్రికి వినతి పత్రాన్ని అం దిస్తున్న బండి సంజయ్

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** సిరిసిల్లలో పవర్‌లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. డిల్లీలో గిరిరాజ్ సింగ్‌ను బండి సంజయ్ బుదవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పవర్‌లూం క్లస్టర్ మంజూరుతో పాటు నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఆద్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో (యారన్ డిపో)ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ముడిసరుకు ఖర్చుల కారణంగా నేతన్నలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ నేపథ్యంలో సబ్సిడిని 80 శాతం మేరకు పెంచాలని గిరిరాజ్ సింగ్‌ను కోరారు. సిరిసిల్లలో పవర్‌లూం క్లస్టర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వేలాది మంది నేత కార్మికులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రధానంగా యంత్రాల ఆధునీకరణతో పాటు ఉత్పాదకతను, కార్మికుల మద్య ఆరోగ్యమైన పోటీ తత్వాన్ని పెంచుతుందన్నారు. నాణ్యమైన వస్త్రాలను అందించడంతో పాటు పెద్ద ఎత్తున ఉపాది అవకాశాలు మెరుగు పడుతాయని తెలిపారు. అలాగే యారన్ డిపో ఏర్పాటుతో సిరిసిల్లలో నేత కార్మికులకు ముడి సరుకులు సులబంగా తక్కువ దరకు లబిస్తాయని బండి సంజయ్ వివరించారు. ప్రస్తుతం నేత కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని పెరిగిన ఖర్చులతో ముడిసరుకులను కూడ కొనుగోలు చేయడం కష్టంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడిని 80 శాతానికి పెంచడంతో పాటు పావలా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి గిరిరాజ్‌ను సంజయ్ కోరారు. బండి సంజయ్ విజ్ఞప్తితో మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించి యారన్ డిపో ఏర్పాటుతో పాటు పవర్‌లూం క్లస్టర్ మంజూరుపై చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. 80 శాతం సబ్సిడి, పావలా వడ్డీకే రుణాలు అమలు సాద్యాసాద్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని బండి సంజయ్‌కు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII రూఢీ ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాసకల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము -2013 (కేంద్ర చట్టం-30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1)ననుసరించి)

నెం: 23/2023 తేది: 13.08.2024
నెం: జి/829/2023 తేది: 13.08.2024

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన వనపర్తి జిల్లా, ఘణపూర్ మండలంలో గల సల్కేలాపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.8-20 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా తెలంగాణ ప్రభుత్వానికి/మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద ఘణపూర్ బ్రాంచ్ కాల్వ కొరకు మైనర్-10L కమలుద్దిన్ MAJOR నుండి KM 0.000 to KM 1.200 కాల్వ కొరకు అవసరమైయున్నదని భావించి.

కావున వనపర్తి జిల్లా ఘణపూర్ మండలంలో గల సల్కేలాపూర్ గ్రామము విస్తీర్ణము ఎ.8-20 గుంటలు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంనకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

| క్ర. సం. | సర్వే నెం. | పట్టా వర్గీకరణం | భూ వర్గీకరణం | భూసేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం | పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు | చెట్ల రకం/ సంఖ్య/కట్టడం రకం/విస్తీర్ణం చ.గజాలలో |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 81 | పట్టా | మెట్ట | 0-03 | గంగురి శ్రీశైలం తండ్రి : వెంకటయ్య | లేవు |
| 2 | 81 | పట్టా | మెట్ట | 0-01 | కే.నికిత భర్త : ప్రదీప్ రెడ్డి | |
| 3 | 82 | పట్టా | మెట్ట | 1-20 | ఎల్లయ్య తండ్రి : మల్లయ్య | బోర్ మరియు పైప్‌లైన్(1 బోర్) |
| 4 | 85 | పట్టా | మెట్ట | 0-01 | భాస్కర్ రెడ్డి తండ్రి : సాయి రెడ్డి | బోర్ మరియు (2)మామిడి చెట్లు |
| 5 | 84 | పట్టా | మెట్ట | 0-10 | జయమ్మ భర్త : వెంకటరెడ్డి | బోర్ మరియు (03 టేకుచెట్లు) |
| 6 | 84 | పట్టా | మెట్ట | 0-10 | అనిత భర్త : బాల్‌రెడ్డి | |
| 7 | 84 | పట్టా | మెట్ట | 0-10 | కళావతి భర్త : తిరుపతి రెడ్డి | |
| 8 | 84 | పట్టా | మెట్ట | 0-10 | వరలక్ష్మి భర్త : లక్ష్మారెడ్డి | |
| 9 | 84 | పట్టా | మెట్ట | 0-29 | సరోజమ్మ భర్త : అంతిరెడ్డి | |
| 10 | 83 | ప్రభుత్వం | పడావ్ | 0-16 | ప్రభుత్వ భూమి | లేవు |
| 11 | 44 | పట్టా | మెట్ట | 0-11 | చిన్నయ్య తండ్రి : నాగయ్య | బోర్ కిందసాగు |
| 12 | 44 | పట్టా | మెట్ట | 0-11 | రామచంద్రయ్య తండ్రి : నాగయ్య | |
| 13 | 44 | పట్టా | మెట్ట | 0-11 | బలనగయ్య తండ్రి : నాగయ్య | |
| 14 | 44 | పట్టా | మెట్ట | 0-11 | బాలయ్య తండ్రి : నాగయ్య | |
| 15 | 44 | పట్టా | మెట్ట | 0-08 | గంషి భర్త : బాలూ | |
| 16 | 44 | పట్టా | మెట్ట | 0-07½ | రమేష్ తండ్రి : నాగన్న | |
| 17 | 44 | పట్టా | మెట్ట | 0-07½ | జ్యోష్నవి తండ్రి : శ్రీశైలం | |
| 18 | 45 | పట్టా | మెట్ట | 0-18 | కేశయ్య తండ్రి : నాగయ్య | బోర్+పైప్ లైన్ (1బోర్+ పైప్‌లైన్) |
| 19 | 45 | పట్టా | మెట్ట | 0-12½ | రాములు తండ్రి : రామచంద్రయ్య | |
| 20 | 45 | పట్టా | మెట్ట | 0-12½ | మణెమ్మ భర్త: బాలయ్య | |
| 21 | 48 | పట్టా | మెట్ట | 0-06 | నాగమల్లయ్య తండ్రి: ఈదన్న | బోర్+పైప్ లైన్ |
| 22 | 48 | పట్టా | మెట్ట | 0-06 | బాల నాగన్న తండ్రి : ఈదన్న | |
| 23 | 48 | పట్టా | మెట్ట | 0-06 | బాలయ్య తండ్రి : ఈదన్న | |
| 24 | 47 | పట్టా | మెట్ట | 0-12 | నాగమల్లయ్య తండ్రి : ఈదన్న | బోర్+పైప్ లైన్ |
| 25 | 47 | పట్టా | మెట్ట | 0-12 | బాల నాగన్న తండ్రి : ఈదన్న | |
| 26 | 47 | పట్టా | మెట్ట | 0-12 | బాలయ్య తండ్రి : ఈదన్న | |
| 27 | 59 | ప్రభుత్వం | పడావ్ | 0-26 | ప్రభుత్వ భూమి | లేవు |
| | | | మొత్తం | 8-20 | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013 క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

భూసేకరణ చట్టం 30/2013 సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 50 (జి.ఏ & ఎల్.ఎ) రెవిన్యూ శాఖ తెలంగాణ రాష్ట్రము తేది: 9-12-2014 ప్రకారం ఇండ్లు మరియు భూసేకరణ వలన నిర్వాసితులు కాబడిన కుటుంబాలకు పునరావాసము మరియు వారిని యథాస్థితికి తీసుకురావడానికి వారికి లబ్ది చేకూర్చడం జరుగుతుంది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టుకు నిర్మాణములకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ భీమా ప్రాజెక్ట్, ఆర్.ఎల్.ఐ.ఎస్.పి.-2 పెబ్బేర్ Hq.at I.D.O.C Building వనపర్తి గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, (భూ.సే), ఆర్.ఎల్.ఐ.ఎస్.పి. యూనిట్-2, పెబ్బేరు
సం/-అదనపు కలెక్టర్, వనపర్తి
సం/-జిల్లా కలెక్టర్ వనపర్తి

DIPR RO.NO: 232/LA/PP/Advt/Pub/2024-25

వార్త

నేర్చుకున్న దాంట్లో ఒక గ్రాము ఆచరణలో పెట్టేందుకు పది గ్రాముల ఇంగిత జ్ఞానం అవసరం.

-ఆల్బర్ట్ కామూ

# మాటల్లోనే మహిళా భద్రత!

భారతదేశం సంస్కృతీ సంప్రదాయాలకు పుట్టినిల్లు అని పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజ్యనీయులైన మహిళల రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మహిళా భద్రత విషయంలో విఫలమవుతున్నామేమోననిపిస్తున్నది. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నా చట్టాలు కానీ, ఏ అధికారులు కానీ తమ ఏమీ చేయలేరనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగే కొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ప్రేమించలేదనే నెపంతో యువతులను గొంతుకోసి చంపే సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. పోలీసులు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నా ఈ సంఘటనలు రానురాను పెరిగిపోతున్నాయి. ఇక చిన్నారులపై అత్యాచారాలు, హత్యలకు అంతే లేకుండాపోతున్నది. గత నెలలో కోల్‌కత్తా మెడికల్ కాలేజీలో పీజీ ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటన దేశవ్యాప్తంగా కలవరం సృష్టించింది. వేలాదిమంది విద్యార్థులు,వైద్యులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. రోజుల తరబడి అత్యవసర సేవలు తప్ప మిగిలిన సేవలన్నీ నిలిచిపోవడంతో రోగులు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఎట్టకేలకు నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని కేంద్ర పెద్దలు హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా విరమించారు. మరొక పక్క ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐ ఆ కాలేజి ప్రిన్సిపాల్‌ను అరెస్టు చేసింది. ఇంకొక పక్క ఆ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆయనను సస్పెండ్ చేసింది. ఇదంతా ఒక ఎత్తు అయితే మహిళలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు నడుం కట్టిన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇలాంటి నేరాలకు పాల్పడితే ఏకంగా మరణశిక్ష విధించే విధంగా రూపొందించిన చట్టానికి ఆ రాష్ట్ర శాసన సభ మంగళవారం ఏకగ్రీవంగా ఆమోద ముద్రవేసింది. అపరాజిత మహిళ, బాలల (పశ్చిమ బెంగాల్ చట్టాలసవరణ)బిల్లు-2024ను రాష్ట్రన్యాయ శాఖామంత్రి శాసనసభలో ప్రవేశపెట్టారు. మహిళలపై అత్యాచారానికి పాల్పడి వారి మరణానికి లేదా, జీవచ్ఛవంలా మారడానికి కారణమైన దోషులకు మరణశిక్ష లేదా పెరోల్‌కు వీల్లేకుండా యావజీవ కారాగార శిక్ష విధించేలా అపరాజిత బిల్లులో రూపొందించారు. అలాగే మహిళలపై నేరాల కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తిచేసి సత్వరమే తీర్పు వచ్చేలా బిల్లులో నిబంధనను రూపొందించారు. గతంలో కూడా చట్టాలు ఎన్నో వచ్చాయి. నిర్భయ చట్టంతో ఈ నేరాలు తగ్గుముఖం పడతాయని ఆశించారు. తగ్గడం అటుంచి ఆ తర్వాత కూడా పెరిగిపోతున్నాయి.

ఇక్కడా, అక్కడా అని కాదు దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లో కూడా వీటికి అంతేలేకుండాపోతున్నది. మొన్న ఆరేళ్ల చిన్నారిపై ఒక కామాంధుడు పాశవికంగా అత్యాచారం జరిపి హత్య చేసిన సంఘటన కలవరం కలిగిస్తుంది. ఒక రేకుల షెడ్డు కింద తల్లిపక్కన నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను ఈ కామాంధుడు అర్థరాత్రి ఎత్తుకెళ్లాడు. మెలుకువ వచ్చి చూసేసరికి పక్కన ఉండాల్సిన పెద్దకుమార్తె కన్పించకపోవడంతో చుట్టుపక్కల వారిని నిద్రలేపి సమాచారం ఇచ్చింది. సిసికెమెరాల్లో ఫుటేజిని పరిశీలించడంతో ఆ చిన్నారిని ఒక వ్యక్తి ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. మరుసటి రోజు ఉదయం ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న పొదల్లో చిన్నారి విగత జీవిగా కన్పించింది. నిందితుడు ఆమెను శారీరకంగా హింసించిన ఆనవాళ్లు గుర్తించారు. కాళ్లు చేతులు విరిచినట్లు పాలిపోయి ఉన్నాయి. రక్తపు మడుగులో విగతజీవిగా కన్పించిన బిడ్డను చూసి తల్లిదండ్రులు విలవిల్లాడారు. అయితే నిందితుడు చిన్నారిని భుజంపై ఎత్తుకెళ్లిన దృశ్యాలను గుర్తించిన పోలీసులు వాటి ఆధారంగా బీహార్‌కు చెందిన యువకుడిని అరెస్టు చేశారు. అఘాయిత్యానికి పాల్పడిన ఆ రాక్షసుడు గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. నేరాన్ని అంగీకరించడంతో అరెస్టు చేసి జైలుకు పంపారు. ఇలాంటి సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా తరచుగా జరుగుతున్నాయి. మొన్న తెలంగాణాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన పోలీసు స్టేషన్లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మహిళను రివాల్వర్‌తో బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో విచారణ అనంతరం ఆయనను అరెస్టుచేశారు. ఆ తరువాత ఉద్యోగం నుండి తొలగించారు. అంతకుముందు విజయవాడలో నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణ సంఘటన జరిగింది. మానసిక వికలాంగులైన ఒక యువతిని ఇరుకుగదిలో బంధించి దాదాపు ముప్పైగంటలకు పైగా ముగ్గురు కిరాతకులు అత్యాచారం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒంటరిగావెళ్లుతున్న ఆదివాసి మహిళపై లైంగిక దాడికి యత్నించినప్పుడు ఆమె ప్రతిఘటించడంతో తీవ్రంగా గాయపరిచి చనిపోయిందని భావించి పరారయ్యాడు. అది ప్రమాదవశాత్తు చనిపోయి ఉంటుందని పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కానీ ఆమె స్పృహకు రావడంతో జరిగిన సంగతి చెప్పడంతో పోలీసులు కేసు నమోదుచేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు నిరాటంకంగానే జరుగుతున్నాయి. చట్టాలన్నా అది అమలు చేసే అధికారులన్నా భయభక్తులు లేకుండాపోతున్నాయి. బెంగాల్ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం ఆహ్వానించ తగిందే. కానీ ఏమేరకు అమలౌతుందోననేది అనుమానమే. చట్టాలు తెచ్చి చేతులు దులుపుకొంటే లక్ష్యాన్ని సాధించలేమనే విషయం ఎన్నోసార్లు రుజువు అవుతూనే ఉంది.

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.



జాన్సన్

నిజాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. అప్పుడు అబద్ధాలను ఆశ్రయించాల్సిన అవసరమే ఉండదు.



జి. ఇలియట్

## ప్రజావాక్కు



### రాజకీయం చేయవద్దు

**తెలుగు** రాష్ట్రాలలో వరదలు సృష్టించిన బీభత్సం ఊహకుఅందనిది. ప్రకృతి ప్రకోపానికి ప్రజలు విలవిలాడిపోయారు. ఇలాంటి ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు శరణార్థులను ఆదుకొని, వారికి తగిన సహాయం చేయాలి. అంతేకాని ఈ సమయంలో రాజకీయం చేయడం తగదు. నేడు కొందరు ప్రకృతి విపత్తును కూడా రాజకీయానికి వాడుకుంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు. కోట్లాది రూపాయాలను వెనకేసుకున్న వీళ్ల ఒక్క రూపాయి కూడా బాధితులకు సహాయం చేయడానికి వీరి మనసు అంగీకరించదు. వీరి పని ఎంతసేపూ ఎదుటివారిని విమర్శించడమే. చేతనైతే సహాయం చేయండి. మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడండి. అంతేకాని నోటికొచ్చింది వాగుతూ వరద సహాయ చర్యలకు ఆటంకం కలిగించవద్దని ప్రజలు వేడుకుంటున్నారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### మహిళలను గౌరవించండి

**కెటిఆర్** మహిళలను కించపరుస్తూ మాట్లాడారనే విషయంపై రెండు పార్టీల మధ్య పెద్ద యుద్ధం జరిగింది. ఒకర్నొకరు తిట్టుకున్నారు, కొట్టుకున్నారు. చివరికి పరిస్థితి కెటిఆర్ క్షమాపణలు చెప్పేదాకా వెళ్లింది. క్షమాపణలు చెప్పడానికి వెళ్లిన చోట కూడా ఇరుపార్టీల వారు గొడవ పడ్డారు. విమర్శించుకున్నారు. దాడు లు చేసుకున్నారు. నోటిదురుసుతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడడం తరువాతక్షమాపణలు చెప్పడమెందుకు ఇదంతా. మనిషి హుందాగా కనిపించడంకాదు. ప్రవర్తన హుందాగా ఉండాలి.

-మిథునం, హైదరాబాద్

### దేశానికే గర్వకారణం

**మనదేశం** పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో కొంత నిరాశపరిచింది. కానీ ఇప్పుడు తాజాగా పారా ఒలింపిక్స్‌లో క్రీడలు ఉత్సాహానిచ్చేవిగా ఉన్నాయి. ముఖ్యంగా క్రీడాకారులు ఎంతో శ్రమించి దేశానికి బంగారు పతకం సాధించారు. ఇది దేశానికే గర్వకారణం. దివ్యాంగులైన మనోబలంతో పట్టుదలతో విజయాన్ని సాధించారు. ఇది ముమ్మాటికీ అద్భుతం. వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రతిఫలంగౌరవంఇవ్వాలి. వీరికి ఘనస్వాగతం పలకాలి. వీరిని చూసి మరికొందరు స్ఫూర్తిని క్రీడలలో రాణించాలి.

-శ్రేష్టి శేషగిరి, సికింద్రాబాద్

### చెత్త కుప్పలతో జనానికి తిప్పలు

**వర్షాలు** మరోవైపు పారిశుధ్య నిర్వహణలో లోపాలు వెరసి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. రోడ్లపక్కన ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి. కొద్ది మంది మాత్రమే ఇళ్లలో చెత్త డబ్బాలు వాడుతున్నారు. ఎక్కువ మంది ఇళ్లలోని తడి, పొడి చెత్తను తీసుకొచ్చి రోడ్లపై, మురుగు కాలువలలో పడేస్తున్నారు. పలుప్రాంతాల్లో చెత్తను సేకరించే వాహనాలు నిత్యం రాకపోవడంతో వీధుల్లో చెత్త పేరుకుపోతుంది. వర్షాలు కురుస్తుండడంతో వ్యర్థాలు కుళ్లి దుర్వాసన వ్యాప్తి చెందడమేకాక, దోమలు పెరిగి జ్వరాలు వస్తున్నాయి. ఇంటింటా ప్రతిరోజూ చెత్త సేకరణ జరగాలి. అలాగే చెత్త పారవేయడంపై ప్రజారోగ్య అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బాధితులను ఆదుకోండి

**కష్టాలు** రవాలని ఎవరూకోరుకోరు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు 2019కి ముందు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విశాఖపట్నం హుదూద్ తుఫాన్ సమయంలో విశాఖపట్నం పునర్నిర్మాణానికి ఆయన అనుసరించిన తీరు ప్రశంసనీయం. ఇప్పుడు బెజవాడ నగరం వరదలకు గురి అవుతున్న ఈ సమయంలో కూడా ఆయన ప్రజల పట్ల తీసుకొన్న బాధ్యత అద్వితీయం. ఇదే విధంగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కూడా బాధ్యత తీసుకుని ఉంటే చాలా బాగుండేది. ఈ రోజు విజయవాడని అతలాకుతలం చేస్తున్న బుడమేరు బాధితుల కోసం సహాయ శిబిరాలు నెలకొల్పాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### దుష్ట రాజకీయాలు

**పశ్చిమ** బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆ రాష్ట్రంలో ఏదో ఒక ఘటన జరగటం దాన్నో సాకుగా చేసుకుని అధికార ప్రతిపక్ష నాయకులు పరస్పరం విమర్శించుకోవటం, కార్యకర్తలు వీధి రౌడీల్ల ప్రవర్తించడం, ఒకరిపై ఒకరు భౌతికదాడులు చేసుకుని గాయపడటం, మరణించడం జరుగుతోంది. రెండుపార్టీలమధ్య జరుగుతున్న యుద్ధంలో రాష్ట్రం అతలాకుతలం అవుతోంది. అక్కడ జరుగుతున్న హింస, అరాచకాలతో ప్రజలు భయభ్రాంతులవుతున్నారు. ముఖ్య మంత్రి మమతా బెనర్జీకి ఢిల్లీలో ఉండే బిజెపికి చెందిన అగ్రనాయకులకి పొసగకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ఇప్పటికైనా రెండుపార్టీల నాయకులు వైషమ్యాలకు స్వస్తి పలకాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# గురువు బోధనలే జ్ఞాన విత్తనాలు

**ఆచార్యులకు విలువ నివ్వని సంఘం ప్రాణం లేని దేహం లాంటిది సుమా. సమర్థుడైన గురువు లభిస్తేనే శిష్యుని జీవితానికి సార్థకత యోగ్యుడైన శిష్యుడు లభించకపోతే గురువందించే విద్యకు ప్రకాశం ఉండదు. ఎన్నో అవరోధాలు ఎదురైనా గాడి తప్పుతున్న సమాజాన్ని గాడిలో పెడుతూ, సమాజంలో నైతిక విలువలు పెంపొందించే క్రతువులో 'చెట్టు ఎండలో మాడి చల్లటి నీడను మనిషికి ప్రాణవాయువు ఇస్తున్నట్లే గురువు తన ప్రయాణం కొనసాగించాల్సిందే. ఆ ప్రయాణంలో గురువు గౌరవాన్ని పెంచడం కోసం ప్రభుత్వాలు, విద్యార్థులు సమాజం చేయూత ఇచ్చినప్పుడే గురుపూజోత్సవానికి సార్థకత.**



మేకిరి దామోదర్

ప్రపంచాన్ని నాగరికతవైపు నడిపించే సాధనం 'చదువు'ఒక్కటే. ఈ చదువును బోధించే 'గురువు' సమర్థుడైన వాడై ప్రశ్నకు ప్రాధాన్యత నిస్తూ విద్యార్థులను పురిగొలిపితే విద్యార్థుల్లో జ్ఞానార్జన, శాస్త్రీయ వైఖరి, సామాజిక స్పృహ పెరుగుతుంది. చదువు సక్రమంగా అబ్బాలంటేప్రశ్నించడం, పరిశోధించడం ఫలితాలకై, పరిష్కారాలకై పరితపించడం ఒక్కటే మార్గం. ప్రశ్నలు ప్రతిఒక్కరిలో స్ఫూర్తిని రగిలిస్తాయి. నిష్ఠూరంగా ఉన్నా నిజాలు బయటపడి చైతన్యబాట పట్టిస్తాయి. నాటి నుండి నేటి వరకు అభివృద్ధి శిఖరాన్నంటిన నేటి టెక్నాలజీల జ్ఞానానికి నిలువెత్తు సాక్ష్యం ప్రశ్నించే తత్వాన్ని నేర్పిన గురువులదే. పూల కడుపున తేనె పోసెనెవ్వడో దాన్ని తీయు నేర్పు తుమ్మెదకు లభించినట్లే విద్యార్థికి జ్ఞానాన్ని నూరిపోసి, సృజనాత్మకత అనే తేనియను తీయు నేర్పు గురువుకు మాత్రమే దక్కింది. తల్లిదండ్రులు జన్మనిస్తే దానికి సార్థకత చేకూర్చేది గురువులు. విద్యార్థుల్లోని అజ్ఞానం అనే చీకట్లను పారదోలి విజ్ఞానం నింపి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దుతారు. అంతేకాదు తాను నిత్య విద్యార్థై బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ నువ్వు ఎవరివో నీకు తెలియచేస్తూ నిఖార్సైన పౌరునిగా ఎదగడానికి నిస్వార్థంగా దోహదపడతారు. సమాజ జీవనానికి చుక్కాని వంటివారు, విశ్వ సౌభాగ్యానికి పట్టుకొమ్మలు విద్యార్థులు, గురువులే. అందుకేఆచార్యులకు అత్యున్నత స్థానం కల్పించారు పెద్దలు, సమాజం. సమాజంలో అతి కష్టమైన పని పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం. ఇది సాధిస్తేనే ఉత్తమ సమాజం ఏర్పడుతుంది. అది గురుతర బాధ్యత మోస్తున్న గురువులకే సాధ్యం. అలా గురువు స్థానానికే వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5న ఆనాటి అవిభక్త మద్రాస్ రాష్ట్రంలో జన్మించారు. ఆయన ఉత్తమ ఉపాధ్యాయుడిగా, గొప్ప రచయితగా, తత్వవేత్తగా, ఆదర్శమూర్తిగా, మంచి నాయకుడిగా, భారత ఉపరాష్ట్రపతిగా, చివరగా భారతదేశ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయనకు అందని శిఖరం అంటూలేదు. విద్యావేత్తగా అందరి ప్రశంసలు అందుకున్నారు. భారత ప్రభుత్వం 'భారతరత్న' బిరుదుతో సత్కరించింది. అందుకే ఆయన జన్మదినాన్ని 'గురు పూజోత్సవం'గా జరుపుకుంటున్నాం. విద్యార్థుల్లో నిద్రాణమై ఉన్న శక్తులను మేల్కొలిపి జ్ఞానం, ఆనందాన్ని, మంచి భవిష్యత్తును నింపేది గురువులే. ప్రతి మనిషిలో నిక్షిప్తమై ఉన్న విశ్వజనీన భావాలను వెలికి తీసే విద్యను అందించే మంచి గురువులు తమ విద్యార్థుల విజయాల్లో చిరంజీవులై ఉంటారు. ఇలా వర్తమానం అనే అపురూప బహుమానాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలి గురువులు, శిష్యులు. గురుశిష్యుల మధ్య పట్టరాని ఆనందం, అపారమైన ప్రేమ కలగలిపిన బోధన సాగినప్పుడే 'సృజనాత్మకత' పురివిప్పుకుంటుంది. అనేక వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలకు దారులుపడతాయి. పుష్పం నుంచి పరిమళాన్ని వేరు చేసి చూడలేం. అలాగే గురుశిష్య సంబంధం కూడా. గురువు మంచి మాటలు నేలపై పడిన విత్తనాలు లాంటివి. సమాజ ఎదుగుదలకు, చైతన్యానికి, మార్పుకు నాంది పలుకుతాయి.




ఆ మాటలు మకరందంలా ఉండాలి. అవి మనసును తట్టి విద్యార్థిని మహోన్నతుడిని చేస్తాయి. మెప్పించేవిగానో, నొప్పించేవిగానో కాకుండా మంచి వైజ్ఞానిక దృక్పథంతో మార్పును తెచ్చేవిగా, బుద్ధిని వికసింపచేసేవిగా ఉండాలి. బోధించే గురువు ఆర్తిని, ఆవేదనను మెదడుకు ఎక్కించుకోవాలి. నిష్టతో వినేశక్తిని కలిగి ఉండాలి. శిష్యుల మాటల తీరు శోధనాత్మకంగా, అభ్యుదయం, అధ్యయనం, సామాజిక స్పృహ కలిగి ఉంటే గురువులకు ప్రతిష్ట పెరుగుతుంది. గురువు చదువుతోపాటు స్ఫూర్తిని రగల్చి బోధించిన దాన్ని నేర్చుకునే, ఆచరించే సంస్కారం శిష్యులకు అలవర్చాలి. ఆధునిక రాజకీయాల్లో విద్యారంగంపై శ్రద్ధ లోపించడంతో పాటు, ప్రజల భాగస్వామ్యం పేరుతో రాజకీయాలు చొరబడటమే విలువల పతనానికి ముఖ్య కారణం. నేడు మద్యం పాలసీపై ఉన్న శ్రద్ధ, ప్రాధాన్యత విద్యారంగంపై, పాఠశాలల నిర్వహణ మీద లేకపోవడం చాలా దురదృష్టకరం. ఒకప్పుడు గురువే సర్వాధికారి. ఆ వృత్తిని అందరూ గౌరవించేవారు. ఇప్పుడు అధికారుల, రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మగా, గుమస్తాగా చూస్తున్నారు. విద్యలో విఫల ప్రయోగాలతో విద్య నుండి గురువులను దూరంచేసి, విద్యను అంగడి సరుకును చేసి ఉచిత నిర్బంధ విద్య నుండి పాలకులు క్రమంగా తప్పుకుంటూ గురువును బలిపీఠం మీద కూర్చోబెట్టినారు. అయినా కాలం ఏదైనా పాలన ఎవరిదైనా సమాజ హితాన్ని కోరుకుంటాడు గురువు. కోట్లాది తల్లిదండ్రులు అల్లారు ముద్దుగా పెంచుకున్న వారి పిల్లల్ని మన చేతిలో ఉంచారని, అంతకన్నా ఆప్యాయంగా అక్కున చేర్చుకొని భిన్న వాతావరణంలో పెరిగిన పిల్లలను విశాల హృదయులుగా మారుస్తాడు. తన ఇంట్లో బాగా లేకపోయినా, ఒంట్లో బాగా లేకపోయినా పిల్లల్ని కంటికి రెప్పలా చూసుకుంటూ అధికారుల కోపాన్ని, తల్లిదండ్రుల తాపాలను తట్టుకుంటూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా పని చేస్తున్నారు. భూదేవిలా అన్నీ భరించి సమాజంలో విలువల కోసం పరితపిస్తున్నారు. పూర్వం గురువు కోసం వెతికేవారు. నేడు మంచి విద్యార్థులు లభించడం కష్టంగా మారింది. విద్యాలయాల్లో విద్యార్థులకు మానవతా విలువలుబోధించినప్పటికీ, కొన్ని కారణాలతో వారిలో క్రమశిక్షణ, భయభక్తులు శ్రద్ధాసక్తులు తగ్గిపోయి వ్యసనాలకు బానిసలై సమాజం గాడి తప్పుతుంది. విద్యార్థుల దశలో గురు బోధనలు విస్మరించి ఆ తర్వాత భగవంతుని నమ్ముకోవడం అంటే? చెంబులో ఉన్న నీళ్లను పారబోసి వర్షం నీళ్ల కోసం ఆరాటపడడం లాంటిదే. గురువు బోధనను శ్రద్ధతో అనుసరించి, ఆచరించేవాడే ఉన్నత స్థితికి చేరుకుంటాడు. అలా కాదని పెడచెవిన పెట్టి ఆయనపట్ల బోధన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు విద్యార్థి దశ దాటిన తర్వాత బాధపడతారు. గురువుకు బడితోనే బంధం సుగుణాలే ధనం, పాఠమే ప్రాణం. జ్ఞానానికి జన్మనిచ్చే ప్రసూతి గదే తరగతి గది. అజ్ఞానాన్ని దహనం చేస్తూ, జాతి భవితను నిర్మించే కర్మాగారం బడైతే, గురువులు అందులో కార్మికులు. సరైన నిర్ణయాలు తీసుకునే న్యాయస్థానం తరగతి గదే. ప్రశ్నలకు నిలయం. జవాబుల ఖజాన గురువే. ఆచార్యులకు విలువ నివ్వని సంఘం ప్రాణం లేని దేహం లాంటిది సుమా. సమర్థుడైన గురువు లభిస్తేనే శిష్యుని జీవితానికి సార్థకత యోగ్యుడైన శిష్యుడు లభించకపోతే గురువందించే విద్యకు ప్రకాశం ఉండదు. ఎన్నో అవరోధాలు ఎదురైనా గాడి తప్పుతున్న సమాజాన్ని గాడిలో పెడుతూ, సమాజంలో నైతిక విలువలు పెంపొందించే క్రతువులో 'చెట్టు ఎండలో మాడి చల్లటి నీడను మనిషికి ప్రాణవాయువు ఇస్తున్నట్లే గురువు తన ప్రయాణం కొనసాగించాల్సిందే. ఆ ప్రయాణంలోగురువు గౌరవాన్ని పెంచడంకోసం ప్రభుత్వాలు, విద్యార్థులుసమాజం చేయూత ఇచ్చినప్పుడే గురుపూజోత్సవానికి సార్థకత. ●

# రైతన్నకు కన్నీళ్లు మిగిల్చిన వాన

మోటె చిరంజీవి

గత కొన్ని రోజుల నుండి వర్షాలు, వడగళ్ల వానలు, ఈదురుగాలులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని రైతాంగానికి తీరని నష్టాలను మిగిల్చాయి. తెలంగాణలో కురుస్తున్న భారీవర్షాలతో సుమారు 18 జిల్లాలకు చెందిన అనేక గ్రామాల్లో కొన్నిలక్షల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింది. అత్యధికంగా వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, అత్యల్పంగా కందులు, సోయా,పెసర, మినుములు, కూరగాయలు తదితర పంటలకు నష్టం వాటిల్లింది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఆహారధాన్యాలు, ఉద్యానవన పంటలపైన కూడా తీవ్రప్రభావం చూపాయి. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలో ఎక్కువశాతం పంటలు దెబ్బతిన్నాయి. ములుగు, వనపర్తి, నాగర్ కర్నూల్ తదితర జిల్లాల్లో నష్టం జరిగింది. ఒక ఖమ్మం జిల్లాలోనే సుమారు నాలుగు లక్షల ఎకరాల్లో పంట నీట మునిగినట్టు తెలుస్తుంది. వానాకాలం సీజన్ ప్రారంభమై మూడు నెలలైంది. పత్తి కోత దశలో ఉండగా, పెసర చేన్లు చాలావరకు చివరి దశలో ఉన్నాయి. వరి పొలాలు ఇంకా ప్రాథమిక దశలో ఉన్నాయి. మున్నేరు వాగు పరిసర ప్రాంతాల్లో వేసిన పంటలు వరి నాట్లు నీట మునిగాయి. సూర్యాపేట జిల్లా మిర్యాలగూడ, అడవిదేవుల పల్లి, నిడమనూరు, దామరచర్ల, డిండి, వేములపల్లి, కేతేపల్లి, తిరుమలగిరి,సాగర్ త్రిపురారం, నకిరేకల్, పెద్దాపూర అడ్డగూడురు,తుంగతుర్తి మండలాల్లో పంటలు తీవ్ర ప్రభావితం అయ్యాయి. ఖమ్మం జిల్లాలో ఎర్రుపాలెం, ములుగుమాడు,నరసింహపురం, మధిర, వంగవీడులో అధిక పంటలన్నీ నీటమునిగి చాలా పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. వివిధ దశల్లో ఉన్న పంటలన్నీ నీట మునిగాయి. వరద ధాటికి మొక్కలన్నీ కొట్టుకపోయి పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. దీంతో పెట్టిన పెట్టుబడి, చేసిన కష్టం వానపాలైందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల



ఎకరాల్లో పంటలు నీట మునిగినట్టు వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనాకు వచ్చింది. దాదాపు వెయ్యికోట్ల వరకు పంట నష్టం జరిగినట్లు తెలుస్తుంది. ప్రాథమిక అంచనా ప్రకారం ఖమ్మం, మహబూబ్‌బాద్, సూర్యాపేట,నల్గొండ, ములుగు, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెంపై తీవ్ర ప్రభావం పడింది. ఒక ఖమ్మం జిల్లాలోనే 4.08 లక్షల ఎకరాల్లో పంట నీట మునిగింది. మహబూబాబాద్ జిల్లాలో 25వేల ఎకరాల్లో పంట నీట మునిగినట్లు అంచనా వేశారు. 15వేల ఎకరాల్లో వరి 4,867 ఎకరాల్లో పత్తి 1940 ఎకరాల్లో, మొక్కజొన్న 1756 ఎకరాల్లో ఇతర పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని వరి పొలాలు చాలావరకు నీటమునిగాయి. మిర్చిపంట కూడా దెబ్బతిన్నది. మున్నేరు వాగు ఉప్పొంగడంతో పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. సూర్యాపేట జిల్లాలో సాగైన 3.32 లక్షలఎకరాల్లో పంటల్లో చాలావరకు నీటమునిగాయి. వర్షాలు తగ్గితే తప్ప నిజంగా ఎంతవరకు పంట నష్టం జరిగిందనేది చెప్పలేం. ఇవే కాకుండా గత కొన్నిరోజులుగా ఇతర జిల్లాల్లో అనగా హనుమకొండ, భూపాలపల్లి, జనగామ,కరీంనగర్,పెద్దపల్లి,ఆదిలాబాద్, జగిత్యాల, నల్గొండ, భువనగిరి, నిజామాబాద్ జిల్లాల్లో కూడా భారీ వర్షపాతం నమోదైంది. ఆయా జిల్లాల్లో కూడా రైతులకు పంట నష్టం జరిగింది. వాటిని కూడా వ్యాసాయశాఖ అధికారులు అంచనా వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలతో దాదాపు 25లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టుగా వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వానలు కొనసాగుతూ ఉండడంతో నష్టం పెరిగే అవకాశం ఉందన్న అభిప్రాయం కూడా వస్తుంది. వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక నివేదికలప్రకారం దాదాపు 12నుండి 15లక్షల ఎకరాల పత్తి, 10లక్షల ఎకరాల్లో వరి, మూడు లక్షలఎకరాల్లో మొక్కజొన్నతోపాటు ఇతర పంటలు దెబ్బతిన్నట్టుగా అధికారులు లెక్కలు వేస్తున్నారు. రైతులు పెంచుకునే పశువులు, గేదెలు,మేకలు, గొర్రెలను ఈ భారీ వర్షాలతో నష్టపోవాల్సివచ్చింది. కొన్ని నీటిలో మునిగి కొట్టుకుపోగా, కొన్ని మృతిచెందాయి. ఇలాకూడా రైతులు నష్టపోయారు. ప్రభుత్వం పంట నష్టంకింద ఎకరాకు రూ.పదివేలు ప్రకటించింది. కానీఅదిసరిపోదు రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా భారీవర్షాలు రైతన్నకు కన్నీళ్లే మిగిల్చాయి. ●

# కాలుష్యం పెంచుతున్న విగ్రహాల 'కలర్స్'!

బి.మధుపాళి

చూడడానికి ఆకర్షణీయంగా, తయారు చేయడానికి అనుకూలంగా, చవకగా ఉండడంతో భక్తుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండడం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్'తో చేయబడిన వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలు వీధివీధిన, వాడ వాడన వెలుస్తున్నాయి. పిఓపితో చేయబడిన అతి భారీ గణేష విగ్రహాల నుంచి చిట్టి వినాయక మూర్తుల వరకు కోట్ల, లక్షల వినాయక విగ్రహాలను ప్రతియేటా భక్తులు పూజకు వాడడం అనాదిగా జరుగుతుంది. పిఓపి విగ్రహాల తయారీలో వాడే ప్రధాన రసాయన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నుంచి విగ్రహాన్ని ఆకర్షణీయంగా మార్చడంలో వాడే వివిధ ప్రమాదకర రంగుల వరకు ప్రతి ఒక్కటి నిమజ్జనం తరువాత తీవ్ర జల కాలుష్యానికి కారణం అవుతున్నాయి. మట్టి వినాయకులను తయారు చేయడానికి చాలా సమయం పడుతుందని, ఖరీదు కూడా ఎక్కువగా ఉండడంతో అమ్మకాలు తక్కువగా ఉంటున్నాయి. పిఓపి విగ్రహాలను తయారు చేయడం సులభం, ఖరీదు తక్కువ, ఆకర్షణీయంగా ఉండడంతో అమ్మకాలు పెరుగుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వినాయక చవితి పర్వదిన వేళల్లో జరుగుతున్న గాలి, జల,శబ్ధ, ఘన వ్యర్థాల కాలుష్యం పట్ల అవగాహన కలిగి ఉండడం, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఆచరణలో పెట్టడం సత్వరమే జరిగేలా అందరం అడుగులు వేయాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రసాయననామం కాల్షియం సల్ఫేట్ హెమీహైడ్రేట్. గణనాయకున్ని 9 రోజులు పూజించిన పిదట అట్టహాసంగా ఊరేగింపులతో, భక్తిపూర్వక నృత్యాలతో సమీప చెరువు, సరస్సులు, నదులు, కాలువలు, సాగరాల్లో నిమజ్జనం చేయడంతో వినాయకచవితి పర్వదిన గడియలు ముగుస్తాయి. నీటిలోకి చేరిన పిఓపి గణేష విగ్రహాలు ప్రమాదకర జలకాలుష్యానికి కారణం అవుతుండడం హెచ్చరికగా భావించాలి. నీటిలో చేరిన పిఓపి పూర్తిగా కరగడానికి పలుమాసాల సమయం పడుతుంది. విగ్రహ తయారీలో వాడిన పలు రసాయన రంగులు కూడా జలచారాలకు, ఈ నీటిని తాగే జీవులకు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయని తెలుసుకోవాలి. గణనాయకుడి తయారీలో వాడిన రంగుల్లో ప్రాణాంతక పాదరసం,సీసం, బేరియం, క్యాడ్మియం, నైట్రేట్స్, లాంటి విష లోహాలను వాడడంతో ఈ లోహాలు నిమజ్జన రూపంలో నీటిలోకి చేరుతాయి. పిఓపి విగ్రహాల నిమజ్జనంతో ఆ నీటిలో ఆమ్లగుణం, టోటల్ డిసాల్వ్‌డ్ సాలిడ్స్, మెర్క్యురీ, లెడ్ లాంటి హెవీ మెటల్స్ గాఢతలు పెరగడంతో జలచరాల ఉనికి ప్రమాదంలో పడడమే కాకుండా ఆ నీటిని తాగే ప్రజలు,జంతువులు, నీటిలోని మొక్కలు, వృక్ష సంపదల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారి జల వ్యవస్థలు ప్రమాదకరంగా మారుతున్నది. వీటికి తోడుగా పిఓపీ



విగ్రహాల తయారీలో వాడే థర్మోకోల్, ప్లాస్టిక్ లాంటివి కూడా జల పర్యావరణ విచ్చిన్నానికి ఆజ్యం పోస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండలి నిషేధం విధించినప్పటికీ పిఓపీ విగ్రహాల తయారీ యంత్రాంగం దినదినం పెరుగుతూనే ఉన్నది. నిమజ్జన ఊరేగింపులో ఉపయోగించే డిజేసౌండ్స్ శబ్దాలుకూడా ప్రమాదకర స్థాయి55 డెసెబుల్స్ దాటుతూ శబ్ధకాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఈ శబ్ద కాలుష్యంతో ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు త్వరగా ప్రభావితం అవుతున్నారు. ఈనిమజ్జన ఊరేగింపుల్లో తక్కువస్థాయిలో సౌండ్స్ వాడుతూ భక్తి పూర్వక భజనలు, కీర్తనలు, నృత్యాలతో వినాయకుడిని వేడుకోవాలని పర్యావరణ హితవులు సూచిస్తున్నారు. ఊరేగింపుల వల్ల ప్రమాదకర సల్ఫర్ డై ఆక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులతో గాలి కాలుష్యం కూడా కలుగుతుందని గమనించాలి. వినాయక చవితి పర్వదినాల్లో భక్తులు సమర్పించుకునే పూలు, లోహ నగలు, పూజాద్రవ్యాలు, పండ్లు, కొబ్బరికాయలు, అగరువత్తులు,క్యాంఫర్ బిల్లలు, బట్టలు, ప్లాస్టిక్, థర్మోకోల్ లాంటి పదార్థాల తొలగింపులో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవడం సముచితంగా ఉంటుంది. పర్వదినాల తరువాత చెరువులను, కాలువలను శుద్ధిచేయడానికే కాకుండా వ్యర్థాలను తొలగించడానికి కూడా ప్రభుత్వాలు ప్రతియేటా కోట్ల రూపాయలను వెచ్చించడం చూస్తున్నాం. మట్టి వినాయకుల తయారీలో కొన్నివిత్తనాలను వాడడం ద్వారా నిమజ్జన అనంతరం మొక్కలుగా ఎదుగుతాయని గమనించాలి. విగ్రహాల తయారీలో వాడే ప్రతివస్తువులు తిరిగి వాడుకునే విధంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆవుపేడతోకూడా విగ్రహాలు తయారు చేసే ఆచారం కూడా కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. విగ్రహ తయారీలో వాడుకునే ప్రతి వస్తువు సహజంగా లభించేదిగా ఉండేలా చూసుకోవాలి. ప్రమాదకర పిఓపి విగ్రహాలకుబదులు పర్యావరణహిత మట్టి విగ్రహాలను మాత్రమే పూజలకు వినియోగించాలి. ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనంచేయడం సహ జమట్టితో మాత్రమే వినాయకుల తయారీని ప్రోత్సహించడం,పిఓపి విగ్రహాల తయారీని నియంత్రించడం లేదా క్రమంగా తగ్గించడం,గృహాల్లో పూజలకు వినియోగించి విగ్రహాలను బకెట్ నీటిలో నిమజ్జనం చేయడం ఉత్తమ మార్గంగా తోస్తున్నది. పంచలోహ, కాపర్, బ్రాస్ వినాయకులను బకెట్ నీటిలో నిమజ్జనంచేసి తిరిగిఅవే విగ్రహాలను వాడుకునే కుటుంబాలు కూడామనకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. పిఓపీ విగ్రహాలను వినియోగించిన వారు నిమజ్జనం చేయ కుండా తిరిగి వాడుకోవచ్చని కూడా సూచిస్తున్నారు. పూజలో వినియోగించిన పండ్లు, ప్రసాదాలు, మిఠాయిలు, కొబ్బరి వంటి పవిత్రతతో కూడిన ఆహార పదార్థాలకు భక్తులకు వితరణ చేయడంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి. పూలు, కాగితాలను రీసైక్లింగ్ చేయడం కూడా ఓఉత్తమ ఆలోచన అని గమనించాలి. నిమజ్జన ఊరేగింపులో 40డెసిబుల్స్ దాటకుండా మైకులను నియంత్రించాలి. జీవవిచ్ఛిన్నం కాని పదార్థాలను విగ్రహతయారీలో వాడకుండా నిషేధం విధించాలి. ఈ విషయాలపై అవగాహన పరచడానికి బాధ్యతగల పౌరులు,స్వచ్ఛంద సేవకులు, ఎన్‌జిఓలు, ప్రభుత్వశాఖలు, మత పెద్దలు తమతమ ఆలోచనలు జోడించాలి. భూమాత పర్యావరణ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే మన పండుగలను భక్తి పూర్వకంగా పరిమిత హద్దులను ఏర్పరచుకొని జీవ కోటి ఆయురారోగ్యాలకు పునాదులు వేయాలి. పర్యావరణ హిత మట్టి గణపతులను పూజిద్దాం. ఆకుపచ్చ ఆలోచ నలకు ఆజ్యం పోద్దాం. ●

# నేపాల్ కరెన్సీపై భారత్ భూభాగాల మ్యాప్‌లు!

## మరోసారి కయ్యానికి కాలు దువ్వుతున్న నేపాల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్‌తో భూవివాదాన్ని నేపాల్ సెంట్రల్ బ్యాంక్ మరింత రాజేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. లిపులేక్, కాలాపానీ, లింపియాదూర ప్రాంతాలను కాఠ్మండుకు చెందినవిగా చెప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. ఈ బ్యాంక్ ముద్రించే కరెన్సీ నోట్లపై భారత భూభాగాల మ్యాప్‌లను కూడా జతచేసింది. ఇందుకు సంబంధించి ప్రింటింగ్ ప్రక్రియ కూడా మొదలుపెట్టింది. ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ ప్రతినిధి దిల్‌రామ్ పోఖ్రాల్ ఈ విషయాన్ని వెల్లడించిన నేపాల్ ఖబర్ వెబ్‌సైట్ పేర్కొంది. ఈ సరికొత్త నోట్ల ముద్రణ ఆరు నెలల నుంచి ఏడాది లోపు పూర్తవుతుందని దిల్‌రామ్ పేర్కొన్నారు. నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్ నేతృత్వంలోని మంత్రివర్గం సరికొత్త మ్యాప్‌తో నోట్లను ముద్రించాలని మే 3వ తేదీన నిర్ణయించింది. లిపులేక్, కాలాపానీ, లింపియా దూరా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటు నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌లను విడుదల చేసింది.

నాటి కెపి శర్మ వోలి ప్రభుత్వం ఈ మేరకు తీర్మానం చేసింది. ఇందుకు నాటి పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. భారత్ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ ఆ దేశం అధికారిక పత్రాల్లో వాడే మ్యాప్‌లను సరికొత్త మ్యాప్‌లతో భర్తీ చేయడం మొదలుపెట్టింది. భారత్, నేపాల్ సరిహద్దుల్లో ఉన్న కాలాపానీతో పాటు లిపులేఖ్, లింపియాదురా ప్రాంతాలు రెండు దేశాల మధ్య వివాదంగా మారాయి. ఉత్తరాఖండ్‌లోని పితోర్‌గఢ్ నేపాల్‌లోని దర్చులా జిల్లాలకు సరిహద్దుగా ఉంది. మహాకాళి నది ఈ ప్రాంతం నుంచి ప్రవహిస్తోంది. 1816లో సుగౌలీ ఒప్పందం ప్రకారం ఈ నదిని నేపాల్ పశ్చిమ సరిహద్దు. ఇక్కడ కాలాపానీ వద్ద అనేక ఉపనదులు కలుస్తాయి. ఇది ట్రై జంక్షన్ వలె ఉంటుంది. నేపాల్, చైనా, భారత్ సరిహద్దులు ఇక్కడ కలుస్తాయి. దీంతో రక్షణపరంగా భారత్‌కు కీలకమైంది. భూటాన్‌లోని డోక్లాంకు ఎంతటి ప్రాధానం ఉందో కాలాపానీ కూడా అంతే ఉంది. కాలాపానీలోనే మహాకాళి నది పుడుతుంది. కాబట్టి పశ్చిమభాగం మొత్తం తమకు చెందినదని భారత్ వాదిస్తోంది. తూర్పు ప్రాంతమంతా నేపాల్ కిందకు వస్తోందని ఆ దేశం కొత్త వాదనకు తెరతీసింది.



రెజ్లర్లు వినేష్ ఫొగట్ పూనియాలు బుధవారం న్యూఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసిన దృశ్యం

# రాహుల్‌తో ఫొగట్, పూనియాల భేటీ

## కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగట్, భజరంగ్‌పూనియాలు ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీని కలవడం ఇపుడు హర్యానా రాజకీయాల్లోప్రకంపనలు సృష్టిస్తోంది, రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఉద్యమం నడిపినప్పటి నుంచి వీరిరువరికీ కాంగ్రెస్ మద్దతునిస్తూ వచ్చింది. అలాగే ఇటీవలి ఒలింపిక్స్‌లో వినేశ్ ఫొగట్‌కు ఎదురయిన చేదు అనుభవంపై కాంగ్రెస్ ఆమెకు పూర్తి మద్దతుతో నిలిచింది. ఇపుడు తాజాగా వీరిద్దరూ అక్బర్‌రోడ్డులోకి వేగంగా దూసుకువచ్చింది. అందులోఉన్న నాయకులు ఎవరన్నదానిపై పరుగులు పెట్టిన జర్నలిస్టులకు కొద్దిసేపటి తర్వాత రాహుల్‌తో వినేశ్; భజరంగ్‌లు దిగిన గ్రూప్‌ఫోటో దర్శన మిచ్చింది. హర్యానాలో మరికొద్దినెలల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీజాట్ ఓట్లను మరింతగా రాబట్టు కునేందుకువీలుగా ఈ ఒలింపిక్స్, ప్రపంచ బాక్సింగ్ విజేతలందరినీ లాగుతున్నట్లు తెలుస్తోంది. దీనికితోడు వారుసైతం ఆనాటి ఆందోళనలో తమకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీలోనే చేరాలని భావిస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతన్న క్రమంలో వీరిరువురూ బుధవారం రాహుల్ గాంధీని కలవడం తీవ్ర చర్చకు దారితీసింది. వీరికలయికతో ఇద్దరూ ఎన్నికల రాజకీయాల్లోకి రావాలన్న పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. వారిద్దరి రాకతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలంపెరుగుతుందని పార్టీ భావిస్తోంది. ముందునుంచి కూడా రెజ్లర్లు నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్‌పూర్తిస్థాయి మద్దతు తెలిపింది.

అలాగే 2024 ఒలింపిక్ క్రీడల్లో వినేశ్‌ఫొగట్‌ను దురదృష్టం వెంటాడిన తరుణంలోకూడా కాంగ్రెస్ మాజీసిఎం భూపిందర్ హూడా ఆమెకు రాజ్యసభ స్థానం ఇస్తామని ప్రకటించారు. అయితేఫొగట్ అప్పట్లో ఎలాంటి వ్యాఖ్యలుచేయ లేదు. ఎన్నికల్లో బిజెపి ఆమె సోదరి బబితా ఫొగట్‌ను దించినందుకు ప్రతిగా వినేశ్ రాజకీయాల్లోకి వస్తుందని అంచనా. ఏది ఎలా ఉన్నా హర్యానాలో ఈసారి అధికార పగ్గాలుచేపట్టేం దుకు కాంగ్రెస్ పార్టీ అన్ని సామాజికవర్గాలను సమన్వయంచేసుకుంటున్నది.

రాహుల్‌తో భేటీ అయిన తర్వాత భజరంగ్ పూనియా పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణు గోపాల్‌ను కూడా కలిసి చర్చలుజరపడం మరింతగా సంచలనం కలిగించింది. వీరిద్దరు పార్టీలో చేరి కాంగ్రెస్ అభ్యర్థులుగా హర్యానా ఎన్నికల బరిలో ఉంటారని పార్టీ కేడర్‌లో విస్తృత ప్రచారం జరుగుతోంది.

# కాంట్రాక్టు స్వీపర్ పోస్టులకు 3.95 లక్షల దరఖాస్తులు

## హర్యానాలోపెరుగుతున్న నిరుద్యోగం

**చండీగఢ్, సెప్టెంబరు 4:** హర్యానాలో నిరుద్యోగిత రేటు రోజురోజుకూ పెరిగిపోతోంది. ప్రభుత్వపరిధిలో స్వీపర్ పోస్టులకు ప్రకటన జారీచేస్తే 3.95 లక్షలమందివరకూ అభ్యర్థులు దరఖాస్తుచేయడం విస్మయం కలిగించింది. వీరిలో 46 వేలమందికిపైగా గ్రాడ్యుయేట్లు, పోస్టుగ్రాడ్యుయేట్లు ఉన్నారు. హర్యానా కౌశల్ రోజ్‌గార్ నిగమ్ కింద కాంట్రాక్టు శానిటరీ వర్కరుగా పనిచేసేందుకు దరఖాస్తులను ఆహ్వానించింది. ఎంపికయిన కాంట్రాక్టు ఉద్యోగులకు వివిధప్రభుత్వశాఖలు, బోర్డులు, కార్పొరేషన్లలో నియామకాలు ఇస్తారు. వారికి నెలసరి వేతనం 15 వేల రూపాయలుగా ఉంటుంది. ఈ ఉద్యోగ బాధ్యతల గురించి పూర్తిగా తెలుసుకున్నప్పటికీ నిరుద్యోగంనుంచి అధిగమించేందుకు అభ్యర్థులు దరఖాస్తులుచేసారు. శుభ్రంచేయడం, ఊడ్చడం, గార్బేజ్ తొలగింపు వంటివి చేయాలి. అదికూడా రోడ్లు, బహిరంగ ప్రాంతాల్లోను, ప్రభుత్వ భవనాల్లోకూడా చేయాల్సి ఉంటుంది. అభ్యర్థులు తాముచేసే విధినిర్వహణ గురించి తమకు పూర్తిగా తెలుసునని అంగీకార పత్రంకూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఆగస్టు ఆరోతేదీనుంచి సెప్టెంబరు 2వ తేదీలోపు 39,990 మంది పట్టభద్రులు, 6112 మంది పోస్టుగ్రాడ్యుయేట్లు ఈ పోస్టులకు దరఖాస్తులు పంపించారు. వీరికి తోడు అదనంగా 1,17,144 మంది 12వ తరగతివరకూ చదువుకున్న అభ్యర్థులు కూడా దరఖాస్తులుచేసారు. దీనితో మొత్తం ఈ పోస్టుల కోసం చేసకున్న దరఖాస్తుల సంఖ్య 3.95 లక్షలుగాఉంది. ప్రభుత్వపరిధిలోఉన్న హర్యానా కౌశల్ రోజ్‌గార్‌నిగమ్ (హెచ్‌కెఆర్‌ఎన్) రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కాంట్రాక్టు ఉద్యోగ నియామకాలుచేపడుతుంది. శానిటరీ వర్కరు పోస్టుకు పోస్టుగ్రాడ్యుయేట్లుకూడా దరఖాస్తుచేసుకున్నారంటే నిరుద్యోగ సమస్యహర్యానాలో ఏస్థాయిలో ఉందో తెలుస్తోంది.

# ట్రంప్ పుస్తకం 'సేవ్ అమెరికా' అమ్మకాల్లో జోష్!

**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరింత దూకుడు పెంచారు. ఆయన రాసిన కొత్తపుస్తకం సేవ్ అమెరికా కూడా మరింత జోరుగా అమ్ముడవుతోంది. విడుదలయిన కొద్ది గంటల్లోనే అమెజాన్ బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. 92.06 డాలర్ల భారీ ధర ఉన్నప్పటికీ అమెజాన్‌లో ప్రెసిడెంట్స్ అండ్‌హెడ్స్ ఆఫ్‌ది స్టేట్‌బయోగ్రఫీస్ జాబితాలో తొలిస్థానంలో నిలిచింది. మొత్తంగా 13వ స్థానంలో ఉంది. అధ్యక్షుడిగా తన పదవీకాలం ప్రచార సమయంలోని విశేషాలను ట్రంప్ ఈపుస్తకంలో పొందుపరిచారు. జులైనెలలో పెన్సిల్వేనియాలోని బట్లర్‌పట్టణంలో ఎన్నికల ప్రచారసభలో ట్రంప్ ప్రసంగిస్తుండగా ఓ యువకుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. రక్తమోడుతున్న గాయంతో ఒక్కక్షణం నిర్ఘాంతపోయిన ట్రంప్ ఆ



వెంటనే తేరుకుని వేదికపై పిడికిలిబిగించి ఫైట్ అంటూ నినదిస్తున్న సమయంలో తీసిన ఫోటో నెట్‌లో వైరల్ అయింది. ఆదృశ్యాన్నే ఆయన కవర్‌పేజీపై వాడారు. అప్పటి జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఉత్తరకొరియా నియంత కిమ్‌జోంగ్‌ఉన్‌తో ఉన్న ఫోటోలను ఈపుస్తకంలో పొందుపరిచినట్లు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అలాగే మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్‌పై విమర్శలు, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీని సమర్థించుకోవడం ఇందులో కనిపిస్తుంది తన గత పదవీకాలంతోపాటు మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలని ఆయన యోచిస్తున్నారో ఈ పుస్తకంలో పేర్కొన్నారు. సేవ్ అమెరికాలో తన తొలిపాలనకు సంబంధించిన ముఖ్య ఘట్టాలను పొందుపరిచారు. పన్నులు, అంతర్జాతీయ దౌత్యం, సరిహద్దు భద్రత వంటి అంశాలను ప్రస్తావించారు. ఈపుస్తకంపై తన సోషల్ మీడియా యాప్ టూత్‌లో ట్రంప్‌ప్రమోట్‌చేసుకున్నారు. అందులో పొందుపరిచిన ప్రతి ఫోటోను తానే ఎంపికచేసినట్లు చెప్పారు. దేశ భక్తులు ఈచరిత్ర తెలుసుకోవడం తప్పనిసరి అని అర్థంతో ఈపోస్టుపెట్టారు.

# అసోంలో రూ.22వేల కోట్ల ఆన్‌లైన్‌ట్రేడింగ్ స్కాం!

**గువాహతి, సెప్టెంబరు 4:** ఒకటికి పదిరెట్లు లాభం వస్తుందంటూ ప్రజలను మభ్యపెట్టి నిలువునా దోపిడీ చేస్తున్న ఆన్‌లైన్ స్కామ్‌లతో కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. ఇదే తరహాలో అస్సాంలో ఒక భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. తాజాగా రాష్ట్రపోలీసులు రూ.22వేల కోట్ల కుంభకోణం గుట్టురట్టుచేసారు. పెట్టుబడిని రెట్టింపుచేస్తామంటూ స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్ మెంట్ల పేరిట ప్రజలనుంచి మోసగాళ్లు భారీగా సమీకరించారు. ఈ కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్టుచేసారు. ఇలాంటి మోసాలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అస్సాం సిఎం హిమంతబిశ్వ శర్మ హెచ్చరించారు. 22 ఏళ్ల విశాల్ ఫుకాన్, స్వప్నిల్‌దాస్‌లు అరెస్టు అయ్యారు. దిబ్రూగఢ్ నుంచి విశాల్‌ను, గువాహతినుంచి స్వప్నిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అలాగే 60 రోజుల్లో పెట్టుబడులపై 30శాతం రాబడి వస్తుందని నమ్మబలికాడు. నాలుగు నకిలీ సంస్థలను స్థాపించి అస్సాం చిత్రపరిశ్రమలో పెట్టుబడులు పెట్టాడు. పలు ఆస్తులన్ని కూడబెట్టాడు. తనకు అందిన ఫిర్యాదుల ఆధారంగా ఆతడి నివాసంలో పోలీసులు తనిఖీలుచేసారు. ఈ కుంభకోణానికి సంబంధించిన దస్త్రాలను స్వాధీనంచేసుకున్నారు.

దీనిపై హిమంత మాట్లాడుతూ ఈ ఆన్‌లైన్ ట్రేడింగ్ సంస్థల ద్వారా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే వ్యవస్థ ఏదీలేదు. మోసగాళ్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలి. ఆ మధ్యవర్తులపై కేసులు నమోదయ్యాయి. ఆ కుంభకోణం మొత్తాన్ని కూకటివేళ్లతోపెకిలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సీఎం తెలిపారు. పలు ఆన్



లైన్ ట్రేడింగ్ సంస్థలు సెబీ, ఆర్‌బిఐ మార్గదర్శకాలు అనుసరించకుండా వ్యాపారం నిర్వహిస్తున్నాయని పలు నివేదికలు వెలువడిన నేపథ్యంలో ఆయన స్పందన వచ్చింది. అలాగే స్కామ్‌కు సంబంధించి మరికొన్ని అరెస్టులు చోటుచేసుకోనున్నాయని పోలీసులు తెలిపారు.

# ప్రకృతివిపత్తుపై వయనాడ్‌కు

# రాహుల్ నెలజీతం విరాళం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ ఇటీవల కుంభవృష్టితో తీవ్రంగా దెబ్బతిన్న కేరళలోని వయనాడ్ కోసం ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇచ్చినట్లు ఆ రాష్ట్ర పార్టీ కమిటీ పేర్కొంది. దీనిని తాము బాధితుల పునారావాస కార్యక్రమాల్లో వినియోగిస్తామని బుధవారం వెల్లడించింది. కెపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంలిజు ఈ విషయంపై స్పందిస్తూ బాధితుల కోసం తమ పార్టీ విరాళాలు సేకరిస్తోందని దీనికి రాహుల్ కూడా తన వంతు సాయం అందించారని వెల్లడించారు. వయనాడ్‌లో బాధితులకు కాంగ్రెస్ 100 ఇళ్లు నిర్మించాలని తలపెట్టిందని పేర్కొన్నారు. పార్టీ విరాళాల సేకరణ కోసం ప్రత్యేకంగా 'స్టాండ్ విత్ వయనాడ్, ఐఎన్‌సి' అనే యాప్‌ను తయారుచేసింది. పునారావాస కార్యక్రమాల పురోగతిని కాంగ్రెస్ ఎంపి సుధాకరన్ పర్యవేక్షిస్తున్నట్లు ఎం లిజు వెల్లడించారు. 'కాంగ్రెస్ నాయకులు, మద్దతుదారులు, నేతల నుంచి మొబైల్ యాప్ ద్వారా విరాళాలు వస్తున్నాయి. ఒక్కసారి బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు చేరిన తర్వాత దాతలకు ఎస్‌ఎంఎస్‌లో సమాచారం అందుతుంది. కెపిసిసి అధ్యక్షుడు కె సుధాకరన్, ప్రతిపక్ష నేత విడి సతీశన్ డిజిటల్ సంతకాలతో రిసిప్ట్ కూడా వారికి చేరుతుంది అని పేర్కొన్నారు.

వయనాడ్‌లో కాంగ్రెస్ తరఫున సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు వీలుగా తొమ్మిది మందితో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. విరాళాల సేకరణ నుంచి వయనాడ్ మండలం కమిటీని మాత్రం మినహాయించారు. కుంభవృష్టి కారణంగా జులై 30న వయనాడ్‌లో భారీగా మట్టిపెళ్లలు, కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 200 మందికిపైగా మృతి చెందారు. మరో 78 మంది ఆచూకీ గల్లంతైంది. వందల మంది తీవ్రంగా గాయపడ్డారు.

# ఉక్రెయిన్ కేబినెట్ పునర్వ్యవస్థీకరణ

## పలువురు మంత్రులు రాజీనామా



**కీవ్, సెప్టెంబరు 4:** రష్యాతో యుద్ధం కీలక దశలో ఉన్న సమయంలో ఉక్రెయిన్‌లో రాజకీయంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులు రాజీనామా చేస్తున్నారు. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి దిమిత్రి కులేబా రాజీనామా చేసినట్లు పార్లమెంట్ స్పీకర్ వెల్లడించారు. మంత్రివర్గ పునర్వ్యస్థీకరణలో భాగంగా కులేబాతో పాటు పలువురు మంత్రులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారు. వారిలో ఉక్రెయిన్ ఉప ప్రధాని ఓల్గా స్టెఫానిష్యాన్, వ్యూహాత్మక పరిశ్రమల శాఖ మంత్రి ఒలెక్సాండర్ కామిషిన్ ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసేదిశగా మార్పులు జరుగుతాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. రానున్నకాలం ఉక్రెయిన్‌కు అత్యంత కీలకం. ఆశించిన ఫలితాలు రావాలంటే కొన్ని విభాగాలను బలోపేతం చేయాల్సి ఉంటుంది అని తెలిపారు. ఉక్రెయిన్ అధికార పార్టీ హెడ్ డేవిడ్ అరాకామియా మాట్లాడుతూ ముందుగా చెప్పినట్లుగా ఈ వారంలో మంత్రివర్గం పునర్వ్యస్థీకరణ జరుగుతుంది. అలాగే క్యాబినెట్‌మంత్రులకు సంబంధించి 50 శాతానికి పైగా సిబ్బంది కూడా మారనున్నారు. తొలగింపులు, అపాయింట్‌మెంట్లు జరగనున్నాయి అని తెలిపారు. మరోవైపు2022 నుంచి కొనసాగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధంతో ఇటీవల మరోసారి దాడులు తీవ్రమయ్యాయి. ఉక్రెయిన్ దళాలు రష్యాలోకి ప్రవేశించి పలు ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇరుపక్షాల మధ్య డ్రోన్ల దాడులు చేసుకుంటున్నాయి. పోల్టావా నగరంపై బాలిస్టిక్ క్షిపణులతో రష్యా జరిపిన దాడిలో 51 మంది మరణించారు.

# వరదలు కట్టడిచేయలేదని 30 మందికి మరణశిక్ష వేసిన కిమ్

**ప్యాంగ్యాంగ్, సెప్టెంబరు 4:** ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ నియంతృత్వం రోజురోజుకూ పరాకాష్టకు చేరుతోంది. కఠినమైన ఆంక్షలతో పాటు చిన్నచిన్న తప్పులకే ఘోరమైన శిక్షలు విదిస్తూ ఉంటారు. ఆదేశం భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే విపత్తునిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అధికారులపై కఠిన చర్యలకు సిద్ధం అయ్యారు. సుమారు 30 మంది ప్రభుత్వ అధికారులకు మరణశిక్ష అమలుచేయాలని కిమ్ ఆదేశించినట్లు దక్షిణకొరియా వార్తాసంస్థలు ప్రకటించాయి. అవినీతి, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంతో 20-30ప్రభుత్వ అధికారులకు గతనెల మరణశిక్ష విధించినట్లు దక్షిణకొరియా మీడియావెల్లడించింది. ఆ తర్వాత కొద్దిరోజులకే వీరికి మరణశిక్షను అమలుచేసిందని ఆ వార్తా కథనంలో ప్రచురించారు. అయితే శిక్ష అమలుపై ఎలాంటి అధికారిక స్పష్టతలేదు. ఆ అధికారులు ఎవరన్న వివరాలుకూడా బయటకు రాలేదు. చాంగాంగ్‌ప్రావిన్స్ ప్రొవిన్షియల్‌పార్టీ కమిటీ కార్యదర్శి కాంగ్ బాంగ్ హూన్‌కూడా శిక్షపడినవారిలో ఉన్నట్లు తెలుస్తోంది. విపత్తు సమయంలో అధ్యక్షుడు కిమ్ ఒక అత్యవసర సమావేశం ఏర్పాటుచేసారు. అందులో హూన్‌ను విధులనుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీచేసారు. దీనితో ఆయనకు శిక్షపడి ఉండవచ్చని ఆ వార్తకథనంలో ప్రస్తావించారు. జులై ఆగస్టు మధ్య ఉత్తరకొరియాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురిసాయి. దీనితో వరదలు, బురద చరియలు సంభవించి అనేక ఊర్లు కొట్టుకుపోయాయి. ఈ విపత్తులో దాదాపు నాలుగువేలమంది ప్రాణాలు కోల్పోగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వరదల సమయంలో స్వయంగా కిమ్ రంగంలోకి దిగి విపత్తు ప్రదేశాలను పర్యటించారు. మోకాలిలోతు నీటిలో కిమ్ కారుడ్రైవ్‌చేసుకుంటూ వెళ్లడం బోటులో వెళ్లిసహాయకచర్యలనను పర్యవేక్షించిన దృశ్యాలు అప్పట్లో వైరల్ అయ్యాయి. 2019లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో కిమ్ జరిపినచర్చలను సరిగా సమన్వయం చేయనందుకు గాను ఉత్తరకొరియా అణురాయ బారి కిమ్ హోక్‌చోల్‌కు మరణదండన అమలుచేసారు.

# బ్రూనే భారత్ మధ్య నేరుగా విమానసర్వీసులు

## ద్వైపాక్షిక భేటీలో ఇరుదేశాల ఒప్పందం

**బందర్‌శేరిబేగవాన్(బ్రూనే), సెప్టెంబరు 4:** బ్రూనే దేశ పర్యటన సందర్భంగా సుల్తాన్ హాజీ హసనల్ బోల్కియాతో భారత ప్రధాని నరేంద్రమోడీ ద్వైపాక్షిక భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం ప్రాంతీయ సహకారం వంటి ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు సుదీర్ఘ చర్చలుజరిపారు. ఈ సందర్భంగా ప్రధానిమోడీ కీలకప్రకటనచేస్తూ రెండుదేశాలమధ్య నేరుగా విమాన సర్వీసులు ప్రారంభిస్తామని ప్రకటించారు. బుధవారం ఉదయం సుల్తాన్ అధికారిక నివాసం ఇస్తానా నురుల్ ఇమాన్‌కు చేరుక్ను ప్రధాని మోడీకి బోల్కియా ఆయన కుటుంబసభునయులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఇరువురునేతలు ద్వైపాక్షిక చర్చలుజరిపారు. అనంతరం ప్రధానిమోడీ మాట్లాడుతూ భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండోపసిఫిక్ విజన్‌లో బ్రూనై మాకు ముఖ్యభాగస్వామి. ఇరుదేశాల సంస్కృతి సాంప్రదాయాలు ప్రజల భావోద్వేగాలను పరస్పరం గౌరవించుకుంటాం. ఈ పర్యటనతో రెండుదేశాలమధ్య వ్యూహాత్మక ద్వైపాక్షిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నట్లు మోడీ తెలిపారు. భేటీలో ఇరుదేశాలమధ్య పలు ఒప్పందాలు జరిగాయి. రెండుదేశాలమధ్య తర్వరలోనే నేరుగా విమానసర్వీసులు ప్రారంభానికి అంగీకారం కుదిరిందని, ఈ ఏడాది చివరినాటికి చెన్నైనుంచి బ్రూనై రాజధానికి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం బ్రూనైకు భారత ప్రధాని వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధానికి 40 ఏళ్లు అయిన సందర్భంగా మోడీ ఈపర్యటన చేసారు. పర్యటనలో భాగంగా ఇక్కడి ప్రవాసభారతీయులతోప్రధాని ముచ్చటించారు.

# బోకోహరాం ఉగ్రవాదుల ఘాతుకం

## బైకులపై వచ్చి జరిపిన కాల్పుల్లో 100 మంది మృతి

అబూజా(నైజీరియా), సెప్టెంబరు 4: ఉగ్రవాద దాడులతో నిరంతరం ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆఫ్రికా దేశం నైజీరియాలో మరో ఘోరం చోటుచేసుకుంది. ఈశాన్య రాష్ట్రంయోబేలో బోకోహరామ్ మిలిటెంట్లు గ్రామాలపై విరుచుకు పడ్డారు. కనిపించినవారిని కనిపించిన ట్లుగా కాల్చి చొపారు. ఈ కిరాతక దాడుల్లో 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. యోబేలోని తర్మువా కౌన్సిల్ ప్రాంతంలో సుమారు 50 మంది మిలి టెంట్లు మోటారుసైకిళ్లపై వచ్చి ఈ దాడులు చేసారు. మార్కెట్లు, ప్రార్థనా స్థలాలు, ఇళ్లల్లోకి చొరబడి కాల్పులుజరిపారు. భవనాలను నిప్పు పెట్టి భీభత్సం సృష్టించి అనేకమందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ ఘటనలకు బోకోహరామ్ ఇస్లామిక్ సంస్థే కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిం చారు. ఈ దాడుల్లో ఇప్పటివరకూ 102 మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఇంకా చాలామంది ఆచూకీ తెలియరాలేదని మృతుల సంఖ్య మరింతపెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసారు. బోకోహరాం కార్యకలాపాలపై ఈ ప్రాంత వాసులు నిఘా వర్గాలకు సమాచారం ఇచ్చారని అందుకు ప్రతీకారంగానే వారు ఈ దాడులకు తెగబడ్డారని స్థానికులు చెపుతున్నారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఇటీవల భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టి అనేకమంది బోకోహరాంసభ్యులను మట్టుబెట్టినట్లు తెలుస్తోంది. 2009లో నైజీరియా ప్రభుత్వంపై తిరుగుబాటుకు దిగిన బోకోహరాం మిలిటెంట్లు తరచూ దాడులకుపాల్పడుతున్నారు. ఈ ఏడాది వీరుజరిపిన దాడుల్లో ఇప్ప టికి కనీసం 1500 మంది ప్రాణాలు కోల్పోయి నట్లు ప్రభుత్వ గణాంకాలుచెపుతున్నాయి. భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఘర్షణల్లో మొత్తంగా 35వేలమంది ప్రాణాలుకోల్పోయారు. కనీసం 20లక్షలమందికిపైగా వలసలు పోయారు.

# నటుడు దర్శన్‌పై 200 ఆధారాలతో చార్జిషీట్

**బెంగళూరు, సెప్టెంబరు 4:** తన మిత్రురాలిని వేధిస్తున్నాడంటూ రేణుకాస్వామి అనే అభిమానిని చిత్రహింసలకు గురిచేసి హత్యచేసిన కేసులో కన్నడ నటుడు దర్శన్ తూగుదీపపై నేడు చార్జిషీట్ దాఖలైంది. ఇప్పటికే ఈ కేసులో అతడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో పోలీసులు దాదాపు 200కు పైగా ఆధారాలను దర్శన్‌కు వ్యతిరేకంగా సేకరించారు. దర్శన్, ఇతర నిందితుల నుంచి స్వాధీనం చేసుకొన్న రక్తపు మరకలున్న దుస్తుల ఫోరెన్సిక్ నివేదికలు కూడా వారి వద్ద ఉన్నాయి. నేరంజరిగిన ప్రదేశం ఫొటోగ్రాఫ్‌లు, దర్శన్ సిసిటివి దృశ్యాలు, అతడి స్నేహితురాలు పవిత్రగౌడ వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న రక్తపు మరకల చెప్పులు వారి వద్ద ఉన్నాయి. వీటితోనే ఆమె బాధితుడిని కొట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రేణుకాస్వామిని నిందితులు అత్యంత పాశవికంగా కొట్టినట్లు తేలింది. అతడికి కరెంట్‌షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికపేర్కొంది. శరీరంపై కాల్చిన ఆనవాళ్లు, చెవి భాగం మిస్‌కావడం, అతడి మర్మాంగాలపై గాయాలు వంటివి హత్య తీవ్రతను తెలియచేస్తు న్నాయి. ఈ కేసులో దర్శన్, పవిత్రగౌడసహా 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పరప్పన అగ్రహార కేంద్ర కారాగారంలో విచారణ ఖైదీగా ఉన్న దర్శన్‌ను బెంగళూరు న్యాయస్థానం ఆదేశాల మేరకు ఇటీవలె బళ్లారి జైలుకు తరలించారు. కారాగారం బ్యారక్ నుంచి అతడు బయటకు వచ్చి స్నేహి తులతో కూర్చొని కాఫీ, సిగరెట్ తాగుతున్న చిత్రం ఒకటి బయటకు వచ్చింది. ఇది తీవ్ర చర్చకుదారి తీసింది. రౌడ షీటర్ వేలు ఆ చిత్రాన్ని రహస్యంగా సెల్ ఫోన్‌లో బంధించి బయట ఉన్న తన భార్యకు పంపించినట్లు తెలుస్తోంది.

# తోడేళ్ల కోసం తొమ్మిది మంది షూటర్లు!

## రంగంలోకి దింపిన యుపి సర్కార్

**లక్నో, సెప్టెంబరు 4:** ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాలో తోడేళ్ల దాడులు కలవరపెడుతూనే ఉన్నాయి. ఈ దాడుల్లో ఇప్పటికే తొమ్మిది మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయాలపాలయ్యారు. చర్యలు చేపట్టిన ప్రభుత్వం తోడేళ్లు కనిపిస్తే కాల్చివేయాలని ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలోనే తొమ్మిది మంది షూటర్లు రంగంలోకి దిగారు. మనిషి రక్తం మరిగిన ఆ తోడేళ్ల కోసం వేట కొనసాగిస్తున్నారు. పౌరులపై వరుస దాడులకు పాల్పడుతోన్న తోడేళ్ల కోసం యుపి ప్రభుత్వం ఆపరేషన్ భేడియా చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మూడు బృందాలుగా విడిపోయిన అధికారులు గాలింపు ముమ్మరం చేశారు. మొత్తం తొమ్మిది మంది షూటర్లు ఉన్నారని అడవిలో అవి కనిపించగానే పరిస్థితులను బట్టి బంధించడమో లేదంటే కాల్చివేసేందుకు ఆదేశాలిచ్చామని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో ఈ యేడాది మార్చి నుంచి తోడేళ్ల గుంపు స్థానికపౌరులపై దాడులు చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులుగుర్తించారు. మొత్తం ఆరు తోడేళ్లు సంచరిస్తున్నట్లు గుర్తించగా వాటిలో నాలుగింటిని బంధించారు. మరో రెండింటి కోసం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ చిక్కడం లేదు.

## నేటి నుంచి నిమ్స్‌లో అంటువ్యాధులకు ప్రత్యేక విభాగం

**పంజగుట్ట, సెప్టెంబర్ 4ప్రభాతవార్త:** అంటువ్యాధులు సోకిన వారికోసం నిమ్స్ ఆసుపత్రిలో ప్రత్యేకంగా స్పెషల్ క్లినిక్ గురువారం నుండి ప్రారంభం కానుంది. ప్రముఖ అంటువ్యాధి నిపుణులు డాక్టర్ భాను ప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యుల బృందం ఈ క్లినిక్ పనిచేయనుంది. వారంలో రెండు రోజులు ఈ సేవలు అందు బాటులోకి రానున్నాయి. బుధ,గురు వారాలలో ఓపీ సేవలు ఇక్కడ అందు బాటులోకి రానున్నాయి. డెంగీ, చికెన్‌గున్యా,స్క్రబ్‌టైపస్, టైఫాయిడ్, లెఫ్టోస్పైరా తదితర ఫీవర్‌లు వచ్చిన వారికే కాకుండా దీర్ఘకాలంగా జ్వరంతో బాధపడుతున్నవవారికి కూడా స్వాంతన చేకూర్చడానికి ఈ వైద్య బృందం పనిచేస్తుంది. ఇక్కడకు వచ్చే రోగులు యూనిట్1లో ఓపి తీసుకుని రావాలని నిమ్స్ వర్గాలు తెలిపాయి. మొదటి సారిగా గురువారం నుండి నిమ్స్‌లో ఈ సేవలు ప్రారంభం కానున్నాయి. ఇన్ఫెక్షన్ రోగులకు నిమ్స్‌లో దాదాపు 150 వరకు బెడ్లు అందుబాటులో ఉన్నాయని నిమ్స్ వర్గాలు తెలిపాయి.

## పదోన్నతులను అభినందించిన కమిషనర్ శ్రీధర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ ఆబ్కారీ భవన్‌లో పని చేస్తున్న ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు ఆఫీస్ సూపరింటెండెంట్లుగా పదోన్నతిపొందారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ బుధవారం వీరిద్దరికి పదోన్నతులకు సంబంధించిన జీవోను ఇచ్చారు. కమిషనర్ పేషీలో పిఏగా పని చేస్తున్న ఎల్.రమేశ్, ఎఫ్ సెక్షన్‌లో ఉన్న కేర్‌టేకర్ ఎం.జ్ఞానేశ్వర్ సూపరిం టెండెంట్లుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖకమిషనర్ శ్రీధర్ పదోన్నతి పొందిన ఉద్యోగులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్లు జాఫర్, తిరుపతి, మోజెస్, సీనియర్ అసిస్టెంట్లు ప్రశాంత్, శ్రీకాంత్ అభినందించారు.

## వరద సహాయ చర్యల్లో పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలి: మంత్రి పొన్నం పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ప్రాంతాల్లో ప్రజలను ఆదుకునేందుకు అన్ని రకాల సహాయక చర్యలను చేపట్టామని రవాణా, బిసిశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈమేరకు బుధవారం ఆయనిక్కడ విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, పార్టీ మొత్తం పునరావాస కార్యక్రమాల్లో నిమగ్నమై ఉందన్నారు. రాజకీయంచేసే వారు చేస్తుంటారనీ, ప్రజలకు అండగా ఉండే బాధ్యతగల ప్రభుత్వంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. నష్టాన్ని ఏ విధంగా పూడ్చుకోవాలని ప్రయత్నం చేస్తున్నామనీ, అధికారులంతా స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలనీ, పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి సహాయ కార్యక్రమాల్లో ఉండాలని పార్టీ నాయకత్వాన్ని కోరామన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వమేకాదు, ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలని సూచించారు.

## తెలంగాణ ఆర్టీసీ బంపరాఫర్..

### హైదరాబాద్ విజయవాడ ప్రయాణికులకు 10 శాతం డిస్కౌంట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** హైదరాబాద్ విజయవాడ మార్గంలో వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. ఈ రూట్‌లో ప్రయాణించే వారి కోసం టికెట్ ధరపై 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. ఈమేరకు ఆ సంస్థ ఎండి విసి సజ్జన్నార్ ట్వీట్ చేశారు. రాజధాని ఏసి, సూపర్ లగ్జరీ బస్సులలో ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది. ఈ డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరింది. ముందస్తు రిజర్వేషన్ కోసం టీజీఎస్ఆర్టీసీ వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని పేర్కొంది. ఇదిలా ఉండగా, ఏపి, తెలంగాణ రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ విజయవాడ రూట్‌లో రోడ్డుదెబ్బతినడంతో 36గంటల పాటు దాదాపు 1400 బస్సులను రద్దు చేశారు. దీంతో రెండు రాష్ట్రాల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే, బుధవారానికి వరద ఉధృతి తగ్గడంతో టీజీఎస్ఆర్టీసీ ఈమార్గంలో బస్సులను తిరిగి పునరుద్ధరించింది.

## రేపటి నుంచి వరద ప్రాంతాలలో బిజెపి నేతల పర్యటన

### రెండు బృందాలను ఏర్పాటు చేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను బిజెపి నేతలు సందర్శించనున్నారు. కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి రెండు బృందాలను ఏర్పాటు చేశారు. సెప్టెంబరు 6న ఈ రెండు బృందాలు రాష్ట్రంలో వరద ప్రాం తాలలో పర్యటించనున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ నేతృత్వంలో ఖమ్మం, కోదాడ ప్రాంతాలలో, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, శాసనసభ్యులు పైడి రాకేష్‌రెడ్డిలు పర్యటించనున్నారు. జాతీయ కార్యవర్గ సభ్యుల పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ నేతృత్వంలో మహబుబాబాద్ ములుగు ప్రాంతాలలో బిజెపి శాసనసభపక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, శాసన సభ్యులు రామారావు పాటిల్‌లు పర్యటించనున్నారు.రాష్ట్ర,స్థానిక నాయకత్వాలు సమన్వయం చేసుకుంటూ వరద ప్రాంతాలలో పర్యటిస్తూ స్థానిక ప్రజలను, రైతులకు ధైర్యం చెప్తూ సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు.

## తెలంగాణ వరదల పాపం హరీష్‌రావుదే..

### కెటిఆర్ ట్విట్టర్‌లో లొల్లిపెట్టడానికి పనికొస్తాడు

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** తెలంగాణలో 90శాతం చెరువులు బిఆర్ఎస్ నాయకులు కబ్జాచేశారని నేటి వరదలకు పాపం ఆనాటి ఇరిగేషన్‌శాఖ మంత్రి హరీష్‌రావుదే అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో బుధవారం మాట్లాడుతూ కాంగ్రెస్ ఏ మంచి పనిచేసినా హరీష్‌రావుకు నచ్చట్లేదని హరీష్‌రావు మంత్రిగా తెలంగాణ భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని ఏ మంచి పనిచేయలేదని ఆయన విమర్శించారు. మామా అల్లుళ్ళకు శిక్షపడటం ఖాయం అని ఆయన అన్నారు. హరీష్‌రావు తప్పించుకోలేడని జోస్యం చెప్పారు.

కెటిఆర్ ట్విట్టర్ లొల్లి పెట్టడానికి పనికొస్తాడు తొందరపడి మాట్లాడుతాడు క్షమాపణలు చెపుతాడు అని శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. వరంగల్‌లో బీభత్సం జరగడానికి కారణం చెరువుల ఆక్రమణే అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ కండ్లుమూసుకొంది పదేళ్ళుగా అని ఆయన ఆవేదన చెందారు.

## జాతీయ విపత్తు కింద తెలంగాణకు ప్యాకేజి ఇవ్వండి

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి




**హైదరాబాద్, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా తెలంగాణలోని వరదలను గుర్తించి వెంటనే నష్ఠపరిహారం కింద ప్యాకేజిని ప్రకటించాలని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో బుధవారం కాంగ్రెస్ నాయకులు దర్పల్లి రాజేశఖర్‌రెడ్డి,భవానిరెడ్డి,సంధ్యారెడ్డి, వచన్‌కుమార్, శ్రీకాంత్‌యాదవ్,లింగం యాదవ్‌లతో కలిసి చామలకిరణ్‌కుమార్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా తెలంగాణలో పర్యటించి క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు.కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రజలను తికమకపెట్టేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. వానలు వచ్చినా, వరదలు వచ్చినా కెటిఆర్‌కు పట్టదు యువరాజు కేటిఆర్,ఎలెన్‌మాస్క్ ఎక్స్ ప్లాట్‌పామ్ మీద ఉంది మాట్లాడుతండ ఆయన ఎక్స్‌లో మేసేజ్‌లు పెట్టి నవ్వులు పాలు అవుతుండు అనిఅన్నారు. ఉత్తరప్రదేశ్ బుల్డోజర్‌పై తీర్పు సుప్రీం కోర్టు ఇస్తే తెలంగాణ హైడ్రాపై కోర్టుతీర్పు ఇచ్చినట్లు కెటిఆర్ వక్రీకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. హైడ్రాపై ప్రజలను గందరగోళపరచడానికి కెటిఆర్ కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఖమ్మంలో రెండు బిఆర్ఎస్ గ్రూపులు కొట్టుకొంటే కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెటినారని చామల కిరణ్ ఆవేదన చెందారు.కెటిఆర్ ఏ దేశంలో ఉండో ఎవరికి తెలియదు, కెటిఆర్ దయాదాక్షిణ్యాలపై గెలిచిన బిజెపి ఎనిమిది మంది ఎంపిలు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. ఓపెన్ టాప్ జీపు ఎక్కి మాట్లాడటం కాదు ప్రజల కష్ఠాలను తీర్చాలన్నారు.హైదరాబాద్ చెరువులను కాపాడుతామని రేవంత్‌రెడ్డి ఎన్నికల మ్యాని ఫెస్టోలో పెట్టారని ఆయన గుర్తుచేసుకున్నారు. మాకు ప్రజాపాలన అందించాలనే పట్టుదల చిత్త శుద్ధి ఉందని ప్రజల కోసమే హైడ్రా అని ఆయన అన్నారు.

## భూ పరిష్కారాలకు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు

### మెదక్ జిల్లాను ప్రగతి పథంలో ముందు వరుసలో ఉంచాలి

### అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



బుధవారం సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్4 ప్రభాతవార్త:** భూ పరిష్కారాలకు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని, మెదక్ జిల్లాను ప్రగతి పథంలో ముందు వరుసలో ఉంచాలి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో 30 రోజుల్లో సిటీ స్కాన్ సెంటర్, అదనపు బెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. మెదక్ మెడికల్ కాలేజీకి అభ్యర్థించాము పరిశీలనలో ఉందని తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం విద్య, ఆరోగ్య, పంచాయితీ, మున్సిపల్, వ్యవసాయ, ఆర్ అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్, విద్యుత్, అభయ హస్తం, ఆర్టీసీ శాఖలపై జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ అంటే భూ పోరాటాల చరిత్ర అని, భూ పరిష్కారాలకు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యాలయాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలన్నారు. రాష్ట్రంలో జబ్బు పడ్డ ప్రతి వారికి ఉచితన నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అక్షయ పాత్ర అదనపు వంటగదిని మెదక్‌లో ఏర్పాటు చేసుకోవడానికి అధికారులు దృష్టి సారించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. మెదక్ ప్రభుత్వ దావఖానలో 30 రోజుల్లో సీటీ స్కాన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లు, భవనాలను పూర్తి చేయాలన్నారు. మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌రావు మాట్లాడుతూ మెదక్ ప్రభుత్వ హాస్పిటల్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు లేకుండా చూడాలన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య సౌకర్యాలు కల్పించాలని, పాఠశాలల విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించి విద్యార్థులకు విద్యను ప్రోత్సహించాలన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ కొనసాగాలని, పెండింగ్ భవనాలు, రోడ్లు పూర్తి చేయాలన్నారు. రుణమాఫీపై స్పష్టమైన విధానాన్ని రైతులకు వివరించాలన్నారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం దిశగా ప్రయత్నం చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాటా డుతూ సమీక్ష సమావేశం సందర్భంగా మంత్రి, శాసన సభ్యులు, అధికారులు ఇచ్చిన సూచనలు తప్పకుండా పాటిసానతమని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధరణి పెండింగ్ కేసుల పరిష్కారం దిశగా రోజు వారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి,నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి

### సాగు చేసిన ప్రతి ఎకరాకు రూ.30 వేలు, ఇసుక మేట వేసిన పొలాలకు రూ.50 వేలు చెల్లించాలి: హరీష్‌రావు



భారీ వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** భారీ వర్షాల మూలంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండల పరిధిలోని గోపులాపూర్, మల్యాల, జక్కాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం పర్యటించి భారీ వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాలు నష్టపోయిన రైతులు ఆధైర్యపడొద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల ద్వారా సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. నారాయణ రావుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో భారీ వర్షాలకు పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 700 ఎకరా లలో పంట నష్టం జరిగినట్లు తెలుస్తుందన్నారు. సాగు చేసిన ప్రతి ఎకరాకు రూ.30 వేలు, ఇసుక మేట వేసిన పంట పొలాలకు రూ.50 వేలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థా యిలో పర్యటించి నష్టపోయిన పంటల వివరా లను నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందించాల న్నారు. ఓ రైతులకు తన వంతు తక్షణ సహాయం కింద రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఒగ్గు బాల కిష్ట యాదవ్, రంగాధాం పల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల పదోన్నతులపై న్యాయ విచారణ జరపాలి

### బిసి-ఓసి ఉద్యోగుల మహాధర్నాలో ఎంపి ఆర్.కృష్ణయ్య




మహాధర్నాలో అభివాదం చేస్తున్న కుమారస్వామి, ఆర్.కృష్ణయ్య, వెంకన్నగౌడ్, సుధాకర్‌రెడ్డి, భానుప్రకాశ్ తదితరులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** జూన్2 2014 తర్వాత విద్యుత్ సంస్థల్లో కల్పించిన అన్ని పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బిసి ,ఓసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఖైరతాబాద్ విద్యుత్‌సౌధలో విద్యుత్ బిసి-ఓసి ఉద్యోగుల జేఏసీ చైర్మన్ కోడెపాక కుమారస్వామి, కన్వీనర్ ముత్యం వెంకన్నగౌడ్, వైస్ చైర్మన్ ఆర్,సుధాకర్‌రెడ్డి, కోకన్వీనర్ భానుప్రకాశ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాధర్నాకు ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. గత యాజ మాన్యాలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడకుండా నాన్చి వేత ధోరణి అవలంభించాయని అందుకే ప్రభుత్వాలు వానికి తగిన బుద్ధి చెప్పాయన్నారు. ఈప్రభుత్వంకూడా ఆలానే వ్యవ హరిస్తే ఉద్యోగుల నుంచి తిరుగుటాటు తప్పదని కృష్ణయ్య హెచ్చరించారు. జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ ఫీడర్‌పోస్టుల్లో నేరుగా నియమించబడిన జూనియర్ లైన్‌మెన్, అసిస్టెంట్ ఇంజనీర్ తదితర ఉద్యోగాలకు సంబంధించి సీనియా రిటీలను మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించి ప్రకటించి ఉన్నతపోస్టుల్లో ఖాళీల మేరకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈసందర్భంగా విద్యుత్ బిసి ,ఓసి ఉద్యోగులకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు నీలారపు రాజేందర్, సోమయాజులు,ఎం.విజయ్‌కుమార్, పి.యాదగిరి, మారం శ్రీనివాస్, బ్రహ్మేందర్ రావు, ఎన్.సదానందం, అశోక్‌కుమార్, సంపత్‌రెడ్డి, కొమరవెళ్ళి రవీందర్, డాక్టర్ చంద్రుడు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## కంటోన్మెంట్ బోర్డుకు అదనపు నీటి సరఫరా

### స్థానిక ఎమ్మెల్యే గణేష్, కంటోన్మెంట్ సిఇఒతో జలమండలి ఎండి భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డుకు అదనంగా ఒక ఎంజిడి నీరు కేటా యించినట్లు జలమండలి ఎండి అశోక్‌రెడ్డి వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్‌తో పాటు కంటోన్మెంట్ బోర్డు ఉన్నతాధికారులతో బుధవారం భేటి అయ్యారు. గత కొంత కాలంగా కంటోన్మెంట్ ప్రాంతానికి సరిపడ నీరు సరఫరా కావడం లేదని విషయాన్ని ఎమ్మెల్యే గణేష్ సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. సిఎం ఆదేశాల మేరకు కంటోన్మెంట్ కార్యాలయంలో ఎమ్మెల్యే గణేష్, సిఈఓ మధుకర్ నాయక్, సిఈఓ రాజ్‌కుమార్ ఉన్నతాధికారులతో జలమండలి సమావేశం అయ్యారు. ఎండి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సుమారు 40వేల నల్లా కనెక్షన్‌ల ఉన్నాయని తెలిపారు. వీరికి ప్రస్తుతం 5.9 ఎంజిడిల నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనంగా ఇంకో ఎంజిడి నీటిని సరఫరా చేసేందుకు సిద్ధమన్నారు. దీంతో ఒక నుంచి కంటన్మెంట్ ప్రాంతానికి మొత్తం 6.9 ఎంజిడిల నీరు సరఫరా చేయనుంది.ఇప్పటికే గత వారం రోజుల నుంచి 0.54ఎంజిటిల నీరు అందిస్తుండగా, మరో 0.46ఎంజిడిల నీటిని మరోమూడు నాలుగురోజుల్లో సరఫరా చేస్తామని ఎండి తెలిపారు.

## గంజాయిని తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** గుట్టుచప్పుడు కాకుండా స్టేట్ కార్గోప్యాకర్స్ అండ్ మూవర్స్ మాటునా గంజాయిని తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా పోలీసులకు చిక్కారు. శామీర్‌పేట్‌లోని ఓఆర్ఆర్ మీదుగా ఒడిశా నుండి మహారాష్ట్రకు తరలివెళ్తున్న గంజాయి వాహనాన్ని పట్టుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 3న విశ్వసనీయంగా వచ్చిన సమాచారం మేరకు బాలానగర్ ఎస్ఓటి టీంతో పాటు శామీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా శామీర్‌పేట్‌లోని ఓఆర్ఆర్ మీదుగా వెళ్తున్న స్టేట్ కార్గో ప్యాకర్స్ అండ్ మూవర్స్ బొలెరో గూడ్స్ వాహనాన్ని పట్టుకుని తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో గంజాయి బండిళ్లు బయట పడడంతో వాహనంతో పాటు నిందితులను, సరుకును అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. ఈ విచారణలో హర్యానా ప్రాంతానికి చెందిన బజరంగ్ (23),రాజస్థాన్‌కు చెందిన గజేందర్‌సింగ్ అలియాస్ గుజ్జు (26), హర్యానాకు చెందిన నరేశ్ చింగ్లా (40), కపిల్‌శర్మ (28)లు ఒడిశా నుండి మహారాష్ట్రకు ఇంటి సామాగ్రితో పాటు సాటుమాటునా గంజాయిని సరఫరా చేస్తున్నారు. వీరిలో ప్రధాన నిందితుడు బజరంగ్ గత కొన్నేండ్ల కిందట నగరంలోని బోయిన్‌పల్లిలో ఉంటున్నాడు. గతం లో డ్రగ్స్ వ్యాపారం చేస్తూ అరెస్టయిన బలరాం అనే వ్యక్తి ఇటీవల రిమాండ్‌పై 10 ఏండ్ల పాటు జైలుకెళ్ళడంతో అతడి వద్ద పనిచేసిన బజరంగ్ వ్యాపారాన్ని కొనసాగించుకుంటూ వస్తున్నా డన్నారు. ఒడిశా ప్రాంతానికి చెందిన శామ్యు యేల్ అలియాస్ సుభాష్ ద్వారా గంజాయిని కొనుగోలు చేసి ఆన్‌లైన్‌లో పేమెంట్ చేసి సరుకును తీసుకొని గూడ్స్ వాహనాల ద్వారా ఇతర సామాగ్రితో నింపి దానిలో గంజాయిని మహా రాష్ట్రలో ఉన్న రాకేశ్ అనే వ్యక్తికి పంపించేందుకు సిద్ధపడ్డారు. వీరి వద్ద నుండి బొలేరా వాహనంతో పాటు సుమారు 95లక్షల 75వేల విలువ చేసే 243 కిలోల ఎండు గంజాయి, ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సైబరాబాద్ ఎస్ఓటీ డీసీపీ డి.శ్రీనివాస్, అదనపు డీసీపీ పి.శోభన్ కుమార్, పేట్ బషీరాబాద్ ఏసీపీ కె.రాములు,బాలానగర్ ఎస్ఓటీ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, శామీర్‌పేట్ సీఐ పాల్గొన్నారు.



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

## విమర్శలకు సమయం కాదు, కలిసి ప్రజలను ఆదుకొందాం

### ప్రతిపక్షపార్టీ ఎలా ఉండాలో మమ్మల్ని అడిగితే మేమే ట్రైనింగ్ ఇస్తాం

### ఏడువేల కోట్ల నష్టం జరిగినట్లు ప్రధానికి నివేదిక పంపిన సిఎం: జగ్గారెడ్డి




**హైదరాబాద్, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షం,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బాగుందని ప్రజలు చర్చించుకుంటే హరీష్‌రావు ఫ్యామిలీ మమ్మల్ని మెచ్చుకోక చంద్రబాబుకు కితాబు ఇస్తున్నారని విమర్శలకు సమయం కాదని ప్రజలను కలిసి ఆదుకొందామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి హితవు చెప్పారు.బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ముగ్గురు మంత్రులు ఏం చేస్తలేరని అంటున్నావ్ ఏం చేయాలో హరీష్‌రావ్ ఫ్యామిలీచెప్పడంలేదన్నారు. పదేళ్ళు అధికారంలో ఉండి ఒకేసారీ అధికారం పోగానే బిఆర్ఎస్ నేతలు తేరుకోలేకపోతున్నారని రాజకీయాలు చేసే సమయం ఇదా అనిఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఎలా ఉండాలో మాకు అనుభవం ఉంది మమ్మల్ని అడిగితే శిక్షణ ఇస్తాం కదా అని ఆయన అన్నారు. హరీష్‌రావు రాజకీయపార్టీగా వరద ప్రాంతాలకు వెళ్ళడం తప్పుకాదు అక్కడికి వెళ్ళి సమస్యలు ఏమైనా మీ దృష్ఠికి వస్తే ముఖ్యమంత్రికి నివేదించండి కానీ విమర్శలు చేయడం మానుకోండి అని జగ్గారెడ్డి సూచించారు. ఖమ్మంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ప్రజల ఇబ్బందులు తొలగిస్తున్నారు. దామోదరరాజనర్సింహ మంజీరా మెదక్ పర్యటనలో ఉన్నారు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కార్లు వదిలి ట్రాక్టర్లపై ప్రయాణిస్తు వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు, తాత్కాలిక ఉపశమన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీనికితోడు రేవంత్‌రెడ్డి ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ నల్లగొండ జిల్లాలోని వదర ప్రాంతాలను సందర్శిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఫోన్‌చేసి మాట్లాడి ఏడువేల కోట్ల నష్టం వదరల వల్ల జరిగిందని ముఖ్యమంత్రి చెప్పడమే కాకుండా నివేదికలు కూడా పంపారని ఆయన గుర్తుచేశారు. ప్రకృతిని ఎవరు అంచనా వేయలేరు అయినా బాధితులకు పదివేల రూపాయల నగదు మాప్రభుత్వం ఇవ్వడమే కాకుండా ప్రజలలో విశ్వాసం పెంచుతున్నారు.

## 343 మంది మిడ్ వైఫరీలకు పోస్టింగ్‌లు

**హైదరాబాద్, సెప్టెంబర్4, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా 343 మంది మిడ్ వైఫరీలకు వైద్యారోగ్య శాఖ పోస్టింగ్ ఇచ్చింది. ఈమేరకు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ తాజాగా ఉత్త ర్వులు జారీ చేశారు. ప్రసవాలు అధికంగా నమోదయ్యే దవాఖానాల్లో వైద్యులు అందు బాటులో లేని ప్రాంతాల్లో ప్రసవ సేవలు అం దించేలా గత ప్రభుత్వం నర్స్ ప్రాక్టీషనర్స్ ఇన్ మిడ్‌వైఫరీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన నర్సులకు శిక్షణ ఇచ్చింది.

## ఎమ్మెల్యేల గౌరవం కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌దే

### ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రోటోకాల్ వివాదంపై ప్రసాద్‌కుమార్ సీరియస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,"సెప్టెంబర్4:** తెలంగాణ ఎమ్మెల్యేల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు జరిగిన అవమానం గురించి తనకు స్పష్టంగా వివరించారని అన్నారు. వారి ఆవేదనను అర్థం చేసుకున్నట్లు తెలిపారు. వెంటనే ఘటనపై సమగ్ర వివరాలు తెప్పించుకుంటానని అన్నారు. ఎమ్మె ల్యేల హక్కులకు,గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అసెంబ్లీ నియమాల పరిధిలో తగిన చర్యలు తీసుకుంటామని స్పీకర్ హామీ ఇచ్చారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన ప్రోటోకాల్ వివాదం పై కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీ స్పీకర్‌ను బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి ఫిర్యాదు చేశారు.

ఆయన వెంట ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, బత్తుల లక్ష్మారెడ్డి ఉన్నారు. ఆగస్టు 30న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన ఇరిగేషన్ సమీక్ష సమా వేశంలో సందర్భంగా మంత్రుల కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ఎమ్మెల్యే వేముల వీరేశంను వెళ్ళనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు.



బుధవారం త్యాగరాయగానసభలో ప్రొఫెసర్ కోదండరామ్‌ను సత్కరిస్తున్న తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య తదితరులు

## ఎమ్మెల్సీ పదవిని బాధ్యతగా భావిస్తా

### ఆత్మీయ సన్మానసభలో ప్రొఫెసర్ కోదండరామ్

**హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ పదవిని బాధ్యతగా భావిస్తానని తెలంగాణ శాసనమండలి సభ్యుడు, తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలను చట్టసభల్లో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నర్సయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఆత్మీయ పౌరసన్మాన సభ జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ సమకాలికుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ జనంలో ఉండే వ్యక్తి, జనంలో కోసం పనిచేసే వ్యక్తి కోదండరామ్‌కు ఎమ్మెల్సీ రావడం అభినందనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన టిజెఎస్ గ్రేటర్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య మాట్లాడుతూ కోదండరామ్‌ను సన్మానించడం అంటే తెలంగాణ సమాజాన్ని, ఉద్యమకారులను సన్మానించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ ఉపాధ్యక్షుడు బద్రుద్దీన్, ప్రధాన కార్యదర్శి బట్టల రామ్‌చందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మానేపల్లి లక్ష్మణ్, కోశాధికారి ఎస్.సురేశ్‌కుమార్, అధికార ప్రతినిధి నాకోటి రవికాంత్, ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్,నగర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, కె.రాజు, సుధాకర్, అజయ్‌గౌడ్, గుండెల్లి రవీందర్‌యాదవ్, వెంకటయ్య, పుష్ప, శాంతాయి, అశ్వత్, ఎల్లప్ప, హనుమంతుగౌడ్, మాణిక్యం, సుధాకర్, పవన్, గోవింద్ పాల్గొన్నారు.

# సింగపూర్‌లో ప్రధాని మోడీకి సాదర స్వాగతం

### భారత ప్రధాని గౌరవార్థం సింగపూర్ ప్రధాని విందు

### నేడు ఇరువురు అధినేతల మధ్య కీలక భేటీ

### సింగపూర్ సిఇఒలతోనూ ప్రధానిమోడీ సమావేశం



**సింగపూర్, సెప్టెంబరు 4:** తూర్పువైపు ఫోకస్ లక్ష్యంగా సాగుతున్న ప్రధాని నరేంద్రమోడీ తన రెండో పర్యటనగా సింగపూర్‌చేరుకున్నారు. తొలిరోజు బ్రూనై దేశంలో పర్యటించిన ప్రధాని అక్కడి రాజు బోల్కియాతో ద్వైపాక్షిక భేటీ నిర్వహించి అనంతరం సింగపూర్‌కు చేరారు. ప్రధాని లారెన్స్ వాంగ్‌ను కలుసుకున్నారు. ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే సింగపూర్ హోంమంత్రి కె.షన్ముగం ప్రధానిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మోడీ బసచేసే హోటల్‌వద్దప్రవాసభారతీయులు ప్రధానికి ఘన స్వాగతం పలికారు. అక్కడ మోడీకి స్వాగతం పలుకుతూ సాంప్రదాయకనృత్యాలు కూడా చేసారు. ప్రవాసభారతీయులను కలుసుకున్న సందర్భంలోనే నృత్యప్రదర్శనల్లో ప్రధానిమోడీ డోలు వాయించి అందరికి ఉత్తేజాన్నిచ్చారు. పలువురు మహిళలు ప్రధానికి రాఖీ కట్టారు. కొందరికి ఆశీస్సులు, మరికొందరికి కరచాలనం చేస్తూ ప్రధానిమోడీ ప్రవాసభారతీయుల్లో సంతోషం నింపారు. బుధవారం సాయంత్రం సింగపూర్‌ప్రధాని లారెన్స్ వాంగ్ భారతప్రధాని గౌరవార్థం ఇచ్చిన ప్రైవేటు విందులో ప్రధాని మోడీ, భారత ప్రతినిధిబృందం పాల్గొన్నారు. గురువారం ఇరువురు అధినేతలు భారత్‌సింగపూర్ వ్యూహాత్మక భాగస్వామ్యంపై కీలక చర్చలు జరుపుతారు. అలాగే ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలు కూడా వీరిచర్చల్లో ప్రస్తావనకు వస్తాయి. సింగపూర్ అధ్యక్షుడు, ఇతర ప్రముఖులతో ప్రధాని భేటీ అవుతారు.చ అలాగే ఎఇఎం సెమి కండక్టర్ పరిశ్రమను కూడా ప్రధాని సందర్శిస్తారు. అలాగే సింగపూర్ కంపెనీల సిఇఒలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. ఆరేళ్ల తర్వాత ప్రధానిమోడీ సింగపూర్ పర్యటనకు వచ్చారు. సింగపూర్‌తో భారత్‌కు రక్షణరంగ సహకారం ఎంతో పుష్కలంగా ఉంది. వాణిజ్యం, పెట్టుబడులపరంగా కూడా ఇటీవలి కాలంలో పెరిగాయి. ఏసియాన్ పరంగాచూస్తే సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగ స్వామిగా ఉంది.

## గురువులను ప్రజా ప్రభుత్వం సమున్నతంగా గౌరవిస్తోంది: సిఎం రేవంత్ రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్4:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విద్యావేత్త,మాజీ రాష్ట్రపతి భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బాధ్యత చాలా గొప్పదని సిఎం అన్నారు. దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టడంలో రాష్ట్ర సాధన ఉద్యమంలో అధ్యాపకులది కీలక పాత్ర అని,అలాంటి గురువులను ప్రజా ప్రభుత్వం సమున్నతంగా గౌరవిస్తోందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పత్రికా సమాచారశాఖ ఆధ్వర్యంలో వార్తలాప్ వర్క్‌షాపును ప్రారంభించి మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్,పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, పలువురు ఎమ్మెల్యేలు, తదితరులు

## ప్రభుత్వ పథకాలకు మీడియా చేయూత అవసరం

### మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లెలా మీడియా కృషి అవసరమని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సూచించారు. సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాల వారికి అందించేలా అధికారులు కృషి చేయాలని, ఆ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేరుతున్నాయా లేదా నిర్ధారించుకుని వార్తలు రాయాల్సిన బాధ్యత మాత్రం పాత్రికేయులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పత్రికా సమాచార శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో జర్నలిసులకు ఏర్పాటు చేసిన వార్తలాప్ -వర్క్‌షాపును ఎంపి ఈటల రాజేందర్ జ్యోతి వెలిగించి కలెక్టర్ గౌతమ్, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పిఐబి లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్‌షాపులను నిర్వహిస్తుందని దీనికి పిఐబి బృందాన్ని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర అదనపు డైరక్టర్ జనరల్ శృతిపాటిల్ స్వాగతోపన్యాసం చేశారు. రచన జర్నలిజం కలాశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్‌రావు మాట్లాడుతూ జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ ఖచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మంచి వార్తలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, తూంకుంట మున్సిపల్ ఛైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, డిసిఎంఎస్ వైస్‌ఛైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, పత్రికాసమాచార కార్యాలయ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, పిఐబి అధికారులు గాయిత్రి, శివచరణ్‌రెడ్డి, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల పింఛన్‌కట్!

### హిమాచల్ అసెంబ్లీలో బిల్లు ఆమోదం



**సిమ్లా, సెప్టెంబరు 4:** పార్టీ ఫిరాయింపులపై హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రెస్‌ప్రభుత్వం కీలకనిర్ణయాన్ని ప్రకటించింది. పార్టీలు మారిన ఎమ్మెల్యేలకు పింఛన్ సదుపాయాన్ని నిలిపివేయనున్నది. ఇందుకు సంబంధించినసవరణ బిల్లుకు రాష్ట్రశాసనసభ బుధవారం ఆమోదం తెలిపింది. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటును ఎదుర్కొన్న ఎమ్మెల్యేలకు ఈ కొత్తనిబంధన అమలవుతుంది. ఫిరాయింపులను అరికట్టేందుకు హిమాచల్‌ప్రదేశ్ శాసనసభ (సభ్యుల పింఛన్లు, అలవెన్సులు) సవరణ బిల్లు 2024ను రాష్ట్రముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు మంగళవారమే అసెంబ్లీలోప్రవేశపెట్టారు. ఈ బిల్లు సవరణలపై సుదీర్ఘంగాచర్చించిన తర్వాత బుధవారం ఓటింగ్ నిర్వహించి ఈ బిల్లును శాసనసభ ఆమోదించింది. ఏదైనా ఒక సమయంలో ఫిరాయింపు నిరోధక చట్టం కింద అనర్హత వేటును ఎదుర్కొన్న ఎమ్మెల్యేలు ఇకపై పింఛన్‌పొందే సదుపాయం ఉండదని ఈ బిల్లులో పొందుపరిచారు. హిమాచల్‌ప్రదేశ్‌చట్టాలప్రకారం ఐదేళ్లకాలంపాటు ఎమ్మెల్యేగా పనిచేసినశాసన సభ్యులకు నెలకు రూ.36 వేల పింఛన్ ఇస్తున్నారు. ఐదేళ్లకు మించి పదవీకాలం ఉన్న ఎమ్మెల్యేలకు ప్రతి ఏడాదికిరూ.వెయ్యిచొప్పున అదనంగా పింఛన్ అందచేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరిలోజరిగిన రాజ్యసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు బిజెపి అభ్యర్థికి అనుకూలంగా ఓటువేసారు. ఆ తర్వాత బడ్జెట్ సమావేశాల సమయంలోనూ పార్టీ విప్‌ను కాదని వీరుసభలకు హాజరుకాలేదు. దీనితో పార్టీ ఫిరాయింపుల చట్టం కింద వారిపై అనర్హత వేటుపడింది. తర్వాత జరిగిన ఉపఎన్నికల్లో వీరిలో ఇద్దరు మళ్లీ విజయం సాధించి సభలో ప్రవేశించారు. మిగిలిన నలుగురు ఓటమి పాలయ్యారు.

## పంట నష్టాలపై పక్కా లెక్కలు

### క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ సర్వే

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరద ముంపులో దెబ్బతిన్న పంటల పక్కా లెక్కలను రూపొందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించేందుకు వ్యవసాయ అధికారులు సర్వే ప్రారంభించారు. వర్షాలు, వరదల వల్ల జరిగిన పంట నష్టంపై అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తున్నారు. ఇందులో భాగంగా రైతు పేరు, తండ్రి పేరు, భూమి విస్తీర్ణం, ఏ పంట వేశారు. పెట్టిన పెట్టుబడి, ఏ మేరకు పంట నష్టం వాటిల్లింది, కౌలు దారులా లేక సొంత వ్యవసాయమా వంటి వివరాలను నమోదు చేసుకుంటున్నారు. కాగా ఈ లెక్కల ఆధారంగా ప్రభుత్వం ప్రకటించిన పరిహారం రైతులకు అందనుందని వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు.

# విద్యార్థికి దశ..దిశ గురువులే

### మంత్రి కొండా సురేఖ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** విద్యార్థికి దశ, దిశను చూపించే గురువు పాత్ర సమాజంలో అత్యున్నతమైందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సం దర్భంగా ఉపాధ్యాయులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో చదువు మాత్రమే అన్ని రకాల అణచివేతలు, నిర్బంధాల నుంచి స్వేచ్ఛను ప్రసాదిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యారంగంలో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పేందుకు గాను విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీంతో రాష్ట్ర విద్యారంగం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్న ఆశాభావాన్ని మంత్రి కొండా సురేఖ వ్యక్తం చేశారు.

## విద్యా కమిషన్ ఏర్పాటును స్వాగతించిన ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పాటును ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ స్వాగతించింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడు దల చేశారు. గడచిన పదేళ్లుగా రాష్ట్రంలోని యూనివర్శిటీలలో వైస్‌ఛాన్స్‌లర్ల నియామకం జరగలేదని, హైకోర్టు అక్షింతల తరువాత సర్కారు దారికి వచ్చిందని ఇది సరైంది కాదని పద్మనాభ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యవస్థ ను పటిష్టం చేయాలని ఆయన కోరారు.

## నెల జీతం విరాళంగా ప్రకటించిన బిఆర్‌ఎస్ ఎంపీలు,ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్4:** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జన జీవనం స్తంభించిపోయింది. ఈ వరదలకు అనేక మంది ప్రజలు ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకునేందుకు బిఆర్‌ఎస్ పార్టీ ఎంపీలు,ఎమ్మెల్యేలు ముందుకొచ్చారు. తమ వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక నెల జీతం విరాళంగా ప్రకటించారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం మేరకు బుధవారం సిద్దిపేటలో హరీశ్‌రావు విరాళాలను ప్రకటించారు. కాగా,ఖమ్మం జిల్లాలో వరద బాధితులకు బిఆర్‌ఎస్ పార్టీ అధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే.

# తెలుగు రాష్ట్రాలకు భారీగా వరద విరాళాలు

### రామోజీ గ్రూప్ రూ.5కోట్లు, ప్రభాస్ రూ.2కోట్లు, నాగార్జున రూ.కోటి

### జస్టిస్ ఎన్‌వి రమణ ఇరు రాష్ట్రాలకు రూ,10లక్షల చొప్పున విరాళం

### 2 రాష్ట్రాలకు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన సోనూసూద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్4:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపుతో వరద బాధితులను ఆదుకునేందుకు ఆపన్న హస్తాలు ముందుకు వస్తున్నాయి. దాతలు తమ శక్తిమేర ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందజేస్తున్నారు. రామోజీ గ్రూప్ మరోసారి తన పెద్ద మనసు చాటుకుంది. తెలుగు రాష్ట్రాల్లో బాధితుల సహాయార్థం రూ.5కోట్ల విరాళాన్ని ప్రకటించింది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు హీరో ప్రభాస్ రూ.2కోట్ల విరాళం ప్రకటించారు. వరదలకు గురైన ప్రాంతాల్లో ప్రజలకు భోజనాలు,నీళ్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అక్కినేని నాగార్జున రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి రూ.కోటీ విరాళం ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి రామ్‌చరణ్ రూ.1 కోటీ విరాళం ప్రకటించారు. ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తెలుగు రాష్ట్రాలకు చెరో కోటీ రూపాయాలతో పాటు ఏపీలో 400 పంచాయతీలకు రూ.4కోట్లు ప్రకటించనిట్లు తెలిపారు. అల్లు అర్జున్ కూడా ఏపికి,తెలంగాణకు చెరో రూ.50 లక్షల చొప్పున విరాళం ప్రకటించారు. వరద బాధితులను ఆదుకునేందుకు హెరిటేజ్ ఫుడ్స్ చైర్మన్ నారా భువనేశ్వరి సైతం తెలుగు రాష్ట్రాలకు విరాళం ప్రకటించారు. ఏపీ,తెలంగాణ రాష్ట్రాలకు చెరో కోటీ రూపాయల చొప్పున ఆమె విరాళం ప్రకటించారు. మెగాస్టార్ చిరంజీవి సైతం తెలుగు రాష్ట్రాల్లో వరద ప్రభావం కారణంగా ప్రజలు పడుతున్న కష్టాలపై ఆవేదన వ్యక్తం చేశారు. తన వంతు సాయంగా తెలుగు రాష్ట్రాలకు చెరొక రూ.50లక్షలు విరాళంగా ప్రకటించారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్ రూ.కోటీ విరాళంగా ప్రకటించి,చెక్‌ను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు ఆసుపత్రి ఆపరేటర్స్ చీఫ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం అందజేశారు. తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితుల సహాయార్థం సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ ఇరు రాష్ట్రాల్లో రూ.10లక్షల చొప్పున విరాళం అం దజేశారు. ప్రముఖ నటుడు సోనూసూద్ తెలుగు రాష్ట్రాలకు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. మంచినీరు,ఆహారం,మెడికల్ కిట్స్ అందివ్వడంతో పాటు తాత్కాలిక షెడ్స్ ఏర్పాటు చేసేందుకు తన బృందం కృషి చేస్తుందన్నారు.

## సూర్యాపేట్‌లో విద్యుత్‌కు భారీ నష్టం

### దక్షిణ తెలంగాణ పంపిణీ సంస్థ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** భారీ వర్షాలు, వరదలు కారణంగా రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట్ జిల్లాలో తమ శాఖకు భారీనష్టం వాటిల్లిందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండి ముషారఫ్ ఫరూఖీ వెల్లడించారు. మొత్తం 2,127 విద్యుత్ స్థంభాలు నేలకొరగడంతో పాటు, 319 ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయాయన్నారు. వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. కోదాడలో వరద ప్రభావతో దెబ్బతిన్న రామాపురం, ఎంబీ గూడెం సబ్ స్టేషన్లు, ఇతర విద్యుత్ నెట్వేర్క్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈదురు గాలుల కారణంగా చెట్లు, కొమ్మలు విరిగి విద్యుత్ సంస్థంభాలపై పడటంతో 15/33 కేవీ పోల్స్, 1,074/ 11 కెవీ పోల్, 1,038 ఎల్‌టి పోల్స్ దెబ్బతిన్నాయన్నారు. అంతేకాకుండా నాలుగు సబ్ స్టేషన్లు వరద ముంపునకు గురయ్యాని, యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని వివరించారు.

# పవర్ లూం క్లస్టర్‌లను మంజూరు చేయండి

### కేంద్ర టెక్స్టైల్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కలిసిన బండి సంజయ్

**హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సిరిసిల్లాలో పవర్‌లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కోరారు. బుధవారం కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలు అంశాలను వివరించారు. అదేవిధంగా ముడిసరుకు ఖర్చుల కారణంగా నేతలన్నలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సబ్సిడీని 80శాతానికి పెంచాలన్నారు. సిరిసిల్లలో పవర్‌లూం క్లస్టర్‌ను ఏర్పాటు చేయడం వల్ల వేలాది మంది నేత కార్మికులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి మేరకు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. యార్న్ డిపో ఏర్పాటుతో పాటు పవర్‌లూం క్లస్టర్ మంజూరుపై చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చారు.

80శాతం సబ్సిడీ, పావులా వడ్డీకే రుణాలు వంటి అంశాల అమలు సాధ్యాసాధ్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

## 'హైడ్రా 'పేరుతో వసూళ్లకు పాల్పడితే జైలుకే : కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను చెరబట్టి వాటిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతుంది. అయితే కొందరు దీని పనితీరును తప్పుదోవ పట్టించేందుకు హైడ్రా పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడుతున్నారు. అలాంటి వారికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. గతకొద్దిరోజులుగా ట్రైసిటీ పరిధిలో హైడ్రా విభాగం విస్తృతంగా అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న క్రమంలో కొంతమంది వ్యక్తులు సామాజిక కార్యకర్తల ముసుగులో బిల్డర్లను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. బఫర్ జోన్,ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలు చేపడుతున్నారని ,హైడ్రాకు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరిస్తున్నారని ఇలాంటి వారి చేతిలో మోసపోవద్దని ప్రజలకు సూచించారు. హైడ్రా విభాగంలోని ఉన్నతాధికారులతో కలిసి దిగిన ఫోటోలను చూపించి సమస్య రాకుండా చూస్తామని అపార్ట్‌మెంట్‌లు, నివాసగృహాల యజమానుల వద్దనుంచి డబ్బు లు వసూలు చేస్తున్నట్లు తమదృష్టికి వచ్చిం దన్నారు. ఈవిషయంలో హైడ్రా మరింత కఠి నంగా వ్యవరిస్తుందని ఎవరైనా బెదిరింపులు, అక్రమ వసూళ్లకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ విభాగాలైన రెవెన్యూ, మున్సిపల్ నీటిపారుదల విభాగాలతో పాటు హైడ్రా విభాగానికి చెందిన అధికారులు ,సిబ్బంది సైతం ఎవరైనా హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైడ్రా పేరుతో డబ్బు కావాలని ఒత్తిడి చేస్తే ప్రజలు, బిల్డర్లు తక్ష ణమే స్థానిక పోలీస్ స్టేషన్‌లోగానీ, ఎస్పీ,సిపికి లేదా హైడ్రా కమిషనర్, ఏసిబికి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ విప్లవ్ సామాజిక కార్యకర్త ముసుగులో ఒబిల్డర్ వద్ద బెదిరింపులకు పాల్పడగా విచారణ జరిపి అతన్ని సంగారెడ్డి పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులందరికీ పరిహారం

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, సెప్టెంబరు4, ప్రభాతవార్త:** వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో పంటలు నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందిస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు భరోసా ఇచ్చారు. పంట నష్టాలపై ప్రస్తుతం సర్వే జరుగుతోందని, వాటి వివరాలు అందిన వెంటనే పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ రుణ మాఫీ చేశామనే సంతోషం తమకు కొన్ని రోజులుగా లేదన్నారు. రైతుల భారాన్ని తొలగించామనే సంతృప్తితో ఉన్న సమయంలో ఇంతలోనే వరదల రూపంలో విపత్తు వచ్చి రాష్ట్ర ప్రజలను అల్లకల్లోలం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వర్షాల కారణంగా రాష్ట్రంలోనే ఎక్కువగా ఖమ్మం, ఆతర్వాత సూర్యాపేట్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంట నష్టం వాటిల్లిందని వివరించారు. రాష్ట్రంలో వరదలు, వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, కాలువలకు మరమ్మతులు చేస్తామన్నారు. ప్రధానంగా మున్నేరు వరదలతో ఖమ్మం జిల్లా లోని 10 డివిజన్లు నీటమునిగాయని, విద్యుత్‌ను పునరుద్ధరించే పనులు జరుగుతున్నాయని చెప్పారు.

# తెలంగాణ, ఎపిలో కేంద్రం ఏరియల్ సర్వే

### భారీ వర్షాల నష్టాన్ని అంచనా వేయాలని కేంద్ర హోంమంత్రిని కోరిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్

**హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** భారీ వర్షాలతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో భారీగా నష్టం వాటిల్లిన నేపథ్యంలో ఏరియల్ సర్వే చేయించాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు కోరారు. ఈ విషయంపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ఎన్‌డిఆర్‌ఎఫ్ నిధుల వినయోగం, మంజూరుపై విషయాన్ని కూడా అమిత్ షా దృష్టికి తీసుకుని వెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. అమిత్ ఆదేశాలతో కేంద్ర హోంశాఖ డైరక్టర్ అశిష్‌గవాయ్ ఉత్తర్వులు జారీ చేశారు. అకౌంటెంట్ జనరల్ నివేదిక ప్రకారం రాష్ట్రం వద్ద రూ.1345 కోట్ల ఎన్‌డిఆర్‌ఎఫ్‌నిధులు ఉన్నట్లు ఉత్తర్వుల్లో కేంద్రం వెల్లడించింది.జాతీయ విపత్తు నిధికి సంబంధించి కేంద్రం ఎప్పటికప్పుడు తన వాటాను విడుదల చేస్తుందన్నారు. రాష్ట్రం వద్ద ఉన్న ఎన్‌డిఆర్‌ఎఫ్ నిధులను వాడుకోవాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం నిధుల వినియో గంపై యుటిలైజేషన్ సర్టిఫికెట్ సమర్పించకపోవడం వల్లే ఈ యేడాది జూన్‌లో రావాల్సిన రూ.208.40కోట్లు విడుదల చేయలేదని పేర్కొంది. యుటిలైజేషన్ సర్టిఫికెట్ సమర్పించినవెంటనే నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్దంగా ఉందని వెల్లడించారు.

## కరెంట్ పునరుద్ధరణ చేపట్టండి

### విద్యుత్ సంస్థలకు భారీ నష్టం

### ఇంధన శాఖ మంత్రి విక్రమార్క



**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న కరెంటు సరఫరా పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఇంధన శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ బుధవారం సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ వరదల కారణంగా విద్యుత్ సంస్థలకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. నష్టం అంచనాల్లో ఖచితత్వం, స్పష్టత ఉండేలా జాగ్రత్తలు తీసుకుని తదుపరి నివేదికలు రూపొందించాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ విషయంలో ఏ సమస్య వచ్చినా విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) సిఎండిల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. విద్యుత్ పునరుద్ధరణ విషయంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది భద్రతా చర్యలు తీసుకుని పని చేయాలన్నారు. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవచ్చని అప్రమత్తం చేశారు. ప్రతీ వినియోగదారునిపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ సిఎండి రోనాల్డ్ రోస్, జేఎండి శ్రీనివాస్ తదితరులు హాజరు కాగా, వరదలతో విద్యుత్ శాఖకు జరిగిన నష్టాలను పరిశీలిస్తున్న పంపిణీ సంస్థల సిఎండిలు ఫరూఖీ, వరుణ్‌రెడ్డిలు ఆయా ప్రాంతాల నుండి లైవ్‌లో పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రకటించిన కేంద్రం: తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు ఎంపిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 4:** జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులజాబితా 2024ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. భారత్‌లోని అన్ని రాష్ట్రాల ఉత్తమ ఉపాధ్యాయులుగా మొత్తం 50 మందిని ఎంపిక చేయగా, అందులో తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. తెలంగాణ నుంచి తాడూరి సంపత్‌కుమార్, పెసర ప్రభాకర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్‌నుంచి కునాటి సురేష్,మిడ్డీ శ్రీనివాసరావులు ఉన్నారు. 50 మందిలో 34 మంది పురుషులు, 16 మహిళా ఉపాధ్యాయులు ఉన్నారు.వీరిలో ఇద్దరు వికలాంగ ఉపాధ్యాయులు ఉన్నారు.రాష్ట్రస్థాయిలో 47మంది ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం ఎంపిక చేసింది.

# 67 మందితో హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు తొలిజాబితా



**చండీగఢ్,సెప్టెంబరు 4:** హర్యానా అసెంబ్లీకి జరిగే ఎన్నికలకోసం భారతీయ జనతాపార్టీ మొదటి జాబితాను విడుదలచేసింది. మొత్తం 90 నియోజకవర్గాలకుగాను 67 నియోజకవర్గాల అభ్యర్థులను ఖరారుచేసింది. ముఖ్యమంత్రి నాయిబ్‌సింగ్‌సైనీ ఈసారి లాద్వా నియోజకవర్గంనుంచే పోటీచేస్తున్నారు. అలాగే మాజీ హోంమంత్రి అనిల్‌విజ్‌కుసైతం టికెట్ ఇచ్చారు. బిజెపి అభ్యర్థిగా అంబాలా కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి పోటీచేస్తారు. మూడుసార్లు వరుసగా ఆయన ఇదేస్థానంనుంచి పోటీచేసారు. మనోహర్‌లాల్ ఖట్టర్‌స్థానంలో బాధ్యతలు స్వీకరించిన నాయిబ్‌సింగ్ సైనీ కర్నాల్‌స్థానంనుంచి గెలిచారు. అప్పటివరకూ ఆయన కురుక్షేత్ర ఎంపిగా కొనసాగారు. ఇక బరిలో ఇతర అభ్యర్థులు అంబాలా మేయర్ కేంద్రమాజీ మంత్రి వినోద్‌శర్మ భార్య శక్తిరాణి శర్మ కల్కా స్థానంనుంచి పోటీచేస్తున్నారు. రాణిశర్మ జెస్సికలాల్ హత్యకేసులో నిందితుడయిన మనుశర్మ తల్లి కావడం విశేషం. కాంగ్రెస్‌కు రాజీనామాచేసి బిజెపిలో చేరిన శృతిచౌదరి ఆమె తల్లిరాజ్యసభ ఎంపి కిరణ్‌చౌదరిలు తోషంనుంచి పోటీ చేస్తున్నారు. ఇక జెజెపినుంచి మూడుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచిన వారికి బిజెపి టికెట్లు ఇచ్చింది. దేవేం దర్‌సింగ్ బబ్లీ తోహానా, రామ్‌కుమార్ గౌతమ్ సఫిదాన్,అనూప్‌ధనక్ ఉక్లానా సీట్లనుంచి పోటీచేస్తారు. ఇక దీపక్ హుడా మేహంనుంచి పోటీచేస్తున్నారు. భారత కబడ్డీ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా హుడా పనిచేసారు. కేంద్ర మంత్రి ఓంప్రకాష్ ధనకర్ బద్లీ స్థానానికి పోటీచేస్తు న్నారు. బిజెపి హైకమాండ్ ఈసారి కొందరు ఎమ్మెల్యేలను పక్కనపెట్టింది. కొందరు మంత్రులు కూడా ఈ జాబితాలో ఉన్నారు. వారిలో ఎనిమిది మంది మహిళలుండటం విశేషం. ఎంపి నవీన్‌జిం దాల్ తల్లి సావిత్రి జిందాల్ హిసార్‌నుంచి పోటీచేస్తారని భావించారు. అయితేపార్టీప్రస్తుత ఎమ్మెల్యే కమల్ గుప్తాకే ప్రాధాన్యం ఇచ్చింది. ఈసారి హర్యానాలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు అటు కాంగ్రెస్ ఇటు బిజెపికి కీలకంగా నిలిచాయి. మొత్తం 90 స్థానాలకు జరిగే ఎన్నికల్లో మాదే గెలుపు అని రెండుపార్టీలు చెప్పుకుంటున్నాయి. గతంలో జరిగిన పది లోక్‌సభ స్థానాల్లో ఐదుస్థానాలు కాంగ్రెస్ గెలుచుకోవడంతో పార్టీకి ఈసారి పాలనపగ్గాలు ఖాయం అన్న రీతిలో భారీ ఎత్తునప్రచారం నిర్వహిస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకతను సొమ్ముచేసుకోవాలని, రైతుల సమస్యలకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ ఆ వర్గం ఓటుబ్యాంకును పరిరక్షించుకునే ప్రయత్నాలు చేస్తోంది.

## రాష్ట్రంలో 7, 17 తేదీల్లో సెలవులు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ఈ నెలలో 7, 17 తేదీను సెలవు దినాలుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. మిలాద్ ఉన్ నబీ, వినాక చతుర్థి పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. ఈ నెల 7వ తేదీన వినాయక చతుర్థి, అదేవిధంగా 17వ తేదీన మిలాద్ ఉన్ నబీకి సెలవు ఇస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో వెల్లడించింది. అయితే తెలంగాణ సాధారణ సెలవుల క్యాలెండర్ ప్రకారం ఈ నెల 7వ తేదీన వినాయక చవితి, 16వ తేదీన మిలాద్ ఉన్ నబీకి సెలవు ఇచ్చింది. నెల వంక దర్శనం తేదీని బట్టి మిలాద్ ఉన్ నబీ సెలవు తేదీలో మార్పు చోటు చేసుకుంది.

## రూ.2,500 కోట్ల రుణం తీసుకున్న సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత నెలలో తొలిసారిగా 2,500 కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను బహిరంగ మార్కెట్‌లో వేలం వేయడం ద్వారా ఈ మొత్తాన్ని సేకరించింది. దీంతో డిసెంబరు 12వ తేదీ నుండి ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎనిమిది నెలల్లో మొత్తం 44,618 కోట్ల రూపాయల చొప్పున రుణం తీసుకుంది. కాగా ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 62,012 కోట్ల రూపాయల మేర రుణాలను సమీకరించాలని అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. బహిరంగ మార్కెట్లో 57,112 కోట్ల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం నుండి 3,900 కోట్ల రూపాయలు, ఇతర రుణాల రూపంలో 1,000 కోట్ల రూపాయల చొప్పున రుణం సమీకరించనున్నట్లు బడ్జెట్ అంచనా ప్రతిపాదనల్లో వెల్లడించింది.

# 'విశ్వం' టీజర్ లాంచ్ ఈవెంట్

గోపీచంద్, శ్రీను వైట్ల, టిజి విశ్వప్రసాద్, పీపుల్ మీడియాఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ 'విశ్వం' హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్ విడుదల, అక్టోబర్ 11న థియేట్రికల్ రిలీజ్. డైరెక్టర్ శ్రీను వైట్ల కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను డీల్ చేయడంలో ఎక్స్‌పర్ట్. ముఖ్యంగా కామెడీని హ్యాండిల్ చేయడంలో దిట్ట. కెవి గుహన్ సినిమాటోగ్రఫీ ప్రత్యేకంగా నిలిచింది. విశ్వం' అక్టోబర్ 11న దసరాకి విడుదల కానుంది. పండగ సీజన్‌లో ఇది పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వుండబోతోంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో గోపీచంద్ మాట్లాడుతూ.. "విశ్వప్రసాద్‌గారికి థాంక్స్. ఆయన లేకపోతే ఈ సినిమా ఇంత స్మూత్‌గా అయ్యేది కాదు. శ్రీను వైట్ల గారితో సినిమా చేయాలని చాలా ఇయర్స్ నుంచి అనుకుంటున్నాను. వన్ ఇయర్ బ్యాక్ ఆయన్ని ఓ పార్టీలో కలవడం, సినిమా చేద్దామని అనుకోవడం, అక్కడి నుంచి మా జర్నీ స్టార్ట్ అయ్యింది. నేను చాలా మంది డైరెక్టర్స్‌తో వర్క్ చేశాను. టీం అంతా చాలా హార్డ్ వర్క్ చేశాం. ఈ సినిమా డెఫినెట్‌గా మంచి హిట్ అవుతుందనే నమ్మకం వుంది" అన్నారు. డైరెక్టర్ శ్రీను వైట్ల మాట్లాడుతూ.. ప్రేక్షకులు నా నుంచి ఏం కోరుకుంటారో మారుతున్న టైమ్‌ని దృష్టిలో పెట్టుకొని ఒక ఫ్రెష్ థీమ్, చాలా లేయర్స్‌తో ప్రాపర్ బ్లెండ్‌తో చేసిన కమర్షియల్ సినిమా ఇది.



వేణు దోనేపూడి గారితో సినిమా స్టార్ట్ అయ్యింది. తర్వాత విశ్వగారు స్ట్రాంగ్ సపోర్ట్‌గా వచ్చారు. వారికి థాంక్స్. అవుట్‌పుట్ చూసి అందరూ హ్యాపీగా వున్నారు. నాకు సపోర్ట్ చేసిన గోపి గారికి థాంక్స్. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ..యుఎస్‌లో శ్రీను వైట్ల గారి సినిమాల నుంచే స్టార్ట్ చేశాను. వెంకీ నుంచి ఇప్పటి వరకూ ఆయన సినిమాలు ఫాలో అవుతున్నాం. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ని ప్రొడ్యూస్ చేయడం ఆనందంగా వుంది. గోపి గారితో ఇది మా రెండో సినిమా. తప్పకుండా అందరినీ అలరిస్తుంది' అన్నారు. నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ.. ఈ విజయదశమికి విజయఢంకా మోగించడానికి వస్తున్నాం. శ్రీను వైట్ల గారు గోల్డెన్ హాండ్స్. ఆయన దర్శకత్వంలో చిత్రాలయం స్టూడియోస్ లాంచ్ కావడం ఆనందంగా వుంది. విశ్వప్రసాద్ గారితో కలసి ఈ ప్రాజెక్ట్ చేయడం హ్యాపీగా వుంది. గోపీచంద్ గారికి థాంక్స్. కచ్చితంగా బిగ్ హిట్ కొట్టబోతున్నాను' అన్నారు.

# చిరంజీవి రూ.కోటి విరాళం

ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తమ వంతు సాయం అందించడానికి హీరో చిరంజీవి ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారు. ఈ విషయం పలుసార్లు నిరూపితమైంది. చిరంజీవి ఐ అండ్ బ్లడ్ సెంటర్‌ను స్థాపించి ఇప్పటికే ఎందరికో అండగా నిలిచిన చిరంజీవి.. ప్రజలపై ప్రకృతి కన్నెర్ర చేసినప్పుడల్లా ఇండస్ట్రీ తరపు నుంచి నేనున్నా అంటూ సాయం చేయడానికి ముందుకు వస్తుంటారు. కరోనా సమయమైనా, హూదూద్ తుపాను సమయంలోనైనా.. ప్రజలు ఇబ్బంది కర పరిస్థితుల్లో ఉన్నారంటే తనవంతు అండదండలను అందించడమే కాకుండా తన అభిమానులను సైతం అండగానిలవమని చెప్పి స్ఫూర్తినిస్తుంటారుచిరంజీవి.



తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే కాదు.. ఇతరరాష్ట్రాల్లోని వారు ఇబ్బందుల్లో ఉన్నా ఆయన స్పందించి తన గొప్పమనసుని చాటుకున్న సందర్భాలు కోకొల్లలు. ఇటీవల కేరళరాష్ట్రంలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి భారీ ప్రాణనష్టం జరిగినప్పుడు కూడా.. విచారాన్ని వ్యక్తం చేయడమే కాకుండా చిరంజీవి తన కుటుంబం తరపు నుంచి కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించడమే కాకుండా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ప్రత్యేకంగా కలిసి చెక్‌ను అందించి వచ్చిన సంగతి తెలిసిందే.గత కొన్ని రోజులుగా తెలుగురాష్ట్రాల ప్రజలు వరదలకారణంగా తీవ్రంగా నష్టపోయారు. వీరిని ఆదుకోవడానికి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కష్టపడుతున్నాయి. వీరికి తెలుగు చిత్ర పరిశ్రమ బాసటగా నిలుస్తోంది. ఈ క్రమంలో చిరంజీవి తన వంతు సాయంగా ఆంధ్రద్రేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 50 లక్షలు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 50 లక్షలను వరద బాధితుల సహాయార్థం విరాళంగా ప్రకటించారు. 'తెలుగు రాష్ట్రాల్లో వరద ప్రభావం వల్ల ప్రజలకు కలిగిన, కలుగుతున్న కష్టాలు నన్ను కలిచివేస్తున్నాయి. పదుల సంఖ్యలో అమాయక ప్రాణాలుకోల్పోవడం ఎంతో విషాదకరం. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల నిర్దేశంలో రెండు ప్రభుత్వాలు శాయశక్తులా పరిస్థితిని మెరుగు పరచ డానికి కృషి చేస్తున్నాయి.

# అక్కినేని కుటుంబం రూ. కోటి సాయం



శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఆపదలో ఆదుకోవడానికి, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు అండగా నిలవడానికి ఎప్పుడూ ముందుంటారు. వరద బాధితులని ఆదుకు నేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్య మంత్రుల సహాయ నిధికి చెరో యాభై లక్షల రూపాయలను విరాళంగా అందిస్తున్నాం."ఈ సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజల కు అండగా నిలుస్తాము. వరద దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. ప్రజలకు తక్షణ సహాయం చేరాలని కోరుకుంటున్నాం. బాధిత ప్రజలు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం" విశాఖపట్నంలోని అలుఫ్లోరైడ్ లిమిటెడ్,హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్, అక్కినేని కుటుంబానికి చెందిన గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఈ డొనేషన్‌ని అందజేస్తున్నాయి.

# రెబెల్ స్టార్ ప్రభాస్ రూ.2 కోట్ల విరాళం



రెబెల్ స్టార్ ప్రభాస్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. భారీ వర్షాలు, వరదలతో ఇబ్బందులు పడుతున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అండగా నిలబడేందుకు ముందుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం ప్రభాస్ 2 కోట్ల రూపాయల విరాళం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు కోటి రూపాయలు, తెలంగాణకు కోటి రూపాయల చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రభాస్ డొనేషన్ ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలకే కాదు, దేశంలో ఏర్పడే ప్రకృతి విపత్తుల పట్ల స్పందిస్తూ తన వంతు బాధ్యతగా భారీ విరాళాలు ఇస్తుంటారు ప్రభాస్. ఇటీవల కేరళ వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో బాధితులను ఆదుకునేందుకు ప్రభాస్ 2 కోట్ల రూపాయల విరాళం ప్రకటించారు. ప్రభాస్ ప్రస్తుతం "ది రాజా సాబ్" మూవీతో పాటు హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ భారీ పాన్ ఇండియా మూవీ చేస్తున్నారు. మరికొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ ప్రభాస్ లైనప్‌లో ఉన్నాయి.

# పవన్ కళ్యాణ్ రూ.6 కోట్ల భారీ విరాళం

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన విధ్వంసాన్ని చూసి చలించిపోయిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భారీ విరాళం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 1 కోటి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 1 కోటి విరాళం అందించనున్నారు. అలాగే పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నందున, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరద ముంపు బారిన పడ్డ 400 పంచాయతీలకు ఒక్కో పంచాయతీకి రూ. 1 లక్ష చొప్పున మొత్తం రూ. 4 కోట్లు విరాళం ఇవ్వాలని నిర్ణయించారు. మొత్తంగా, పవన్ కళ్యాణ్ ఇరు తెలుగు రాష్ట్రాలకు కలిపి వ్యక్తిగతంగా రూ. 6కోట్ల భారీమొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. అలాగే, ఆంధ్రప్రదేశ్



# అల్లు అర్జున్ రూ.కోటి విరాళం

ఉపసామాజిక సేవలతో పాటు, ఎవరికైనా ఆపద వస్తే ఆపన్న హస్తం అందించే వారి జాబితాలో ముందుటారు హీరో అల్లు ఆర్జున్. ఇంతకు ముందు పలుమార్లు తన సహాయంతో మంచి మనసు చాటుకున్న ఈ కథానాయకుడు మరోసారి తన ఉదారతను చూపాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరద ముంపులో చిక్కుకుని సహాయం కోసం ఎదురుచూస్తున్న వరద బాధితుల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అహర్నిశలు శ్రమిస్తూ వారిని ఆదుకుంటున్నాయి. ఇక వరద వల్ల సర్వం కోల్పోయిన బాధితుల కోసం హీరో అల్లు అర్జున్ ఏపి, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి తన వంతు సహాయంగా కోటి రూపాయల విరాళం అందించడానికి ముందుకు వచ్చారు. వరదల వల్ల తీవ్రంగా నష్టపోవడం తనకు ఎంతో బాధను కలిగిస్తుందని, అందరూ త్వరితగతిన ఈ విపత్తు నుండి బయటపడాలని ఆ దేవుడిని కోరుకుంటున్నానని తెలిపారు అల్లు అర్జున్. ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్ మంత్రిగా రాష్ట్రంలోని ప్రతి వరద ప్రభావిత ప్రాంతం వద్ద సహాయక చర్యలను పర్యవేక్షిస్తుండడంతో పాటు, ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు.



## కీర్తి శెట్టి నయా లుక్



# 'శ్వాగ్' అక్టోబర్ 4న గ్రాండ్ రిలీజ్

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు వైవిధ్యమైన పాత్రలతో అదరగొడుతున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఆకట్టుకునే సబ్జెక్ట్‌లను బ్యాలెన్స్ చేయడంలో పేరుపొందిన శ్రీవిష్ణు సూపర్ హిట్ 'రాజ రాజ చోరా' తర్వాత డైరెక్టర్ హసిత్ గోలీతో తన సెకండ్ కొలాబరేషన్‌గా 'శ్వాగ్'తో అలరించబోతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా, మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ అప్‌డేట్‌తో వచ్చారు. దసరాకి దాదాపు 10 రోజుల ముందుగా అక్టోబర్ 4న 'శ్వాగ్' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది. పండుగ సెలవులు సినిమాకు ఫేవర్‌గా ఉండబోతున్నాయి. సినిమా విడుదలకు దాదాపు నెల రోజుల సమయం ఉంది. రెగ్యులర్ అప్‌డేట్‌లతో రావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.'శ్వాగ్' పాజిటివ్ రిపోర్ట్స్‌తో దూసుకుపోతోంది. పోస్టర్లు, ఫస్ట్ సాంగ్, రేజర్ వీడియో,టీజర్‌కు ట్రెమండస్ రిస్పాన్స్ వచ్చింది. యూనిక్ కంటెంట్ ప్రేక్షకులని ఎట్రాక్ట్ చేస్తోంది.ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా, మీరాజాస్మిన్, సునీల్, దక్ష నాగార్కర్, శరణ్య ప్రదీప్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. వేదరామన్ శంకరన్ సినిమాటోగ్రాఫర్ కాగా, వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. జిఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్ కాగా, నందు మాస్టర్ స్టంట్స్ నిర్వహిస్తున్నారు. నటీనటులు: శ్రీవిష్ణు, రీతూ వర్మ, మీరా జాస్మిన్, దక్ష నాగార్కర్, శరణ్య ప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోపరాజు రమణ, సాంకేతిక సిబ్బంది: నిర్మాత: టిజి విశ్వప్రసాద్, రచన-దర్శకత్వం: హసిత్ గోలి, సహ నిర్మాత: వివేక్ కూచిబొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతి ప్రసాద్, సినిమాటోగ్రాఫర్: వేదరామన్ శంకరన్, సంగీతం: వివేక్ సాగర్, ఎడిటర్: విప్లవ్ నైషధం, ఆర్ట్ డైరెక్టర్: జిఎం శేఖర్, స్టైలిస్ట్: రజనీ, కొరియోగ్రఫీ: శిరీష్ కుమార్, స్టంట్స్: నందు మాస్టర్, పబ్లిసిటీ డిజైన్స్: భరణిధరన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనునాగవీర, లిరిక్స్: భువనచంద్ర, రామజోగయ్య శాస్త్రి, జొన్నవిత్తుల, నిఖిలేష్ సుంకోజీ, స్వరూప్ గోలి, సౌండ్ డిజైన్: వరుణ్ వేణుగోపాల్, కో-డైరెక్టర్: వెంకీ సురేందర్ (సూర్య), విఎఫ్ఎక్స్ అండ్ డిఐ: దక్కన్ డ్రీమ్స్, కలరిస్ట్: కిరణ్, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: వి మోహన్ జగదీష్ (జగన్).



# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 'శ్లోక' ఫస్ట్‌లుక్

ప్రముఖ రచయిత, దర్శకుడు జనార్ధన మహర్షి స్వీయ దర్శకత్వంలో సర్వేజనాః సుఖినోభవంతు ఫిలింస్ పతాకంపై జనార్ధన మహర్షి కుమార్తెలు శ్రావణి, శర్వాణిలు నిర్మాతలుగా తెరకెక్కుతున్న సంస్కృత చిత్రం 'శ్లోక'. హీరోయిన్ రాగిణి ద్వివేది ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రమిది. రుద్రభూమిలోకి (స్మశానంలోకి) వెళ్లి ప్రకృతి ఆకృతితో మాట్లాడుతూ ఉండే ప్రత్యేకమైన యువతి పాత్రలో 'శ్లోక' చిత్రంలో కనిపించనున్నారు రాగిణి. సెప్టెంబర్ 5వ తేది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మా చిత్రాన్ని సంస్కృత టీచర్స్‌కి అంకితమిస్తున్నాం అన్నారు చిత్ర దర్శకులు మహర్షి. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు జనార్ధన మహర్షి మాట్లాడుతూ- 'ఇప్పటి వరకు సినిమాలోని కీలకమైన రుద్రభూమి సన్నివేశాలను బెంగుళూరు, మైసూర్‌లో జరిగిన షెడ్యూల్స్‌లో తెరకెక్కించాం. రాగిణితో పాటు కీలకమైన అనేక సన్నివేశాలను దేశంలోనే పురాతనమైన అనేక స్మశానాలలో షూటింగ్ జరుపుకోవడం జరిగింది. ఎన్నో వ్యయప్రయాసల కోర్చి ఈ స్మశానాలలో షూటింగ్ చేయటం జరిగింది. ఈ స్మశానాల ప్రత్యేకత ఏంటో సినిమా చూస్తేనే తెలుస్తుంది. సంస్కృతంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అనేక భారతీయ భాషల్లో డబ్బింగ్ చేయటం జరుగుతుంది. ఒక సంస్కృత విద్యార్థిగా సినిమాని సంస్కృతంలో తీస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. భారతీయుల గొప్పతనానికి ప్రతీకైన సంస్కృత భాషని మరింత ప్రపంచ ప్రసిద్ధం చేయాలన్నది మా వంతుగా నా లక్ష్యం. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి చిత్రాలు సంస్కృతంలో తీస్తాను" అన్నారు. ఈ చిత్రంలో రాగిణి ద్వివేది, తనికెళ్ల భరణి, వజ్రేశ్వరి కుమార్, గురుదత్, జాక్‌మంజు, సూరప్పబాబు, ఆదిత్య, బద్రి దివ్యభూషణ్, సందీప్ మలాని తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి రచయిత-సంగీత దర్శకుడు-దర్శకుడు-జనార్ధన మహర్షి.బ్యానర్- సర్వేజనాః సుఖినోభవంతు, నిర్మాతలు -శ్రావణి, శర్వాణి, కోడైరెక్టర్-శివ సుబ్రహ్మణ్యం, డిఓపి-శివ మల్లాల, ఎడిటర్- శ్యామ్ వాడవల్లి, పిఆర్ఓ-మూర్తి.



# సెప్టెంబర్ 6న 'స్పీడ్ 220' రిలీజ్

గణేష్, హేమంత్, ప్రీతి సుందర్, జాహ్నవి యాక్ట్ చేసిన చిత్రం 'స్పీడ్ 220'. తాజాగా ఈ సినిమా విడుదలవుతున్న సందర్భంగా ఫిలిం ఛాంబర్‌లో చిత్ర యూనిట్ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు కె.ఫణి, యం.సూర్య నారాయణ అండ్ యం.దుర్గారావులు మాట్లాడుతూ, "నేటి యువతకు మంచి మెసేజ్‌తో పాటు మంచి ఎంటర్‌టైన్‌మెంట్‌గా వుంటుంది. ఇద్దరు హీరోలు పోటాపోటీగా చాలా బాగా నటించారు.. తెలుగు ప్రేక్షకులకు కావాల్సిన కథనం ఈ చిత్రంలో వుంది. "స్పీడ్ 220"



సెప్టెంబర్ 6న వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ అవుతోంది.ఫ్యామిలీ, యూత్ అందరూ ఈ చిత్రాన్ని చూసి ఎంజాయ్ చేయొచ్చు. కథ వినిన వెంటనే మా విజయలక్ష్మి ప్రొడక్షన్ సంస్థ ద్వారా సినిమా నిర్మించాలి అని డిసైడ్ అయ్యాము" అని అన్నారు. చిత్ర దర్శకుడు హర్ష బేజాగం మాట్లాడుతూ, "నాకు అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్స్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ చిత్రం కూడా మంచి సక్సెస్ అవుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి సంగీతం శేఖర్‌మోపూరి అందించారు. కెమెరామెన్‌గా క్రాంతికుమార్ వ్యవహరించారు. మరోవైపు ఎడిటర్‌గా రామకృష్ణ వ్యవహరించారు. చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తా రని కోరుకుంటున్నా" మన్నారు. హీరోలు గణేష్, హేమంత్‌లు మాట్లాడుతూ, "మాకు ఈ సినిమాలో అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించి మా అందరికీ లైఫ్ ఇస్తారనే నమ్మకంతో వున్నాం" అని అన్నారు. కొరియోగ్రఫీ: ఏషర్ మామిడి, ఫైట్స్: స్టార్ మల్లి, ఎడిటర్స్: రామకృష్ణ అర్రం, రత్నాకర్ పేర్వలి, డిఓపి: క్రాంతి కుమార్.

# అక్టోబర్ 4న 'రోటి కపడా రొమాన్స్'

'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణు గోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు అక్టోబర్ 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'నేటి యువతరానికి నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి, ముఖ్యంగా ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఇటీవల విడుదలైన పాటలకు, ట్రయిలర్‌కు మంచి స్పందన వచ్చింది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఏదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే వుద్దేశంతో ఇలాంటి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. సినిమా విజయం గురించి ఎలాంటి డౌట్ లేదు. తప్పకుండా హిట్ కొడుతున్నాం. అయితే ఏది ఏ రేంజ్ అనేది ఆడియన్స్ చేతిలో వుంది. ఇదొక ఎమోషనల్ రైడ్. లవ్, ఎమోషన్ వుంటాయి. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో వుంటాయి' అన్నారు.మూవీ టీమ్- హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి, కొరియోగ్రఫీ: జెడి మాస్టర్, కాస్ట్యూమ్ డిజైనర్: అశ్వంత్ బైరి, ప్రతిభా రెడ్డి, అసోసియేట్ ప్రొడ్యూసర్: నాగార్జున వడ్డె, డీఓపీ: సంతోష్ రెడ్డి, సంగీతం: హర్ష వర్ధన్ రామేశ్వర్, ఆర్ఆర్ ధ్రువన్, వసంత్ జి., పాటలు: క్రిష్ణ కాంత్, కాసర్ల శ్యామ్, రఘురామ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: పి. భరత్ రెడ్డి, ఎడిటర్: విజయ్ వర్ధన్, నిర్మాతలు: బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జం, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: విక్రమ్‌రెడ్డి.



# మంగళ్‌యాన్ దారి చూపింది !



అంతరిక్షం, దాని రహస్యాలను తెలుసుకోవాలి అనుకుంటున్న యువతుల సంఖ్య పెరుగుతుంది. అలాంటి అమ్మాయే.. రంపా లావణ్య! పల్లె నుంచి వచ్చినా తన కలలు నిర్మించుకుంటూ 'స్పేస్ రంగంల'లోకి అడుగుపెట్టింది. ప్రైవేట్ స్టార్టప్.. స్కైరూట్ ఏరోస్పేస్‌లో ఫెలోషిప్‌నీ అందుకుంది. మాది అన్నమయ్య జిల్లాలోని నాగిరెడ్డిపల్లె, అమ్మా నాన్నలు రాజేశ్వరి, పెంచలయ్య సెక్యూరిటీ గార్డుగా వచ్చే ఆదాయం సరిపోక పదేళ్ల క్రితం నాన్న కువైట్‌కి వెళ్లారు. అమ్మానాన్నలు చదువుకోకపోయినా మమ్మల్ని ప్రోత్సహించేవారు. అందుకే బాగా చదివేదాన్ని. ఆరోతరగతిలో నవోదయలో సీటొచ్చింది. ఎనిమిది తరగతిలో ఉన్నప్పుడు అంగారకుడినపైకి మంగళయాన్ రాకెట్ పంపిన దృశ్యాలు టివిలో చేశా. అప్పటి నుంచీ అంతరిక్షంపై ఆసక్తి పెరిగింది. దారి గురించి పూర్తిగా తెలుసుకోవచ్చన్న ఆశతో రాకెట్ సైంటిస్ట్ రావాలనుకున్నా ఎలా అన్నది మాత్రం తెలియదు. ఇంటర్‌కి బెంగళూరులో సీటొచ్చింది. అక్కడ చదివేటప్పుడుర ఇస్రోకు చెందిన ఓ మహిళా శాస్త్రవేత్త సెమినార్ నిర్వహిస్తే పాల్గొన్నా. నా సందేహాలెన్నింటికో అక్కడ సమాధానం దొరికింది. అంతరిక్ష ప్రయోగాలు, మానవాళి మనుగడకు అవెలా సాయపడతాయో తెలియడమే కాదు నా కల నెరవేర్చుకునే మార్గమూ కనిపించింది. అందుకే ఐఐటి ఖరగ్‌పూర్‌లో సీటొచ్చినా వదులుకుని.. తిరువనంతపురంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ సీటు కోసం కష్టపడ్డా. ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో సీటు సంపాదించడంతోపాటు తుది ఏడాది ప్రాజెక్టు ఎల్‌పిఎస్‌సి ఇస్రోలో పనిచేసే అవకాశాలన్నీ దక్కించుకున్నా. ఆ అనుభవం నాపై నాకు నమ్మకాన్ని పెంచింది. దేశంలో స్పేస్ రంగంపై పనిచేసే తొలి ప్రైవేటు సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్. హైదరాబాద్‌లోని ఈ సంస్థ ఫెలోషిప్ ఇస్తోందని తెలిసి దరఖాస్తు చేసుకున్నా. స్కిల్, టెక్నికల్, ప్రాబ్లమ్ సాల్వింగ్.. ఇలా నాలుగు దశలు దాటాక చివరగా సంస్థ సిఇఓతో ఇంటర్వ్యూ. అదీ పూర్తిచేసుకుని ఫెలోషిప్ సాధించా. మా తరగతి మొత్తంలో ఇద్దరమే అమ్మాయిలం. చాలామంది కష్టమన్నా ఎప్పుడూ భయపడలేదు. కాబట్టే కోర్సుని విజయవంతంగా పూర్తిచేయడమే కాదు, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ చేతుల మీదుగా డిగ్రీ పట్టానీ అందుకున్నా. పల్లె అమ్మాయిని ఇక్కడివరకూ చేరుకోవడం చాలా ఆనందంగా ఉంది. స్కైరూట్‌లో రాకెట్ డిజైనింగ్‌పై పనిచేయనున్నా. అంతరాక్ష పరిశోధనలో దేశం గర్వించేలా మంచి శాస్త్రవేత్తగా ఎదిగాలన్నది నా లక్ష్యం దానికి తొలి అడుగు ఇది అని భావిస్తున్నా.

# మహిళలకు ఆర్థిక భరోసా ఇస్తూ..



**మార్పు కావాలనుకుంటే రాదు.. దానికోసం మనవంతు ప్రయత్నం చేయాలి ఆ ఆలోచనే ఆమెనుకార్పొరేట్ కెరియర్ వదులుకునేలా చేసింది. పర్యావరణహిత చర్మసౌందర్య ఉత్పత్తుల తయారీతో బలహీనవర్గాల మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా అడుగులు వేయించింది. ఆమె పేరు రిన్జింగ్ భూటియా, 'అగాపి సిక్కిం' స్కిన్ కేర్ బ్రాండ్ నిర్వాహకురాలు..**

రిన్జింగ్ భూటియా సిక్కింకు చెందిన ఆదివాసీ తెగ మహిళ. ఆమె స్వస్థలమైన కబీ ప్రాంతం.. పచ్చటి పర్వతాలు, జలపాతాలు, అరుదైన వన్యప్రాణులతో అలరారుతూ ఉండేది. అందుకే ఉన్నత విద్య, ఉదోనయగాల కోసం ఢిల్లీ, బెంగలూరు, కోల్‌కతాలాంటి మహానగరాల్లో నివసించినా అదంతా ఎంతో యాంత్రికంగా అనిపించింది. దాంతో పుట్టబోయే బిడ్డను కాలుష్యానికి దూరంగా పెంచాలనుకున్నారు. కార్పొరేట్ ఉద్యోగానికి రాజీనామా చేసి సిక్కిం బాట పట్టారు. కానీ, అక్కడ ఖాళీగా ఉండటం తనకేమాత్రం ఇష్టం లేదు. అందుకే, వ్యాపారవేత్తగా రాణిస్తోన్న అత్తయ్య బాటలోనే తానూ నడవాలనుకున్నారు. ఆమెతో కలిసి ఆ ప్రాంతంలో హోమ్ స్టేలు ప్రారంభించారు. అక్కడ ప్లాస్టిక్ రహిత జీవనశైలిని పాటించేలా చేశారు. అప్పుడే స్థానికంగా ఉండే మహిళలు ఆర్థిక ఇబ్బందులూ, ఇతరత్రా మరెన్నో సమస్యలతో బాధపడటం గమనించారు. వారికి ప్రయోజనం కలిగించేలా ఏదైనా ఉపాధి కల్పిస్తే బాగుంటుందని భావించి ప్రయత్నాలు ఆరంభించారు.

**ఆ పరిశోధనతో...** ఆ క్రమంలోనే తను సిటీలో ఉన్నప్పుడు కాలుష్యం కారణంగా చర్మం, జుట్టు పాడవడం, వాటి సంరక్షణ పేరుతో విరివిగా రసాయనిక ఉత్పత్తులను వాడటం గమనించారు. అది చూశాక.. చిన్నప్పటి నుంచీ తను చూసిన సంప్రదాయ సౌందర్య పద్ధతులను మార్కెట్లోకి తేవాలని, దాని ద్వారా వారికి ఉపాధి కల్పించొచ్చని భావించారు. అప్పుడు ఖాళీ సమయం కూడా చిక్కడంతో చిన్నపాటి పరిశోధన చేశారు. ఆపై 'ఫార్ములా బొటానికా'కు సంబంధించి కోర్సులు పూర్తి చేశారు. చివరికి 2012లో 'అగాపి సిక్కిం' అనే పేరుతో హ్యాండ్ క్రాఫ్టెడ్ స్కిన్‌కేర్ ప్రొడక్ట్స్ తయారీ సంస్థను స్థాపించారు. సబ్బులు, ఎసెన్షియల్ నూనెలు, సీరమ్‌లు, క్రీములు.. ఇలా ఎన్నెన్నో రకాలు ఉన్నాయి. మాచిపత్రి, కలబంద, జనపనార.. ఇలా ఒకటేమిటి ప్రకృతిలో దొరికే ఎన్నో మూలికలూ, ఆకులు.. వంటివాటితో వీటిని చేస్తారు. ఇందుకు అవసరమైన ముడిసరకును స్థానిక రైతుల నుంచి సేకరించాలనుకున్నారు. పునరావాస కేంద్రాల్లో ఉంటున్న ఆడవాళ్లకు వితంతువులకు, గిరిజన మహిళలకు శిక్షణనిచ్చి, ఉపాధి కల్పించారు. మొదట స్థానికంగానే అమ్మారు. హోటళ్లకు శాంపిల్ ప్యాకులు తయారు చేశారు. ఆన్‌లైన్‌లోకీ తెచ్చారు. దీంతో క్రమంగా వీరి మార్కెట్ దేశవ్యాప్తంగా విస్తరించింది. ఇప్పుడు విదేశాల నుంచీ ఆర్డర్లు అందుకుంటున్నారు. ప్రస్తుతం ఈ సంస్థ 300 మందికిపైగా మహిళలకు ఉపాధి కల్పిస్తోంది. గతేడాది బి20 సమ్మిట్ 2023కి హాజరై తమ సంస్థ ప్రపంచ లక్ష్యాలను నొక్కి చెప్పారు రిన్జింగ్. మొదటి దశలో దేశీయ ఇన్వెస్టర్ల నుంచీ, రెండో రౌండ్‌లో విదేశీ నిధులనూ సమీకరించి సంస్థను విస్తరించారు.



అగాపి సిక్కి స్కిన్‌కేర్ బ్రాండ్‌గా మాత్రమే కాదు, మహిళా సాధికారతకూ ఉదాహరణగా కనిపిస్తోంది. పన్నెండేళ్ల ప్రయాణంలో ప్రముఖ హోటళ్లు జేడబ్ల్యూ మారియట్, తాజ్ హోటల్స్ చైన్స్‌తో పాటు ఆతిథ్య రంగానికి చెందిన మరెన్నో సంస్థలతోనూ భాగస్వామ్యం కలిగి ఉన్నారు. ఇక్కడ అడుగు పెట్టడానికి ముందు ఎన్నో ప్రశ్నలు ఉండేవి. ఇప్పుడు వాటికి సమాధానం దొరికింది. మహిళలకు ఆర్థిక భద్రత అందించడంతో పాటు పర్యావరణహిత కార్యక్రమాలతో సుస్థిరత సాధించాలన్న నా లక్ష్యమూ నెరవేరుతోంది. అంటారు రిన్జింగ్.

# అందమైన స్టేట్‌మెంట్ నగలు









గిర్రున తిరిగే కాలం కంటే వేగంగా.. ఫ్యాషన్లూ పెరుగుతాయి. ఎప్పటికప్పుడు కొత్తదనం కోరుకునే అమ్మాయిల ఆలోచనల్ని తరచి చూస్తూ కొత్తసొబగులు అద్దుకుని అలరిస్తాయి. అలాగని అవన్నీ దుస్తులే అనుకోవద్దు. ఖరీదైన నగలూ ఇందుకు మినహాయింపుకాదు. ఎందుకంటే మొన్నటివరకూ అమ్మాయిలు.. తమ మెడలో కనీకనిపించకుండా ఉండే గొలుసులు వేసుకోవడమేన స్టైల్స్ అనేవారు. తరవాత సంప్రదాయాన్ని కోరుకుని.. టెంపుల్ డిజైన్‌లో తయారుచేసిన హారాలు, వడ్డాణాలు, వంకీలు.. వంటివి ధరించి మురిసిపోయారు. ఇప్పుడు అవి ఆడంబరంగానే కాదు.. ఆధునికంగానూ కనిపించాలని కోరుకుంటున్నారు. అందుకే, ఇప్పుడు ఫ్యూజన్ స్టేట్‌మెంట్ నగలూ, పెండెంట్లూ వచ్చేశాయి. పచ్చలూ, కెంపులూ, నీలాలూ, ముత్యాలు.. ఇలా నవరత్నాలు పొదిగిన పతకాలు, వాటిపై కార్వింగ్, ఆ పక్కనే పుత్తడితో చేసిన ఎద్దులు, ఏనుగులు, జింకలు, పూలూ లతల సమూనాలు.. అన్నీ అందులోనే ఇమిడిపోయి అదరహో అనిపిస్తున్నాయి. ప్రతి ఆభరణం దేనికదే ప్రత్యేకంగానూ ఉంటూ స్టేట్‌మెంట్ పీస్ పిస్‌గా ఆకట్టుకుంటోంది. ఫ్యాషన్ ప్రియులకైతే ఇవి తెగ నచ్చేస్తున్నాయి. మీరూ ఓసారి ఇటు చూసేయండి.





# ఆఫీసులో నిద్రా?



కొంతమంది ఉద్యోగినులకు ఆఫీసుకెళ్లగానే నిద్ర ముంచుకొస్తుంది. ఇంకొందరికేమో కాస్త అన్నం తినగానే ఆవలింతలు మొదలై పోతాయి. **ఎందుకిలా?** దీనెలా అదుపు చేసుకోవాలి. మధ్యాహ్న భోజనం తరవాత శరీరంలో ఇన్సులిన్ స్థాయి పెరిగి రక్తంలో చక్కెర స్థాయులు ఎక్కువవుతాయి. ఇది నిద్రపోయే హార్మోన్లు సెరటోనిన్, మెలటోనిన్‌ను పెంచుతుంది. దీంతో కాస్త మగతగా నిపింస్తుంది. ఇలాంటప్పుడు తిన్న వెంటనే పనిలో పడిపోకుండా.. కాసేపు అంటూ ఇటూ నడవండి లేదా మెట్లెక్కి దిగండి.

★ శరీరానికి తగినన్ని నీళ్ల అందనప్పుడు అలసటకు గురవుతుంది. ఇది నిద్రకూ కారణం అవ్వొచ్చు. ఎప్పుడైనా కళ్లు మూతలు పడుతున్నాయంటే ఓ గ్లాసు వాటర్ తాగి చూడండి.

★ మీరు శక్తినిచ్చే ఆహారం తీసుకోకపోయినా నిద్ర ముంచుకొస్తున్నట్లు అనిపిస్తుంది. సాయంత్రం అయ్యేసరికి ఈ సమస్య ఎదురవుతుంటే మీరు నిసనత్తువతో ఉన్నట్లే. ఈ పరిస్థితి అదుపులోకి రావాలంటే గుప్పెడు నట్స్, సీడ్స్‌ని డబ్బాలో వేసుకుని వెంట తీసుకెళ్లండి. మీకు తీసుకునే ఆహారంలో ఇనుము, ప్రోటీన్లు పిండిపదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇవన్నీ మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచేవే.

★ పగటి పూట నిద్ర వెంటాడటానికి మరో కారణం రాత్రిళ్లు మీరు గాఢ నిద్ర లేకపోవడమే. ఇందుకు పనివేళలు, గ్యాడ్జెట్స్ కారణం ఏదైనా సరే.. వాటిని నియంత్రించుకోండి. కనీసం ఆరుగంటలైనా కలత నిద్రలేకుండా చూసుకోండి. ఇది మీ సమస్యను అదుపులో ఉంచుతుంది.

## చెలి చిట్కా

గ్లిజరిన్ రెండు చుక్కలు, నిమ్మరసం అరస్పూన్ ఈ రెంటిమిశ్రమాల్ని పెదవులకురాసి పావుగంట తర్వాత కడుగుకోవాలి. పగుళ్ళుతగ్గుతాయి.

# డిప్రెషన్ వల్లే ఏడుపు

వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు



ప్రశ్న: మా అమ్మ ఆకారణంగా ఏడుస్తున్నది. కారణం అడిగితే ఏదో సాకు చెపుతుంది. చనిపోయిన మా అమ్మమ్మ, మా పెద్దమ్మలను తలుచుకుని బాధపడుతుంది. ఒంటరిగా కూర్చుని బాధపడుతుంటుంది. ఆమె వయస్సు 65 ఏళ్ళు మా నాన్నకు 70 ఏళ్ళు. ఆయన ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవీ విరమణ చేశారు. లక్ష రూపాయలకు పైగా ఫెన్షన్ వస్తుంది. మా అన్నయ్య అమెరికాలో స్థిరపడ్డారు. అవసరం అయితే డబ్బు పంపిస్తారు. నేను నా భర్త ఉద్యోగాల కోసం బయటి నగరంలో ఉన్నాము. అన్నయ్యకు పిల్లలు లేరు. నాకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మాకు కాని మా నాన్నకు కాని ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు, ఇతర సమస్యలు లేవు. మా నాన్నకు వృద్ధాప్య సమస్యలు ఏవీలేవు. మా అమ్మకు రక్తపోటు మధుమేహం, కిడ్నీ సమస్యలు ఉన్నాయి. మందులు వాడుతున్నందువల్ల నియంత్రణలో ఉన్నాయి. ఇటీవల ఒక రోజు నిద్రలో లేచి అర్థంలేని మాటలు మాట్లాడుతూ, పిచ్చి పట్టిన వ్యక్తిలా ప్రవర్తించింది. దీనితో భయపడి మా నాన్న ఆమెను సైకియాట్రిస్టు వద్దకు తీసుకుని వెళ్ళారు. ఆయన అన్ని పరీక్షలు చేసి ఆమె మానసిక ఆందోళనకు గురవుతున్నదని, ఒక మోస్తరు డిప్రెషన్ కూడా ఉందని చెప్పారు. కొద్ది రోజులు మందులు వాడితే తగ్గిపోతుందన్నారు. పదిహేను రోజులుగా మందులు వాడుతున్నప్పటికి ఏ మాత్రం మార్పు కనిపించడం లేదు.నేను కూడ సెలవు పెట్టి అమ్మ వద్దనే ఉన్నాను. ఆమెకు అన్ని సమకూరుస్తున్నాను. తన మనసులో ఏముందో నాతో కూడ చెప్పడం లేదు. ఎక్కువగా చనిపోయిన బంధువులు, స్నేహితుల్ని గూర్చి తలుచుకుంటున్నది. ఏదో ఒకటి మాట్లాడుతూ కన్నీళ్ళు పెట్టుకుంటుంది. ఒక్కోసారి ఎక్కి, ఎక్కి ఏడుస్తుంది. ఆమెను మామూలు మనిషిగా చేసేమార్గాం చెప్పండి.

**- ఒక సోదరి, బెంగుళూరు.**

జవాబు : అమ్మా నవ్వు, ఏడుపు మానవుల సహజ లక్షణం. అయితే ఆకారణంగా ఏడ్చినా నవ్వినా మానసిక సమస్యగా గుర్తించాలి. సంతోషం కలిగినపుడు, స్నేహితుల సరదా మాటలు విన్నప్పుడు నవ్వు వస్తే అది సహజం అయితే ఎప్పుడు పడితే అప్పుడు నవ్వితే మాత్రం ఏదో ఒక మానసిక రుగ్మత ఉన్నట్టు భావించాలి. కాగా మనసుకు బాధ కలిగినపుడు, కష్టం వచ్చినపుడు, దెబ్బలు తగిలినపుడు సన్నిహితులు మరణించినపుడు ఏడవడం సహజం. కొంతమంది కథలు చదువుతున్నప్పుడు లేదా సినిమాలు చూస్తున్నప్పుడు సెంటిమెంటు వల్ల దుఃఖించడం కూడా చూస్తుంటాము. అయితే కొందరు ఎలాంటి కారణం లేకుండా ఏడుస్తుంటారు. ఏడుపును ఆపులేక పోతుంటారు. పదే పదే ఏదో తలుచుకుని ఏడుస్తుంటారు. దీనికి అనేక కారణాలు ఉన్నప్పటికి డిప్రెషన్ ప్రధాన కారణంగా చెప్పవచ్చు. డిప్రెషన్‌కు చాలా కారణాలు, హార్మోన్ల అసమతుల్యత మూలంగా పరిణమిస్తుంది. దీనివల్ల భయం, ఆందోళన, డిప్రెషన్ పెరిగి ఏడుస్తుంటారు. ఆపుకోవాలని ప్రయత్నంచినా కన్నీళ్లు ఆగవు. అలా ఆగని కన్నీళ్లకు డిప్రెషన్ కారణంగా భావించి చికిత్స చేయించడం మంచిది. మీరు ఇప్పటికే సైకియాట్రిస్టు ద్వారా చికిత్స ప్రారంభించారు కాబట్టి తగ్గే వరకు కొనసాగించండి. ఆమె ఆరోగ్య సమస్య ల వల్ల చావు భయం అంతర్లీనంగా ఉండవచ్చు. మీ అన్నకు పిల్లలు లేకపోవడం మరొక కారణం కావచ్చు. ఇంకా ఏవైనా కారణాలు ఉండవచ్చు. దీనికి కౌన్సెలింగ్ చేయించం మంచిది. కాగా కొన్ని నాడీ సంబంధ రుగ్మతల వల్ల కూడా ఏడుపు లేదా కన్నీళ్లు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఒకసారి న్యూరాలజిస్టు, వద్ద పరీక్షలు చేయించడం మంచిది. సైకియాట్రిస్టు సలహా తీసుకోండి. మీరు ఆందోళన చెందకుండా కొంత కాలం చికిత్స కొనసాగించండి.


# అటుకుల బూరెలు



బియ్యప్పిండితో చేసే బూరెలు అందరికీ తెలుసు కానీ.. అటుకులతో చేసినవి ఎప్పుడూ తిని ఉండరు కదూ! మరి అటుకుల బూరెలు రుచి చేసి చూదాం. ఎంతో సులువుగా చేసే ఈ బూరెలు మహా రుచిగా ఉంటాయి. కప్పు అటుకులకు అర కప్పు బెల్లం, చారెడు గోధుమ పిండి, పావు చెంచా యాలకుల పొడి, రెండు స్పూన్ల నెయ్యి, వేయించేందుకు నూనె అవసరమౌతాయి. ఎలా చేయాలంటే అటుకులను కచ్చాపచ్చా దంచాలి. బెల్లం కరిగించి.. అందులో అటుకులు, గోధుమ పిండి, యాలకుల పొడి, నెయ్యి వేయాలి. సన్న సెగ మీద ఉండలు కట్టకుండా కలియ తిప్పుతూ రెండు నిమిషాలయ్యాక దించేయాలి. ఈ మిశ్రమాన్ని చల్లారనిచ్చి.. చిన్న ఉండలుగా చేసి బూరెలుగా ఒత్తుకునికాగిన నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేయించి తీయాలి. అంతే అటుకుల చిట్టి బూరెలు తయారైపోతాయి. మీరూ చేసి చూడండి. తప్పకుండా నచ్చుతాయి.

# మంత్రంతో పనిలేదు

ఆధ్యాత్మికం



**జ్ఞాని జ్ఞానియే గుర్తిస్తాడు.** అది చిత్రపటం గ్రామం. ఆ గ్రామంలో యోగిని అచ్చమ్మ ఉండేవాడు. సాయికి ఉన్నట్లు ఆమెకు భక్తులెందరో ఉండేవారు. ఆమె భక్తుడైన విస్సయ్య పంతులు తనయుడు వచ్చి విజయనగరం పోతానని చెప్పాడు అమ్మకు. ఆమె వద్దన్నది. సాయిబాబా చిరత్రను చదువుకొమని చెప్పింది. అతడు అలాగే చేశాడు. అతడు ప్రయాణం చేసి ఉంటే ప్రాణాపాయం సంభవించేదని ఆమె చెప్పింది. అలానే జరిగింది. అతనికి గండం తప్పింది. ఇటువంటి సంఘటనలు అనేకం జరిగాయి. ఇటువంటి సంఘటనలు అనేకం సాయి సచ్చరిత్రలో చూడవచ్చు. విశేషం ఏమిటంటే ఆమె సాయి బాబా సచ్చరితను పారాయణ చేయమనటం. ఒకసారి ఆమె వద్దంటే సాయి భక్తుడైన సుధీంద్రబాబు గారు ఊరికి వెళ్ళారు. ఆయన తన సామానులను పోగొట్టుకున్నాడు ప్రయాణంలో. ఆమె లీలు, చేష్టలు సాయిని పోలి ఉంటాయి. ఒక భక్తురాలు ఆమెను సజ్జనులతో పాటు దుర్జనులు కూడా తమ దర్శనానికి వస్తారు కదా అనిసందేహం తెలిపింది. చివటం అమ్మ నేను దుకాణం పెట్టుకున్నానే. మంచి వారు, చెడ్డవారు, ఎవరైనా వస్తారే అనననది. సాయి వద్దకు కూడా అంతే వేశ్యలు, దొంగలు కూడా వచ్చేవారు అందరిని సాయి సమానంగానే చేసేవాడు, చేరదీసేవాడు. సాయి వలె ఆమె తన భక్తులను సద్గ్రంథ పఠనం చేయమనేది., ఆమె సాయివలె తన ఒక పన్నునరు పీకి సూరమ్మ అనే ంఒక భక్తురాలికి ఇచ్చి దాచుకొమ్మన్నది. సాయి తన సేవకుడైన అబ్దుల్‌తో తక్కువ తిను, తకునకవగా నిద్రించు అని సలహా ఇచ్చారు. చివటం అమ్మ 'మనిషిలో ఇద్దరు దొంగలున్నారు. ఒకటి నిద్ర, రెండోది తిండి, పగలు తిండి, రానరతి నిద్ర అయితే దేవుడిని ఎప్పుడు చూస్తావు. ఏసుక్రీస్తు భక్తులు రాముడిని కొలవరు కానీ, ఆ ఏసూ, రాముడు ఒక్కరే అని సర్వ మత సమానత్వాన్ని చాటినారు. సాయి కూడా ఒక క్రిస్టియన్ పోలీసు గురించి మాట్లాడుతూ అతడు క్రిస్టియన్ అయితేనేం, నా సోదరుడే అన్నారు. ఒక భక్తుని ప్రశ్నకు సమాధానిమిస్తూ సాయి వద్దకు వెళ్లిన తర్వాత ఏ మంత్రంతోను పనిలేదు అని చెప్పింది అమ్మ. ఆ అవధూత సాయిని దర్శించలేదు. ఆమె దేహాన్ని 8 జూన్ 1981 అర్ధరాత్రి వదిలారు.

**- యం.పి.సాయినాథ్**

# యుఎస్ ఓపెన్‌లో బోపన్న ఔట్



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యుఎస్ ఓపెన్-2024లో సెమీస్‌కు చేరి ఆశలు రేకెత్తించిన భారత్ వెటరన్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న జోడీ తీవ్ర నిరాశ మిగిల్చింది. భారత్ కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ సెమీ ఫైనల్లో 8వ సీడ్ బోపన్న- ఇండోనేషియాకు చెందిన లల్దిలా సుత్జిజాది ద్వయం 3-6, 4-6 తేడాతో అమెరికా జంట డోనాల్డ్ యంగ్ టేలర్ టౌన్ సెండ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో రోహన్ బోపన్న పోరాటం ముగిసింది. ఇప్పటికే పురుషుల డబుల్స్‌లోనూ బోపన్న నిష్క్రమించాడు. క్వార్టర్స్‌లో 8వ సీడ్ బోపన్న-సుజియాది ద్వయం 7-6 (7-4), 2-6, 10-7తో నాలుగో సీడ్ ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్-చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రెజికోవా జోడీపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బోపన్న జోడీ 6 ఏస్‌లు, 27 విన్నర్లు కొట్టింది. కాగా మహిళల, పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్లు ముందంజ వేశారు. జానెక్ సినర్, ఇగా స్వియెటెక్ క్వార్టర్ ఫైనల్స్‌లో అడుగు పెట్టారు. నోవాక్ జొకోవిచ్, అల్కారజ్ నిష్క్రమణతో టైటిల్‌పై అంచనాలున్న వరల్డ్ నెంబర్ వన్ సినర్ అతి కష్టం మీద ప్రీ క్వార్టర్స్ దాటాడు. 14వ సీడ్ టామీ పాల్‌తో జరిగిన పోరులో తొలి రెండు సెట్లను టైబ్రేకర్‌లో గెలుచుకున్న సినర్ చివరకు 7-6 (7/3), 7-6 (7/5), 6-1తో గట్టెక్కి ఊపిరి పీల్చుకున్నాడు. సెమీస్ బెర్త్ కోసం మాజీ విజేత డానిల్ మెద్వెదవ్‌తో సినర్ అమీతుమీ తేల్చుకోనున్నాడు. ఇక మహిళల సింగిల్స్‌లో 6వ గ్రాండ్‌స్లామ్ వేటలో ఉనన నెంబర్ వన్ క్రీడాకారిణి స్వియటెక్ 6-4, 6-1తో 16వ సీడ్ లుడ్మిలా సామ్‌సనోవాను ఓడించి క్వార్టర్స్‌కు క్వాలిఫై అయింది. ఈ క్వార్టర్స్‌లో 6వ సీడ్ జెస్సికా పెగులాతో తలపడనుంది.

## భారత్ క్రికెట్ సెలక్షన్ కమిటీలో అజయ్

**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) పురుషుల సెలెక్షన్ కమిటీలో కీలక మార్పు చోటు చేసుకుంది. అజిత్ అగార్కర్ సారథ్యంలోని ఈ సెలెక్షన్ కమిటీలో క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఆఫ్ బిసిసిఐ ఎంపిక చేసింది. ఒక సభ్యుడిని మార్చింది. సెలెక్షన్ కమిటీకి మాజీ వికెట్ కీపర్‌ను తీసుకుంది. టీమిండియా మాజీ వికెట్ కీపర్ అజయ్ రాత్రాను సెలక్టర్‌గా ఎంపిక చేసింది. ప్రస్తుత సెలెక్టర్ సలీల్ అంకోలా స్థానంలో అజయ్‌ను భర్తీ చేసింది.
టీమిండియా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, సలీల్ అంకోలా ఇద్దరూ వెస్ట్ జోన్‌కు చెందినవారే కావడం విశేషం. అజయ్ రాత్రా నార్త్ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లతో పాటు, దేశవాళీ క్రికెట్ ఆడాడు. భారత్ తరపున 6 టెస్టులతో పాటు, 12 వన్డేలకు ప్రాతినిధ్యం వహించాడు. హర్యానుకు చెందిన అజయ్ 90 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 4,000 పరుగులు చేశాడు. వికెట్ కీపర్‌గా 200 డిస్‌మిసల్స్‌లో భాగమయ్యాడు.

## ప్రో కబడ్డీ లీగ్ 11వ సీజన్ షెడ్యూల్ విడుదల

### అక్టోబరు 18న హైదరాబాద్‌లో ప్రారంభం

ఢిల్లీ: ప్రీమియర్ కబడ్డీ లీగ్ (పికెఎల్)-2024 సీజన్ 11కు సంబంధించి షెడ్యూల్ విడుదలైంది. అక్టోబరు 18వ తేదీ నుండి ఈ లీగ్ ప్రారంభం కానుంది. గత సీజనులో 12 వేర్వేరు నగరాల్లో నిర్వహించగా, ఈ సారి మాత్రం ఈ సారి ఈ మెగా టోర్నీ మూడు ప్రాంతాల్లోని వేదికల్లో ఈ కబడ్డీ లీగ్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. ప్రొ కబడ్డీ లీగ్-2024 సీజను మ్యాచ్‌లు హైదరాబాద్, నోయిడా, పుణె వేదికగా జరగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొనున్నాయి. మొదటి అంచె పోటీలు అక్టోబరు 18వ తేదీ నుండి హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత నవంబరు 10 నుండి నోయిడాలో, డిసెంబరు 3 నుండి పూణెలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.అయితే ప్లేఆఫ్ తేదీలు, వేదికను ప్రకటించలేదు.

# మెగా ఆక్షన్‌కు సన్ రైజర్స్ రెడీ

## నలుగురు ప్లేయర్ల రిటైన్

### ఆర్టీఎమ్ కింద అభిషేక్ లేక ట్రావిస్

### ఐపిఎల్‌కు హైదరాబాద్ ఫ్రాంచైజీ ప్లాన్




**ఢిల్లీ:** ఐపీఎల్-2025 సందర్భంగా త్వరలో జరగనున్న మెగా వేలానికి సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ సమాయుత్తమవుతోంది. ఇందుకు అనుగుణంగా ఆ ఫ్రాంచైజీ సిఇఒ కావ్యమారన్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఐపీఎల్-2024 సీజనులో అసాధారణ ప్రదర్శనతో ఫైనల్‌కు చేరి తృటిలో టైటిల్ చేజార్చుకున్న సన్ రైజర్స్ రన్నరప్‌గా నిలిచింది. 2016, 2018 సీజన్ల తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ మెరుగైన ప్రదర్శన ఈ ఐపీఎల్ 2024 సీజనులోనే చేసింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో సన్ రైజర్స్ దుమ్మురేపింది. విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆల్‌టైమ్ రికార్డు స్కోరు నమోదు చేసింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీస్ కుమార్‌రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోర్ రికార్డు అందుకుంది. ఈ అసాధారణ ప్రదర్శన నేపథ్యంలోనే మెగా వేలాన్ని సన్ రైజర్స్ హైదరాబాద్ వ్యతిరేకించింది. కనీసం 8 మంది ఆటగాళ్లను అయినా రిటైన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసింది. కానీ మెగా వేలం నిబంధన ప్రకారం నలుగురిని మాత్రమే రిటైన్ ( జట్టులో అట్టిపెట్టుకోవడం) చేసుకుపే అవకాశం ఉంది. ఇప్పటి వరకూ అయితే భారత్ క్రికెట్ బోర్డు ఇంకా రిటెన్షన్ పాలసీని ప్రకటించ లేదు. ఇక నలుగురికి మాత్రమే అవకాశం ఇస్తే సన్ రైజర్స్ హైదరాబాద్ తమ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు, అనామక ప్లేయర్ నితీస్ కుమార్‌రెడ్డి, విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, హెన్రీచ్ క్లాసెన్‌లను రిటైన్ చేసుకునేందుకు ఫ్రాంచైజీ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చింది. విదేశీ ఆటగాళ్ల కోటాలో (ఆర్‌టీఎం) మరో ప్లేయర్‌ను తీసుకునే అవకావం ఇస్తే నటరాజన్, ట్రావిస్ హెడ్‌ల్లో ఒకరిని తీసుకోనుంది. ఇక సన్ రైజర్స్ రిటైన్ చేసుకునే తొలి ప్లేయర్ ప్యాట్ కమిన్స్. అప్‌కమింగ్ సీజనులోనూ అతన్నే కెప్టెన్‌గా కొనసాగించనుంది. అయితే సన్ రైజర్స్ రిటైన్షన్‌కు కమిన్స్ కమిట్ అవుతాడా లేదా అనేది ప్రశ్నార్థకంగానే ఉంది. మెగా వేలం సమయంలో ప్యాట్ కమిన్స్ దూరంగా ఉండటం సర్వసాధారణంగా చేస్తుంటాడు. మినీ వేలం సంర్భంగ రీ ఎంట్రీ ఇస్తూ భారీ ధరను సొంత చేసుకోవడం కమిన్స్ లాజిక్. ఇక రిటైన్షన్ లిస్ట్ ఓ అనామక ప్లేయర్‌ను తీసుకోవాలనే రూల్ ఉంది. అది ఈసారి కూడా అమలు చేస్తే సన్ రైజర్స్ ఆ ఆప్షన్ కింద నితీష్ కుమార్‌రెడ్డిని ఎంచుకుంటుంది. నాలుగో ప్లేయర్‌గా అతడిని రిటైన్ చేసుకుంటుంది. అలాగే మూడో రిటైన్షన్‌గా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను సన్ రైజర్స్ ఎంచుకోనుంది. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్‌లో అతను అసాధారణ ప్రదర్శన కనపరిచాడు. కాగ విధ్వంసకర వికెట్ కీపర్ హెన్రీచ్ క్లాసెన్‌ను కూడా కొనసాగించాలని నిర్ణయించుకుంది. విధ్వంసకర బ్యాటింగ్‌తో పాటు, వికెట్ కీపింగ్ జట్టుకు కలిసి రానుందని భావిస్తోంది.

## భారత్‌కు మరో రజతం




### షాట్‌పుట్‌లో సచిన్‌కు పతకం

**ఢిల్లీ:** పారాలింపిక్స్‌లో భారత్ షట్లర్ల హవా కొనసాగుతోంది. దీంతో భారత్ ఖాతాలో పతకాల జోరు సాగుతోంది. పారాలింపిక్స్ తాజా ఎడిషన్‌లో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 21కి చేరింది. వీటిలో 3 స్వర్ణ పతకాలు, 8 రజత పతకాలు, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇక పారా ఒలింపిక్స్‌లో బుధవారం ప్రపంచ ఛాంపియన్ సచిన్ జలారి పురుషుల షాట్‌పుట్ ఎఫ్46 ఈవెంట్‌లో రజతం గెలిచాడు. ఈ ఈవెంట్లో కెనడాకు చెందిన గ్రెగ్ స్టువర్ట్ 16.38 మీటర్ల దూరం షాట్ విసిరి స్వర్ణం గెలవగా, సచిన్ 16.32 మీటర్లు దూరం విసిరి రెండో స్థానంలో నిలిచాడు. తద్వారా పారాలింపిక్స్‌లో భారత్ ఖాతాలో 21వ పతకం చేరింది. ఇక ఇదే ఈవెంట్లో సచిన్‌తో పాటు, పోటీ పడిన భారత్ అథ్లెట్లు మొహ్మద్ యాసిర్, రోహిత్ కుమార్ వరుసగా 8, 9వ స్థానాల్లో నిలిచారు. కాగా పారాలింపిక్స్‌లో ఇప్పటి వరకూ పతకాలు గెలిచిన భారత్ అథ్లెట్లు స్వర్ణ పతకాలు:అవని లేఖరా-ఉమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, నితీశ్ కుమార్-బ్యాడ్మింటన్ మెన్స్ సింగిల్, సుమతిత్ అంటిల్-మెన్స్ జావెలిన్ త్రో, రజతం: శరద్ కుమార్-మెన్స్ హై జంప్, అజిత్ సింగ్-మెన్స్ జావెలిన్ త్రో, సుహాస్ యతిరాజ్-బ్యాడ్మింటన్ మెన్స్ సింగిల్స్, తులసిమతి మురుగేశన్-బ్యాడ్మింటన్ ఉమెన్స్ సింగిల్స్, యోగేశ్ కతూనియా-మెన్స్ డిస్కస్ త్రో, మనీశ్ నర్వాల్-పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, కాంస్యం: మరియప్పన్ తంగవేలు-మెన్స్ హై జంప్, సుందర్‌సింగ్ గుర్జార్-మెన్స్ జావెలిన్ త్రో, దీప్తి జివాంజి-ఉమెన్స్ 400 మీటర్ల పరుగు, మనీషా రామదాస్-బ్యాడ్మింటన్ ఉమెన్స్ సింగిల్స్, శీతల్ దేవి, రాకేశ్‌కుమార్-మిక్స్‌డ్ కాంపౌండ్ ఓపెన్ ఆర్చరీ, మోనా అగార్వాల్-ఉమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, ప్రీతి పాల్-ఉమెన్స్ 100 మీటర్ల పరుగు, రుబీనా ఫ్రాన్సిస్-ఉమెన్స 10 మీటర్ల ఎయిర్ పిస్టర్, ప్రీతి పాల్-ఉమెన్స్ 200 మీటర్ల పరుగు.

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పాక్‌కు షాక్

### టాప్ 3లో భారత్

**ఢిల్లీ:** టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. 56 ఏళ్ల తర్వాత అప్పటి స్థానం మళ్లీ రిపీట్ అయింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం టెస్ట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో పాక్ స్థానం దిగజారిపోయింది. ఇప్పటికే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో 8వ స్థానానికి పడిపోయిన పాక్ టీమ్‌కు మరోసారి షాక్ తగిలింది. ఐసీసీ విడుదల చేసిన ర్యాకింగ్స్‌లో ఏకంగా 8వ పొజిషన్‌కు దిగజారింది.అయితే 1965 తర్వాత ఈ ర్యాంకింగ్స్‌లో పాక్‌ఇప్పుడు ఈరకంగా కిందకుపడిపోవడం గమ నార్హం. స్వదేశంలో సిరీస్ ఓటమి కారణంగా పాకిస్థాన్‌కు పాయింట్లు తగ్గిపోయాయి. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు పాక్ ఆరోస్థానంలో ఉండేది. అయితే వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఓటమి వల్ల 2 పాయింట్లు కిందికి దిగజారిందని ఐసీసీ ఒక ప్రక టనలో వెల్లడించింది. అయితే ప్రస్తుతం 76 పాయింట్లతో పాకిస్థాన్ 8వ ర్యాంకులో ఉండగా, ఆస్ట్రేలియా 124 పాయింట్లు, భారత్ 120 పాయింట్లు, ఇంగ్లాండ్ 108 పాయిట్లతో టాప్ 3 స్థానంలో ఉన్నాయి. లార్డ్స్ వేదికగా 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది. ఈ నేపథ్యంలో పాయింట్ల పట్టికలో టాప్-2లో నిచిన జట్లు ఫైనల్‌లో తలపడేందుకు బరిలోకి దిగుతాయి. అలా చూస్తే ఇప్పుడు ఈ లిస్ట్‌లో భారత్ 68.52 శాతం, ఆస్ట్రేలియా 62.50 శాతంతో తొలిరెండు స్థానాలను కైవసంచేసుకున్నాయి. ఇక న్యూజిలాండ్ 50 శాతంతో మూడో స్థానానికి పరిమితమవ్వగా, బంగ్లాదేశ్ ఏకంగా 45.83 శాతంతో నాలుగో సాథనానికి చేరుకుంది. ఇక ఇంగ్లండ్ 45 శాతంతో ఐదో పొజిషన్‌కు చేరుకోగా, పాకిస్తాన్ 19.05 శాతంతో ఏకంగా ఎనిమిదో స్థానానికి పడిపోయింది. ఈ పరిస్థితుల్లే వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్ నాటికల్లా ఏ రెండు జట్లు ఈ పాయింట్ల పట్టికలో ముందంజలో ఉంటాయో అవే టెస్టు ఛాంపియన్‌షిప్ కోసం బరిలోకి దిగుతాయి.

# వాణిజ్యం

# సెబి బాస్‌పై అధికారుల ఫిర్యాదు!

**ముంబై, సెప్టెంబరు 4:** సెబి చీఫ్ మాధబి పురీ బుచ్ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మొన్నటి వరకు అదాని షేర్ల వ్యవహారంతో, ఐసిఐసిఐ బ్యాంకు జీతభత్యాల విషయంలో వార్తల్లో నిలిచిన ఆమె తాజాగా సెబి అధికారులు చేసిన ఫిర్యాదులతో మరోసారి వివాదాల్లో నిలిచారు. బుచ్ ఆధ్వర్యంలోని కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ కార్యాలయంలో పని సంస్కృతిపై ఏకంగా సెబిఅధికారులే ఆమెపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. టాక్సిక్ వర్క్ కల్చర్ గురించి సెబి అధికారులు ఆర్థిక మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేశారని పేర్కొంది. సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానించడం ఆనవాయితీగా మారిపోయిందని ఆ లేఖలో పేర్కొన్నారు. గ్రూప్ సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రతీ నిమిషం టీమ్ సభ్యుల కదలికలను పర్యవేక్షిస్తున్నారని, అవాస్తవ లక్ష్యాలను విధిస్తున్నారన్నారు. దీంతో మానసిన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం



పడుతోందని, వర్క్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేయలేకపోతున్నామని వాపోయారు. ఈ విషయంపై మేనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేసినా ఏ విధమైన స్పందనా లేకపోవడంతోనే ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు వారు తెలిపారు. ఉద్యోగులేం మర మనుషులు కాదు కీ ఇవ్వగానే ఎక్కువ పని చేయడానికి అని లేఖలో రాసుకొచ్చారు. ఇంతకుముందు ఆఫీసులో ఉన్న మానసిక ఆరోగ్య సలహాదారు వద్దకు చాలా తక్కువ మంది వెళ్లేవారు. ఇప్పుడు ఆ సంఖ్య పెరిగిందన్నారు. గత 2-3యేళ్లలో సెబీపై ఉద్యోగులకు విశ్వాసం పోతోందని, భయం పెరుగుతోందని పేర్కొన్నారు. సెబి చరిత్రలోనే ఉద్యోగుల స్నేహ పూర్వక విధానాలపై అధికారులు ఆందోళన వ్యక్తం చేయడం బహుశా ఇదే మొదటిసారి కావచ్చు. అయితే ఈ విషయంపై సెబి స్పందించింది. పని సంస్కృతిలో భాగంగా సమీక్షాసమావేశాలు నిర్వహించడంలో మార్పులు తీసుకొచ్చాం అని పేర్కొంది.

## ఎగుమతిదారులకు వడ్డీ సమీకరణ పథకం మరో నెల పొడిగింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఎగుమతిదారులకు వడ్డీ ప్రయోజనాలను అందించే వడ్డీ ఈక్వలైజేషన్ పథకాన్ని మరో నెల వరకు పొడిగించారు. ఈ పథకం సాధారణంగా ఆగస్టు 31తో ముగిసింది. దేశం నుంచి ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం షిప్‌మెంట్‌కు ముందు, తర్వాత రూపాయి ఎగుమతి క్రెడిట్‌పై వడ్డీ సమీకరణ పథకాన్ని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిస్ ట్రేడ్(డిజిఎఫ్‌టి) ఒక నోటీసులో పేర్కొంది. అయితే ఈ పొడిగింపు ఎంఎస్‌ఎంఇ తయారీ ఎగుమతిదారులకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. ఇప్పుడు తాజా పెంపుదలతో ఎగుమతిదారులకు ప్రయోజనాలు కలగనున్నాయి. పలు రాయితీలు కూడా పొందుతారు. ఈ పథకం ఏప్రిల్ 1, 2015న ప్రారంభించగా, మార్చి 31, 2020 వరకుఐదేళ్లపాటు చెల్లుబాటుఅయింది. తర్వాత కేంద్ర మంత్రివర్గం డిసెంబర్ 8, 2023న, జూన్ 30 వరకు పథకం కొనసా గింపు కోసం రూ.2,500 కోట్ల అదనపు కేటాయింపులకు ఆమోదం తెలిపింది. మళ్లీ రెండు నెలల పథకాన్ని పొడిగించగా, అది ఆగస్టు 31తో ముగిసింది. ఇప్పుడు మరో నెలపాటు పొడిగించారు. ఈ పథకం ద్వారా వ్యక్తి గత ఎగుమతిదారులకు ప్రయోజనాలు సంవత్సరానికి రూ.10




కోట్లకు పరిమితం చేయబడ్డాయి. మరోవైపు జులైలో భారతదేశ ఎగుమతులు 1.5శాతం తగ్గి 33.98 బిలియన్ డాలర్లకు చేరుకోగా, వాణిజ్య లోటు 23.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జులై మధ్య కాలంలో ఎగుమతులు 4.15 శాతం పెరిగి 144.12 బిలియన్ డాలర్లకు చేరుకోగా, దిగుమతులు 7.57 శాతం పెరిగి 229.7 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## భారత్‌లో సింగపూర్ క్యాపిటా ల్యాండ్ పెట్టుబడులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఆసియాలోని అతి పెద్ద విభిన్నమైన రియల్ ఎస్టేట్ సంస్థ సింగపూర్‌కు చెందిన క్యాపిటా ల్యాండ్ భారత్‌లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా 2028 నాటికి భారత దేశ నిర్మాణ రంగంలో తమ వాటాను రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లో 7.4 బిలియన్ సింగపూర్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో 90,280 కోట్లకు పెంచాలని యోచిస్తోంది. భారత్‌లో తమ పెట్టుడులు రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సింగపూర్ క్యాపిటా ల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ సిఇఒ లీ చీ కూన్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 2028 నాటికి 200 బిలియన్ సింగపూర్ డాలర్ల ఎఫ్‌యుఎంను సాధించాలనే కంపెనీ ప్రపంచ లక్ష్యానికి ఇది దోహదం చేస్తుందని తెలిపారు. నాణ్యమైన రియల్ నిర్మాణాల కోసం గ్లోబల్ కార్పొరేషన్లు, సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారత్ ఆకర్షిస్తోందని గ్రూప్ సిఇఒ లీ చీ కూన్ అన్నారు. భారతదేశంలో పునరుత్పాదక ఇంధనం, రియల్ ఎస్టేట్ ప్రైవేట్ క్రెడిట్ విభాగాల్లోకి ప్రవేశించడానికి అవకాశాలను తమ కంపెనీ అన్వేషిస్తుందని కూన్ తెలిపారు. క్యాపిటా ల్యాండ్ ఆసియాలోని అతిపెద్ద విభిన్నమైన రియల్‌ఎస్టేట్ గ్రూపులలో ఒకటి. సింగపూర్ కేంద్రంగా పని చేసే క్యాపిటా ల్యాండ్, పోర్ట్‌ఫోలియో కార్యాలయ భవనాలు, షాపింగ్ మాల్స్, పారిశ్రామిక పార్కులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ రియల్ ఎస్టేట్ వంటి అనేక రకాల రియల్ ఎస్టేట్ వర్గాల్లో విస్తరించి ఉంది. వాణిజ్య సముదాయాలు, పట్టణాభివృద్ధి, సర్వీస్ అపార్ట్‌మెంట్‌లు, హోటళ్లు, దీర్ఘకాలిక అద్దె అపార్ట్‌మెంట్‌లు, నివాస భవనాలు నాణ్యమైన నిర్మాణాలు చేపడుతోంది. 30కిపైగా దేశాల్లోని 240 కంటే ఎక్కువ నగరాల్లో విస్తరించింది క్యాపిటాల్యాండ్. దాని ప్రధాన మార్కెట్‌లుగా సింగపూర్, చైనాలపై దృష్టిసారిస్తుంది. అయితే ఇది భారతదేశం, వియత్నాం, ఆస్ట్రేలియా, యూరప్, యునైటెడ్ స్టేట్స్ వంటి మార్కెట్‌లలోకి మెల్ల మెల్లగా విస్తరిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా, గత నెలలో కంపెనీ భారతదేశంలో బిజినెస్ పార్క్ అభివృద్ధి కోసం ఒక నిధిని ప్రారంభించింది. ఇది నిర్వహణలో ఉన్న దాని నిధులకు 700 మిలియన్ సింగపూర్ డాలర్ల నిధులను విడుదల చేసింది.




## 'ఎక్స్' విలువ భారీ పతనం

**వాషింగ్టన్, సెప్టెంబర్ 4:** సామాజిక మాధ్యమం ఎక్స్ విలువ భారీగా పతనం అయినట్లు అమెరికా ఒక కథనంలో వెల్లడించింది. ఎలాన్ మస్క్ ఆయన ఇన్వెస్టర్ల గ్రూప్ మొత్తం నష్టం 24 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. 2022 అక్టోబర్‌తో పోలిస్తే దాదాపు 72 శాతం విలువ తగ్గిపోయింది. ఎక్స్ కొనుగోలులో కీలక పాత్ర పోషించిన ఎనిమిది అతిపెద్ద పెట్టుబడి దారులు మస్క్ పగ్గాలు చేపట్టిన తర్వాత మొత్తంగా 5 బిలియన్‌డాలర్లు కోల్పోయినట్లు పేర్కొంది. వీటిలో జాక్‌డోర్సె, లారీ ఎల్లిసన్, సైకియాకేపిటల్స్ పెట్టుబడులు ఉన్నాయి. ఎక్స్‌లో మాస్క్ తర్వాత అతిపెద్ద పెట్టుబడిదారుగా కింగ్ అల్వీద్ బిన్ తలాల్ నిలిచారు. ఆన వాటాల విలువ 1.9 బిలియన్ డాలర్లు. భవిష్యత్తులో ఎక్స్ నుంచి ఆదాయ వనరులు గణనీయంగా పెరుగుతాయని ఆయన విశ్వసిస్తున్నట్లు వాషింగ్టన్ పోస్టు పేర్కొంది. ఎక్స్ తీవ్ర నష్టాల బాట పట్టడానికి వాణిజ్య ప్రకటన దారులు దూరం కావడమే బలమైన కారణంగా తెలుస్తోంది. వాక్ స్వేచ్ఛపై తేలిగ్గా వ్యవహరించడంతో ఎక్స్‌కు పలు నియంత్రణ సంస్థల నుంచి సమస్యలు మొదలయ్యాయి. ఇలాంటి కారణాలతోనే బ్రెజిల్‌లో ఈ వేదికపై నిషేధం వేటు పడింది.




## ఐపిఒ బంపర్ లిస్టింగ్

**ముంబై, సెప్టెంబరు 4:** మార్కెట్లు పతనంలో కొనసాగుతున్నప్పటికీ, ఐపిఒలు మాత్రం గ్రాండ్ లిస్టింగ్ నమోదు చేస్తున్నాయి. దీంతో పెట్టు బడిదారులు డబ్బుల వర్షంలో మునిగి తేలుతున్నారు. ఏరోన్ కాంపోజిట్‌కంపెనీ షేర్లు 20శాతం ప్రీమియం ధర రూ.150 వద్ద విజయవంతంగా సబ్‌స్క్రిప్షన్ నమోదు చేసింది. వాస్త వానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఏరోన్ కాంపోజిట్ ఒక్కో షేరును రూ.125 గరిష్ట ధరకు ఇష్యూ చేయగా, రూ.150కి జాబితా అయ్యాయి. లిస్టింగ్ తర్వాత కూడా బలమైన పెరుగుదలను చూస్తోంది. ఇన్వెస్టర్లు షేర్ల కొనుగోలుకు దిగటంతో లిస్టింగ్ తర్వాత గరిష్టంగా రూ.157.50 స్థాయికి చేరుకుంది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా మార్కెట్ల నుంచి రూ.56.10 కోట్లకు విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో ఐపిఒ ఆగస్టు 30 వరకు తెరిచి ఉంది. ఈ క్రమంలో కంపెనీ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.121-125గా నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.15.17 కోట్లను విజయవంతంగా సమీకరించిన కంపెనీ ఐపిఒలో మొత్తంగా 44.88 లక్షల తాజా షేర్లను విక్రయించింది. ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి సైతం మంచి స్పందనను పొందింది. ఐపిఒ నుంచి సేకరించిన నిధులను కంపెనీ సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం, అదనపు ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేయడానికి కంపెనీ ఉపయోగించాలని చూస్తోంది. ఫైబర్ గ్లాస్ రీన్ఫోర్స్డ్ పాలిమర్ ఉత్పత్తుల వ్యాపారంలో ఉన్న కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో 29 ఫిబ్రవరి 2024 వరకు 9.42 కోట్ల రూపాయలు పన్నుల తర్వాత లాభాన్ని చూసింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో ప్రారంభమైన మన సూచీలు, తర్వాత కాస్త కోలుకుని భారీ నష్టాల నుంచి గట్టెక్కాయి. ఇప్పటికే సూచీలు గరిష్ట స్థాయిలకు చేరిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు నష్టపోయాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లతో పాటు బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలపై పడింది. చివరికి సెన్సెక్స్ 202.80 పాయింట్లు నష్టపోయి 82,352.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 81.15 పాయింట్లు క్షీణించి 25,198.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.98గా ఉంది. ఐసిఐసిఐ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్ అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.